# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 149 | బుధవారం 28-05 -2025 | పేజీలు : 12 | వెల - 3


# కార్యకర్తకు జై

**త్యాగాలను వృథా కానివ్వం.. గుర్తింపు ఇస్తాం.. సంక్షేమం అమలు తథ్యం**

**టీడీపీ విధానాలు, ఆలోచనలు.. అన్ని పార్టీలకూ బ్లూప్రింట్**

**ప్రజల వద్దకు పాలన, జవాబుదారీని దేశానికి పరిచయం చేశాం**

**తెలుగు రాష్ట్రాల్లోని నాయకులంతా టీడీపీ వర్సిటీలో చదివిన విద్యార్థులే**

**11 నెలల్లో 4.95 లక్షల కోట్ల పెట్టుబడులు.. సూపర్ 6 అమలు బాధ్యత మాది**

**విధ్వంస పాలకుల స్కాముల్ని లెక్కిస్తున్నాం.. ఎవరు అవినీతి చేసినా వదిలిపెట్టం**

**పెద్ద నోట్లు రద్దు చేయాలి.. డిజిటల్ కరెన్సీని ప్రోత్సహించాలి**

**అప్పుడే దేశంలో అవినీతి అంతం.. ప్రధానికి నివేదిక ఇచ్చా: సీఎం**





'మీరు చేసిన పోరాటాలే నేటి ఈ అధికారం. మీ త్యాగాలే నేటి ఈ స్థానం' అని టీడీపీ కార్యకర్తలనుద్దేశించి పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఎన్టీఆర్ 'చైతన్య రథం' నుంచి తాను చేపట్టిన 'వస్తున్నా మీ కోసం', లోకేశ్ 'యువగళం' పాదయాత్ర వరకు కార్యకర్తల్లో అదే పోరాట స్ఫూర్తి ఉందని చెప్పారు. గత ప్రభుత్వంలో పాలన అంటే హత్యా రాజకీయాలు, కక్ష సాధింపులుగా మార్చేశారని మండిపడ్డారు. విధ్వంస పాలనతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని తెలిపారు. టీడీపీ నాయకులపైనా, కార్యకర్తలపైనా అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులు పెట్టారని.. అయినా ఎత్తిన జెండా దించకుండా పోరాడారని వారిని ప్రశంసించారు. టీడీపీ ప్రతిష్ఠాత్మకంగా మూడ్రోజులు నిర్వహించే పసుపు పండుగ మహానాడు మంగళవారం కడప శివార్లలో ప్రారంభమైంది. ఈ పండుగ ఇక్కడ జరుగడం ఇదే మొదటిసారి. ప్రాంగణంలోని ప్రతినిధుల నమోదు కౌంటర్‌లో చంద్రబాబు తన ఐడీ కార్డుతో పేరు నమోదు చేసుకుని వేదికను అధిరోహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి పయ్యావుల కేశవ్ వ్యాఖ్యాతగా మహానాడు ప్రతినిధుల సభ మొదలైంది. ఐదేళ్ల వైసీపీ పాలనలో అకృత్యాలకు అసువులు బాసిన కార్యకర్తలు, నాయకులతో పాటు పహల్గాం ఉగ్రదాడి మృతులకు, ఆపరేషన్ సిందూర్‌లో అమరులైన వీర సైనికులకు సంతాపం ప్రకటించారు.

# అధ్యక్షుడిగా 30 ఏళ్లు



## నేడు మరోసారి టీడీపీ సారథిగా ఎన్నిక కానున్న చంద్రబాబు

టీడీపీ అధ్యక్షుడిగా చంద్రబాబు 30 ఏళ్లు పూర్తి చేసుకున్నారు. 1995లో తొలిసారి పార్టీ పగ్గాలు చేపట్టిన ఆయన.. అప్పటినుంచీ కొనసాగుతున్నారు. టీడీపీ అధ్యక్ష ఎన్నిక ప్రతి రెండేళ్లకోసారి జరుగుతుంది. 2014 రాష్ట్ర విభజన వరకు పార్టీ అధ్యక్షుడిగా ఉన్న చంద్రబాబు.. ఆ తర్వాత జాతీయ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఈ ఏడాదితో ఆయన అధ్యక్ష బాధ్యతలు స్వీకరించి 30ఏళ్లు పూర్తవుతాయి. ఈ ప్రస్థానంలో పార్టీ నిర్వహణలో ఆయన ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొన్నారు. చంద్రబాబు పార్టీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత 2004లో తొలిసారి టీడీపీ ఓటమిపాలైంది. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నుంచి టీడీపీ శ్రేణులు తీవ్ర అణచివేతను చవిచూశాయి. అన్నింటినీ ఎదుర్కొని 2009 ఎన్నికల బరిలో నిలిచిన టీడీపీని వరుసగా రెండోసారి ఓటమి పలుకరించింది. ఇక పార్టీ కోలుకోవడం కష్టమని అంతా భావించారు. రెండో విడత సీఎం అయిన వైఎస్ టీడీపీపై ఉక్కుపాదం మోపారు. 2014లో రాష్ట్ర విభజన జరగడంతో టీడీపీ అటు తెలంగాణ, ఇటు ఏపీలో నిలదొక్కుకునేందుకు చాలాశ్రమపడాల్సి వచ్చింది. అయితే చంద్రబాబుపై నమ్మకంతో 2014 ఎన్నికల్లో ఏపీ ప్రజలు ఆయన్ను గెలిపించడంతో కేడర్ ఊపిరి పీల్చుకుంది. అయితే 2019 ఎన్నికల్లో విజయం సాధించిన జగన్ రూపంలో మరోసారి ఉపద్రవం ముంచుకొచ్చింది. టీడీపీ నేతలు, కార్యకర్తలపై ఆయన తీవ్ర నిర్బంధం అమలు చేశారు. అవన్నీ ఎదుర్కొని 2024లో టీడీపీ మరోసారి సత్తా చాటింది. కడప మహానాడు వేదికగా చంద్రబాబు మరోసారి పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నిక అవుతున్న నేపథ్యంలో ఆయన శ్రమ, దీక్ష, పట్టుదలను శ్రేణులు గుర్తు చేసుకుంటున్నాయి.

## వైరా మాజీ ఎమ్మెల్యే కన్నుమూత..



ప్రముఖుల సంతాపం







# యథేచ్ఛగా ఫుట్‌పాత్‌ల ఆక్రమణ





కరీంనగర్‌లో ఫుట్‌పాత్‌లు ఆక్రమణకు గురవుతున్నాయి. చిరు వ్యాపారులు ఫుట్‌పాత్‌లపైనే దుకాణాలు ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు చేసుకుంటున్నారు. పెద్దపెద్ద దుకాణదారులు వారి సామగ్రిని ఫుట్‌పాత్‌లపై పెడుతున్నారు. దీంతో పాదచారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వాహనాల రద్దీ కారణంగా తరచుగా పాదచారులు వాహనాల కారణంగా ప్రమాదాలకు గురవుతున్నారు.

**ఫ పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు** టవర్‌సర్కిల్, రాజీవ్‌చౌక్, కమాన్, శాస్త్రిరోడ్, ఇందిరాచౌక్, మంచిర్యాల చౌరస్తా, కోర్టు చౌరస్తా, రాంనగర్ చౌరస్తా, మంకమ్మతోట, నాకా చౌరస్తా తదితర ముఖ్యకూడళ్లు, ప్రధాన రోడ్ల పక్కన ఫుట్‌పాత్‌ల ఆక్రమణతో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇప్పటికే టవర్‌సర్కిల్, కూరగాయల మార్కెట్ ఏరియాలో రోడ్లపైననే వీధి వ్యాపారాలు నిర్వహిస్తుండడంతో అక్కడ నిత్యం ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు విపరీతమైన రద్దీ నెలకొంటున్నది.

# టీడీపీ జెండా.. తెలుగు జాతికి అండ

తెలుగుదేశం జెండా.. తెలుగు జాతికి అండ అని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. కడపలో జరుగుతున్న టీడీపీ మహానాడు (%ఞూ మీుఃష్టుఃఋఃఎబ% 2025) వేదికపై మంత్రి మాట్లాడుతూ.. తెలుగు ప్రజల కోసం, తెలుగు రాష్ట్రాల ప్రగతి కోసం టీడీపీ కృషి చేస్తుందన్నారు. పౌరుషాల గడ్డ కడపలో పసుపు జెండా



# మందకృష్ణకు పద్మశ్రీ



**రాష్ట్రపతి చేతుల మీదుగా 68 మందికి పద్మ పురస్కారాల ప్రదానం.. ఏపీ నుంచి ఇద్దరికి..**

# కార్యకర్తకు జై

వేదిక మీద 2నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం చంద్రబాబు సుదీర్ఘంగా ప్రసంగించారు. 1947లో దేశ ప్రజలకు స్వాతంత్ర్యం, స్వేఛ్ఛ వచ్చాయని.. 2024లో వైసీపీని చిత్తుగా ఓడించిన తర్వాత రాష్ట్ర ప్రజలకు స్వాతంత్ర్యం మరోసారి వచ్చిందని చెప్పారు. ఇంకా ఏమన్నారంటే..

**టీడీపీ బ్రాండ్ అంటే అదీ..!** ప్రజల జీవితాలను ప్రభావితం చేసిన ఏకైక పార్టీ టీడీపీ. అభివ ృద్ధి అంటే మన పార్టీ ఆవిరాహేనికి ముందు, తర్వాత అని చెప్పుకోవచ్చు. నాతో సహా అందరం రాజకీయ పాఠశాలలో నిత్య విద్యార్థులమే. నేను నిరంతరం పోరాటం చేసే సైనికుడిని. నా శక్తి, నా ఆయుధాలు మీరే. మీరు, నేను కలిస్తే ఆకాశమే హద్దుగా ఏ పనైనా చేయగలుగుతాం. పాజిటివ్ పాలిటిక్స్‌తో రాజకీయాల్లో విలువలు పెంచిన ఏకైక పార్టీ టీడీపీ. తెలుగు రాష్ట్రాల్లో ఏ పార్టీలో చూసినా టీడీపీ యూనివర్సిటీలో చదివిన విద్యార్థులే ఉన్నారంటే అదీ టీడీపీ సత్తా. ఒక ప్రాంతీయ పార్టీగా కోటి సభ్యత్వాలను 45రోజుల్లో పూర్తి చేసిన ఏకైక పార్టీ టీడీపీ. జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వాలు తీసుకున్న అనేక నిర?యాల్లో కీలక పాత్ర పోషించింది. పార్టీ విధానాల్లో నూతనత్వాన్ని తీసుకొద్దాం. ఈ మహానాడులో అనేక నిర?యాలు చర్చించి భావితరాల భవిష్యత్ కోసం రూపొందిస్తాం.

**కడపలో క్లీన్‌స్వీప్ చేయాలి..** ఇన్నాళ్లూ రాయలసీమలో మహానాడు అంటే తిరుపతే గుర్తొచ్చేది. కానీ కడపలో తొలిసారి జరుగుతున్న ఈ మహానాడు చరిత్ర స ృష్టించనుంది. ఇప్పటివరకు 34 పసుపు పండుగలు జరుపుకొన్నాం. గతంలో అవి నిర్వహించే సమయాల్లో ఎండ, వేడి ఎక్కువగా ఉండేవి. ఇప్పుడు కడపలో చల్లటి వాతావరణంలో జరుగుతోంది. ఉమ్మడి కడపలో 10కి 7 అసెంబ్లీ స్థానాల్లో గెలిచి సత్తా చాటాం. ఈసారి 10కి 10 గెలిచి క్లీన్‌స్వీప్ చేసి చరిత్ర స ృష్టించాలి.

**సూపర్ సిక్స్ అమలు చేసి తీరతాం** ఎవరెన్ని మాట్లాడినా సూపర్ సిక్స్ హామీలను అమలుచేసి తీరతాం. ఆ బాధ్యత మేం తీసుకుంటాం. తల్లికి వందనం, అన్నదాతా సుఖీభవ పథకాలను అమలు చేయనున్నాం. ఆగస్టు 10 నుంచి మహిళలకు ఉచిత ప్రయాణం. అనేక సాగునీటి ప్రాజెక్టులు చేపట్టి రాయలసీమ ముఖచిత్రాన్ని మార్చాం. గత ఐదేళ్లలో ఇరిగేషన్‌కు ఒక్కపైసా ఖర్చు చేయలేదు. హంద్రీనీవాను ఈ ఏడాది పూర్తి చేసి చివరి ఎకరాకు నీళ్లిస్తాం. రాజకీయ అవినీతిని ప్రజలు పట్టించుకోరనేది నిజం కాదు. ఉమ్మడి రాష్ట్రంలో 'రాజా ఆఫ్ కరెప్షన్' అనే పేరుతో రూ.లక్షల కోట్ల అవినీతిపై టీడీపీ చేసిన పోరాటం నిజమని సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలు తేల్చాయి. అదే మన విశ్వసనీయత. వాస్తవాలతో అవినీతిపై పోరాడిన పార్టీ టీడీపీ. హైదరాబాద్‌లో ఔటర్ రింగ్ రోడ్డు, వ్యాన్‌పిక్, ఇందూ, లేపాక్షి భూములపై పోరాడాం. ఓబుళాపురం అక్రమ మైనింగ్‌పై మనం చేసిన ఉద్యమం ఒక సంచలనం. మన ప్రతి పోరాట ఫలితం నేడు కళ్ల ముందు కనపడుతోంది. కూటమి అధికారంలోకి వచ్చాక విధ్వంస పాలకుల స్కాముల్ని లెక్కిస్తున్నాం. ఎవరు అవినీతి చేసినా వదిలిపెట్టం. రాజకీయాల్లో డబ్బులు పంచే అవసరం లేకుండా ప్రజలకు సేవ చేయాలి. డిజిటల్ కరెన్సీ పెట్టాలని ప్రధానికి నివేదిక ఇచ్చాను. దీనివల్ల అక్రమార్కులను తేలిగ్గా పట్టుకోవచ్చని చెప్పాను. పెద్దనోట్లు రద్దు చేస్తేనే అవినీతి పోతుంది.

**పారిశ్రామికవేత్తల్లో నమ్మకం కలిగించి..** 11 నెలల్లో 6 రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశాలు పెట్టి 76 ప్రాజెక్టులకు క్లియరెన్సు ఇచ్చాం. వీటివల్ల రూ.4.95 లక్షల కోట్ల పెట్టుబడులు.. 4.57 లక్షల మందికి ఉద్యోగాలు వస్తున్నాయి. పారిశ్రామికవేత్తల్లో నమ్మకం కలిగించి పెట్టుబడులు తెస్తున్నాం. ప్రపంచంలో తెలుగు జాతి నం–1గా ఉండేందుకు క ృషి చేస్తా. కడప జిల్లా కొప్పర్తి, కర్నూలు జిల్లా ఓర్వకల్లును పారిశ్రామికవాడలుగా తీర్చిదిద్దుతాం. రాష్ట్రంలో 5 రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్‌లను ప్రారంభిస్తున్నాం. విశాఖ, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి, అనంతపురం కేంద్రాలుగా 5 జోన్లు పెట్టి కుటుంబానికో ఒక పారిశ్రామికవేత్తను ప్రమోట్ చేసేలా ముందుకెళ్తు న్నాం. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 78 ఏళ్లలో ఎంత అభివ ృద్ధి జరిగిందో.. రాబోయే 22 ఏళ్లలో అంతకంటే రెట్టింపు అభివ ృద్ధి జరిగే అవకాశముంది. విజన్–2047తో జీరో పావర్టీ సాధించి దేశానికి దశ–దిశను నిర్దేశిస్తాం. పీ–4 ద్వారా ఆర్థిక అసమానతలను తగ్గిస్తాం. సంక్షేమం, అభివ ృద్ధికి టీడీపీ ట్రెండ్ సెట్టర్. బడుగు బలహీన వర్గాలకు అధికారం చూపించిన పార్టీ టీడీపీ. బీసీలు అడిగే పరిస్థితి నుంచి శాసించే పరిస్థితికి తెచ్చిన పార్టీ టీడీపీ. టీడీపీ కూటమి పాలనతో ప్రజలకు స్వేఛ్ఛ వచ్చింది. చీకటి తొలగి భవిష్యత్‌పై ఆశలు పెరిగాయి. తమ జీవితాలను బాగు చేస్తామని ప్రజలు ఆశలు పెట్టుకున్నారు. అందుకు అనుగుణంగా పాలన సాగిస్తున్నాం. టీడీపీ విధానాలు, ఆలోచనలు దేశంలోని రాజకీయ పార్టీలకు బ్లూప్రింట్‌గా నిలిచాయి. ప్రజల వద్దకు పాలన, జవాబుదారీ వ్యవస్థను దేశానికి పరిచయం చేశాం. సామాజిక న్యాయం అనేది టీడీపీ తెచ్చిన అతిపెద్ద సామాజిక విప్లవం.

# అధ్యక్షుడిగా 30 ఏళ్లు

**చర్చలపై సర్వే..** తీర్మానాలపై చర్చల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, కార్పొరేషన్ ఛైర్మన్, ప్రతి నాయకుడి పనితీరును చూస్తున్నామని.. వాట్సాప్, ఐవీఆర్ఎస్ ద్వారా సర్వే చేశామని చంద్రబాబు తన ప్రసంగంలో తెలిపారు. 'కార్యకర్తే అధినేత' కేటగిరీలో మంత్రి కొల్లు రవీంద్రకు 93 శాతం వచ్చిందన్నారు. 'యువగళం'పై చర్చలో మంత్రి టీజీ భరత్‌కు 76.92 శాతం.. యువగళం, యువత సంక్షేమంలో వెంకటరాజుకు 86 శాతం, వెంకట నరసింహకు 84శాతం, అప్పలనాయుడికి 81శాతం.. యువగళం తీర్మానంపై రవినాయుడికి 86, వేణుగోపాల్, కేశవ్‌కు చెరో 85, దుర్గాప్రసాద్‌కు 84, రాధాక ృష?, శివకుమార్‌కు చెరో 83, ఖాదర్‌బాషాకు 72 వచ్చినట్లు తెలిపారు. ఇంతకుముందు మాదిరి తాను రాత్రి 10 గంటల వరకు మీటింగ్‌లు పెట్టడం లేదని, టైం అంటే టైమేనని చెప్పారు.

# మందకృష్ణకు పద్మశ్రీ

రాష్ట్రపతి భవన్‌లో పద్మ పురస్కారాల రెండో విడత ప్రదానోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. తెలంగాణ నుంచి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందక ృష? మాదిగ, ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రొఫెసర్ కేఎల్ క ృష?, ఆర్థికశాస్త్రం, సంస్కృత పండితుడు వదిరాజ్ రాఘవేంద్రాచార్య పంచముఖి.. పద్మశ్రీ అవార్డులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుంచి అందుకున్నారు. 2025కి గాను కేంద్ర ప్రభుత్వం 139 మందిని పద్మ పురస్కారాలకు ఎంపిక చేసింది. ఇందులో 7 పద్మ విభూషణ్, 11 పద్మభూషణ్, 113 పద్మశ్రీ ఉన్నాయి. తొలి విడతగా ఏప్రిల్ 28న నిర్వహించిన కార్యక్రమంలో డి.నాగేశ్వర్ రెడ్డి, సినీ నటుడు నందమూరి బాలక ృష? సహా 71 మంది పద్మ పురస్కారాలను అందుకున్నారు. మిగిలిన 68 మందికి మంగళవారం నిర్వహించిన రెండో విడత కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పురస్కారాలను అందజేశారు. ముగ్గురికి పద్మవిభూషణ్, తొమ్మిది మందికి పద్మభూషణ్, 56 మందికి పద్మశ్రీ ప్రదానం చేశారు. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జేఎస్ ఖేహర్ పద్మవిభూషణ్, ప్రముఖ సినీ నటి, భరతనాట్య కళాకారిణి శోభన, కన్నడ సినీ నటుడు అనంతనాగ్, విశ్వహిందూ పరిషత్ మహిళా విభాగం దుర్గావాహిని వ్యవస్థాపక అధ్యక్షురాలు సాధ్వి రితంబర పద్మభూషణ్ అందుకున్నారు. ఈ అవార్డుల ప్రదానోత్సవంలో ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, బండి సంజయ్, అవార్డు గ్రహీతలు, వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు. కాగా, తెలంగాణకు చెందిన సామాజిక కార్యకర్త, రాజకీయ నాయకుడైన మందక ృష? మాదిగ తన అవిశ్రాంత పోరాటంతో ఎస్సీ ఉపవర్గీకరణను కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఆమోదించడంలో కీలకపాత్ర పోషించారని అవార్డుతోపాటు అందజేసిన ప్రశంసాపత్రంలో రాష్ట్రపతి భవన్ పేర్కొంది.

# వైరా మాజీ ఎమ్మెల్యే కన్నుమూత.. ప్రముఖుల సంతాపం

వైరా మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ (%ఖుఙతీఖు ఖీశీతీఎవతీ మీూూ మీఖుఖుఅ ఌఖుశ్రీ%) కన్నుమూశారు. నాలుగు రోజుల క్రితం తీవ్ర అస్వస్థతకు గురైన ఆయనను కుటుంబసభ్యులు హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రికి (%అూ×+ ఎశీంజూఱఖుశ్రీ%) తరలించి చికిత్స అందజేస్తున్నారు. అయితే ఈరోజు (మంగళవారం) గుండెపోటు రావడంతో మాజీ ఎమ్మెల్యే తుదిశ్వాస విడిచారు. 2014 సెంబ్లీ ఎన్నికల్లో వైరా నుంచి వైసీపీ తరపున ఎమ్మెల్యేగా గెలిచి బీఆర్ఎస్‌లో చేరారు మదన్ లాల్. 2018, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ప్రస్తుతం బీఆర్ఎస్ వైరా నియోజకవర్గ ఇంఛార్జిగా మదన్ లాల్ ఉన్నారు. మదన్ లాల్ మ ృతిపట్ల మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో (%దీ=ూ జష్ట్రఅవట ఖజ=%) పాటు సీఎం రేవంత్ రెడ్డి (%జవీ =వఝఖత్ష్ట్ర =వుఎఎ%), బీఆర్ఎస్ నేతలు సంతాపం తెలియజేశారు. ఖమ్మం జిల్లా వైరా మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బానోత్ మదన్ లాల్ మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. మదన్ లాల్ మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని విచారం వ్యక్తం చేశారు. మదన్ లాల్ మ ృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

**సీఎం రేవంత్ సంతాపం**

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ మ ృతి పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సంతాపం తెలిపారు. మదన్ లాల్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

**మంత్రి తుమ్మల దిగ్భ్రాంతి** వైరా మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ మ ృతిపట్ల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మదన్ లాల్ అకాల మరణం పట్ల సంతాపం వ్యక్తం చేశారు. మదన్ లాల్ మరణంతో వైరా నియోజకవర్గ బడుగు బలహీనవర్గాలు నిబద్ధత గల నాయకుడిని కోల్పోయారన్నారు. మాజీ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు మంత్రి తుమ్మల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

**మదన్ లాల్ మ ృతి బాధాకరం: గుత్తా**

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ మ ృతి పట్ల తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మ ృతి చాలా బాధాకరమని ఆయన తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యం కల్పించాలని, మదన్ లాల్ ఆత్మకు శాంతి కలగాలని గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రార్థించారు.

# యథేచ్ఛగా ఫుట్‌పాత్‌ల ఆక్రమణ

**ఎ నామమాత్రంగా దాడులు** నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లో అప్పడప్పుడు ట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ అధికారులు సంయుక్తంగా దాడులు చేసి ఫుట్‌పాత్‌లపై ఏర్పాటు చేసిన సామాగ్రిని తొలగిస్తున్నారు. ఒకటి, రెండ్రోజుల తరువాత తిరిగి ఎప్పటిమాదిరిగానే ఫుట్‌పాత్‌లను వ్యాపారులు ఆక్రమిస్తున్నారు.

**జోన్‌ల గుర్తింపుతో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం...** కరీంనగర్‌లో చిరువ్యాపారులు ఎడెక్కడ వ్యాపారాలు నిర్వహించుకోవాలి? ఎక్కడ పెట్టకూడదు? సాయంత్రం మాత్రమే వ్యాపారాలు చేసుకునే ప్రాంతాల గుర్తించి కేటాయించాల్సిన అవసరముంది. ఈ ప్రక్రియలోనే వ్యాపారాలు, పార్కింగ్ తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని కొన్ని జోన్లను రూపొందించాల్చి ఉంది. ఆ ప్రాంతాల్లోనే వ్యాపారాలు నిర్వహించుకునేలా చర్యలు తీసుకుంటే టవర్‌సర్కిల్, కూరగాయల మార్కెట్, ప్రకాశం గంజ్ తదితర రద్దీ ప్రాంతాల్లో ట్రాపిక్ సమస్యలు తగ్గే అవకాశం ఉంది. వాహనాలు నిలిపే ప్రాంతాలను పార్కింగ్ జోన్, నిలపని ప్రాంతాలను నో పార్కింగ్ జోన్, వ్యాపారాలు, ఇతర నిర్వాహణకు అనుమతినిస్తూ గ్రీనోజోన్, అసలు ఎటువంటి నిర్వహణ ఉండకుండా రెడ్‌జోన్‌లుగా గుర్తించి, అవన్నీ పక్కా అమలయ్యేలా చూస్తే సమస్యలు పరిష్కారమయ్యే అవకాశం ఉంది. ఫుట్‌పాత్ వ్యాపారాలవల్ల ఎక్కడెక్కడ ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయో పోలీసులు జాబితాను తయారుచేసి మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో పరిష్కరించాలని నగరవాసులు కోరుతున్నారు. కొంతకాలం కిందటే చిరు వ్యాపారుల కోసం వెండింగ్ జోన్‌ను ఏర్పాటు చేసిన మున్సిపల్ అధికారులు చిరు వ్యాపారులను అక్కడికి పంపించటంలో విఫలమయ్యారనే విమర్శలు వస్తున్నాయి.

**పద్మవ్యూహంగా టవర్‌సర్కిల్ ప్రాంతం....** కరీంనగర్‌లోని టవర్‌సర్కిల్, కూరగాయల మార్కెట్ ప్రాంతాలకు నగరవాసులు వెళ్లేందుకు జంకుతున్నారు. పట్టణంలోని నిత్యావసర సరుకుల దుకాణాలతో పాటు ఎలక్ట్రికల్, ఫర్నిచర్, బట్టలు, యంత్రసరికరాలతో కూడిన ఇతర ముఖ్య దుకాణాలన్ని ఇక్కడనే ఉంటాయి. ఉమ్మడి జిల్లా నుంచి ఇక్కడికి వేల సంఖ్యలో కొనుగోలుదారులు వస్తుంటారు. ప్రధాన కూరగాయలు, పండ్ల మార్కెట్ కూడా ఇక్కడే ఉండడంతో ఈ ప్రాంతంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు కాలుపెట్టడానికి కూడా స్థలం లేకుండా రద్దీ ఉంటుంది. రోడ్డుకు ఇరువైపుల పండ్లు, కూరగాయల దుకాణాలు, మరోవైపున ద్విచక్రవాహనాల రాకపోకలు, సరుకులను తీసుకువచ్చిన ఆటోలు, ఇతర వాహనాలతో కొనుగోలుదారులు ఆ ప్రాంతానికి వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనాల పార్కింగ్ తీవ్రమైన సమస్యగా నెలకొంది. ప్రధాన కూడలి అయిన టవర్‌సర్కిల్, రాజీవ్‌చౌక్, ప్రకాశం గంజ్ ప్రాంతాల్లో పార్కింగ్ జోన్ లేకపోవడంతో రోడ్డుపైనే వాహనాలను అడ్డదిడ్డంగా నిలపడంతో వాహనదారులు, పాదచారులకు ఇబ్బందులు కలుగుతున్నాయి.

# వెన్నెల్లో ఆడపిల్ల



మంత్రాలయం మే27 (పల్లె వెలుగు ప్రతినిధి) వెన్నెల్లో ఆడపిల్ల మబ్బుల్లో మెరుపులనడగు, చిటపట చినుకులనడుగు, సిరిసిరి మువ్వలనడగు, సాగే గువ్వలనడుగు, పారేసెలఏరు నడగు, మధురగీతాల స్వరయోగాలై, మ ృధు మధురంగా పిలిచిన మనసేదో. చలిచలిగాలి నడుగు, విరివనమున పరిమళాన్నడుగు, గుండెలో కొలువున్న రూపమునడుగు, జలపాతాలే మదిరాగాలై అనుబంధంగా మారిన మనసేదో.

# ఒకప్పుడు మాటకు విలువ అనేది ఒక నిబద్ధత, ఓధర్మంగా ఉండేది.

మంత్రాలయం మే27 (పల్లె వెలుగు ప్రతినిధి) రామాయణంలో శ్రీరామ చంద్రుడు తన తండ్రి దశరథుడు, కైకకి ఇచ్చిన వరాల వల్ల అరణ్యవాసానికి వెళ్లాలన్న ఆజ్ఞను నిశబ్దంగా స్వీకరించాడు. తన హక్కు అయినా రాజ్యాన్ని త ృణ ప్రాయంగా వదులుకున్నాడు, రాజ్య సుఖాలను పక్కన పెట్టి, తండ్రి మాట నిలబెట్టేందుకు అడవులకెళ్లాడు.! అప్పుడు ఎటువంటి రాత, ఎటువంటి డేటా, ఎటువంటి మిషన్ లేవు. వాటి అవసరం కూడా లేదు. తండ్రి మాటే శాసనం, అది ధర్మంగా భావించి, ఆదర్శంగా నిలిచాడు. అలా చూసుకుంటూ పోతే రామాయణం అంతా మాట మీద నిలబడిన మహాను భావులతో నిండి ఉంది. ఇక్కడ చూడాల్సినది మాటకు విలువ ఉన్న కాలంలో వ్యవస్థలు మాత్రమే కాదు, వ్యక్తుల ఆత్మగౌరవం కూడా మాటల మీదే నడిచేది. కానీ ఇప్పుడు మాటలు కేవలం ఎదుటి వారిని భాదపెట్టడానికి, నిందించడానికి, విమర్శించ డానికే. ఆవ్యక్తి లేనప్పుడు తన గురించి మాట్లాడుకోడానికి మాత్రమే వాడుతున్నట్టు అనిపిస్తుంది. ఇది ఎంత శోచనీయం కదా. దేవుడు కేవలం మనిషికి మాత్రమే ఇచ్చిన ఈ మాటని మానవుడు ఎంత దుర్వినియోగం చేస్తున్నాడో కదా! కడివెడు పాలల్లో ఒక్క ఉప్పు రవ్వ వేస్తే ఎలా పాలన్నీ పనికి రాకుండా పోతాయో. ఒక్క మాట చాలు మనసుని ముక్కలు చెయ్యడానికి ఇక మళ్ళా ప్రశ్నలోకి వస్తే ఇప్పటి పరిస్థితుల్లో మాటకి నిజంగా విలువ ఉందా? అంటే లేదనే చెప్పాలి.ఒక ఉపాధ్యాయుడు ఎంత నిబద్ధతతో పని చేసినా, ఒక ఉద్యోగి ఎంత సమర్థంగా సేవ చేసినా అది డేటాలోకనిపించక పోతే, వ్యవస్థ నమ్మదు.మిషన్ చెప్పిందే నిజమని భావించడం పెరిగింది. ఇక్కడే మనం ఆత్మవిమర్శ చేసుకోవాలా! రాముడు మిషన్ రిపోర్ట్ కోసం వెళ్లాడా? లేక తండ్రి మాట కోసమా. ఆయన వెళ్ళింది మాటపై నమ్మకంతో, ధర్మాన్ని గౌరవించడానికే. అలాంటి విలువలు మిగిలి ఉండాలంటే, మనిషికి చెప్పే స్థాయికి ఉండాలి.తన మాట మీద ముందు తనకు నమ్మకం ఉండాలి. అది అందరికీ ఆమోదయోగ్యమైనదై ఉండాలి. మిషన్ ని తయారు చేసింది మనిషే అనే విషయం మనం మర్చిపోతూ దానికి బానిసలై పోతున్నాం.మిషన్ మనకి సహకరించాలి! మనిషిని భర్తీ చేయకూడదు. అలా అయితేనే మన వ్యవస్థలో మానవత, న్యాయం, ధర్మం నిలుస్తాయి

# కడపలో టీడీపీ జెండా ఎగరేశాం..
# ఆ కిక్కే వేరు: హెూంమంత్రి అనిత

మహానాడులో పాల్గొంటే ఆ అనుభూతే వేరని, ముఖ్యంగా కడప లాంటి చోట పార్టీ జెండా ఎగరేయడం కార్యకర్తలకు గొప్ప ఉత్సాహాన్ని ఇచ్చిందని రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. "కడప మా అడ్డా" అంటూ కొందరు గతంలో ప్రగలాలు పలికారని, అలాంటి చోట ఇప్పుడు తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడిందని ఆమె వ్యాఖ్యానించారు. పసుపు చొక్కా ధరించి, పసుపు జెండా చేతబట్టి మహానాడులో కార్యకర్తలు ఉత్సాహంగా తిరుగుతుంటే ఆ కిక్కే వేరని మంత్రి అనిత అభివరి?ంచారు. తెలుగుదేశం పార్టీ అంటేనే ఒక సంచలనమని, పార్టీ ఆవిరావేమే ఒక సంచలనమని ఆమె పేర్కొన్నారు."మహానాడును కడపలో నిర్వహించడం మేమందరం నిజంగా అదృష్టంగా భావిస్తున్నాం. ఎందుకంటే, కడప నా అడ్డా, ఇక్కడికి ఎవరూ రాలేరు అంటూ కొందరు ఎన్నో ప్రగలాలు పలికిన చోట కూడా ఈరోజు జెండా కట్టగలిగాం" అని మంత్రి అనిత తెలిపారు. ప్రతి కార్యకర్త పసుపు చొక్కా వేసుకుని, పసుపు జెండా పట్టుకుని మహానాడులో ఉత్సాహంగా పాల్గొంటున్నారని ఆమె హర్షం వ్యక్తం చేశారు.

# గంగిగోవుపాలు, గడ్డిపోచలు ఏది ఘనమైనది...?





మంత్రాలయం మే27 (పల్లె వెలుగు ప్రతినిధి) గంగిగోవుపాలు త ృణం బ్రహ్మవిదః స్వర్గం, త ృణం శూరస్య జీవితం, జితాక్షస్య త ృణం నారీ, నిరీహస్య త ృణం జగత్'బ్రహ్మవేత్తకు స్వర్గ సుఖాదులు త ృణప్రాయం. శూరుడికి ప్రాణాలు లెక్కలోనివి కావు. జితేంద్రియుడికి అందాల అప్సరసయినా గడ్డిపరక పాటిగా కనిపిస్తుంది. కోరికలు లేని విరాగికి ఈ జగత్తే ఒక గడ్డిపోచతో సమానం' అని అర్థం చెప్పారు. గురుదేవా ఈప్రపంచంలో అన్నిటికంటే నిరర్థకమైనది గడ్డిపోచ అన్న అర్థం ఈశ్లోకంలో కనిపిస్తున్నది కదా?' అని అడిగాడొక కొంటె శిష్యుడు. పిచ్చితండ్రీ! అలాంటి అర్థాలనే పెడర్థాలు అంటారు. త ృణం నిరర్థకం కాదు. బ్రహ్మవేత్తకూ, విరాగికీ దాని వలన ఎలాంటి ప్రయోజనమూ లేదు. అంతవరకే! ఆమాటకు వస్తే గడ్డిపోచకు యతీంద్రుడి వల్ల ప్రయోజనం లేదు. అంతమాత్రాన ఆయన నిరర్థకుడవు తాడా? మాట వరసకు చెప్పిన మాటకు పెడర్థాలు తీయకూడదు. త ృణం వల్ల చాలా ప్రయోజనం ఉంది. దాని ఆయుష్షు స్వల్ప కాలం. ఆ స్వల్పకాలం పొడుగునా అది తన ముగ్ధమైన అందాన్ని ప్రదర్శిస్తూ చూపరులకు కనువిందు చేస్తుంది. అవకాశముంటే, ఒక బుజ్జి పువ్వు కూడా పూసి, లోకాన్ని మురిపిస్తుంది. ఆఖరికి, ఏ గోమాతకో ఆహారంగా తనను తాను సమర్పించుకొని, ధన్యమౌతుంది. గడ్డిపరక తేలికయిన పదార్థమే కానీ, తేలిక చేయవలసిన పదార్థం కాదు. స ృష్టిలో ఏ పదార్థమూ నిష్ప్రయోజనం కాదు. ప్రయోజనం అనేది వాడుకొనే వారిని బట్టి కూడా ఉంటుంది. మరొక విశేషం గమనించు. గడ్డిపోచను ఆవు ఆహారంగా తీసుకొంటే, ఆ ఆహారం ఆవు శరీరంలో పవిత్రమైన గోక్షీరంగా పరిణమించగలదు. అవునా? గోక్షీరాన్ని పాముకు ఆహారంగా పోస్తే, ఆ ఆహారం పాము శరీరంలో భయంకరమైన విషంగా మారుతున్నది. అలాంటి అప్పుడు, గంగి గోవు పాలు ఘనమైనవనీ, పచ్చగడ్డి పనికిమాలినదనీ భావించటం భావ్యంగా ఉంటుందా? ఈ స ృష్టిలో ప్రతి పదార్థమూ ప్రత్యేకమే, విశేషమే! ప్రతి ప్రక్రియా ఈశ్వర విలాసమే. ఈశ్వర విలాసం మనకు పూర్తిగా ఎప్పటికీ అర్థం కాదు. కారణం, అందుకు మనకున్న గ్రహణశక్తి సరిపోదు. తన మేధ పరిమితి ఏమిటో తెలియని అమాయకుడు మాత్రమే తనకు అన్నీ తెలుసుననీ,తను సర్వమూ తెలుసుకోగలననీ మిడిసి పడుతుంటాడు. అందుకే అలాంటి వారి జ్ఞానాన్ని మిడిమిడి జ్ఞానం అంటారు. అది సంపూర? జ్ఞానం కాదు. సర్వజ్ఞత్వ లక్షణం కలవాడు సాంబమూర్తి ఒక్కడే!' అని గురువు సమాధానం చెప్పారు



# టీడీపీ జెండా.. తెలుగు జాతికి అండ





సత్తా చూపించేందుకు తెలుగు దండు కదం తొక్కిందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ చారిత్రాత్మక మహానాడు ఈసారి కడపలో ఘనంగా జరుగుతోందన్నారు. తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు నేత నారా లోకేష్ అని వెల్లడించారు పార్టీ కార్యకర్తలకు ముఖ్యమంత్రి చంద్రబాబు (%జవీ జష్టుఖుఅఎతీఖుఝఖుఎబ%), మంత్రి లోకేష్ ఎప్పుడూ అండగా ఉంటారన్నారు. వైసీపీ భూస్థాపితం అయిపోయిన పార్టీ అంటూ వ్యాఖ్యలు చేశారు. వైసీపీకి రాజకీయ భవిష్యత్తు లేదన్నారు. మద్యం, ఇసుక, మైనింగ్ కుంభకోణాలతో జగన్ అండ్ కో టీమ్ ప్రజా సంపద దోచుకుందని ఆరోపించారు. వస్తున్నా మీ కోసం అని నాడు చంద్రబాబు భరోసా ఇచ్చారని.. యువగళం పేరుతో తెలుగు ప్రజలకు నారా లోకేష్ అండగా నిలిచారని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

**అలుపెరగని శ్రామికుడు సీఎం చంద్రబాబు : పల్లా** అలుపెరగని శ్రామికుడు సీఎం చంద్రబాబు అని ఏపీ టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ (%ూూ ఎణూ జష్ట్రఅవట ౖఖుశ్రీశ్రీఖు ూతీఅఅఅఙఖుం% అన్నారు. ఎన్ని ఒడిదొడుకులు వచ్చినా నిలబడి పోరాడారని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ఉంటే ఉన్నతస్థాయికి వెళ్లొచ్చని చెప్పారు. కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. యువగళం ద్వారా పార్టీకి లోకేష్ కొత్త శక్తి ఇచ్చారన్నారు. చంద్రబాబు, లోకేష్‌ను చూసి క్రమశిక్షణ నేర్చుకోవాలని పల్లా శ్రీనివాస్ వెల్లడించారు.

# యోగా సాధన ద్వారా ఆరోగ్యం





## నగర పాలక కమిషనర్ రవీంద్రబాబు.

కర్నూలు పల్లె వెలుగు......యోగా సాధన ద్వారా ఆరోగ్యం లభిస్తుందని కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ రవీంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా కర్నూలు అవుట్ డోర్ స్టేడియం నుండి కొండారెడ్డి బురుజు వరకు నిర్వహించిన మాస్ ర్యాలీ ని నగరపాలక సంస్థ కమిషనర్ ప్రారంభించారు..ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ యోగా ను అందరికీ అందించాలి అనే బృహత్తరమైనటువంటి ఆశయముతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈ సంవత్సరం మన రాష్ట్రంలో ప్రధానమంత్రి సమక్షంలో విశాఖపట్నం సముద్ర తీర ప్రాంతంలో ఐదు లక్షల మందితో ఒకే సమయంలో ఒకే వేదికపై సాధన చేస్తూ ఒక ఈవెంట్ ఏర్పాటు చేస్తున్న శుభ సందర్భంలో దానికి రాష్ట్రంలో ఉన్న ప్రజలందరిని గ్రామాలు, పట్టణాలు, నగరాలు, కార్పొరేషన్లు అన్ని ప్రాంతాలలో ఉన్నటువంటి రెండు కోట్ల మంది రాష్ట్ర ప్రజల ను భాగస్వామ్యం చేస్తూ ఉన్నది.

యోగ కార్యక్రమంలో భాగంగా ఒక నెల రోజులపాటు యోగ పై అవగాహన, అభ్యాస కార్యక్రమాలు చేయడానికి ప్రణాళిక ను కూడా ప్రకటించిందని, మే 21వ తేదీ కర్టన్ రైజర్ తో ఈవెంట్ ను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలతో పాటు కర్నూలు నగరంలో కూడా మే 21 తారీఖున ప్రజలందరిని భాగస్వామ్యం చేస్తూ ఈ కార్యక్రమాలను ప్రారంభించుకున్నామన్నారు. ఈ నెల రోజులలో ప్రతిరోజు ఏదో ఒక కార్యక్రమం ద్వారా యోగ పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈరోజు చిన్నారులను, పెద్దలను, వయోవృద్ధులను, ఉద్యోగులు, వ్యాపారస్తులు, తదితర అన్ని వర్గాల వారిని అందరిని భాగస్వాములు చేస్తూ ఒక మెగా ర్యాలీని కూడా నిర్వహించుకుంటున్నామన్నారు. జిల్లాలో యోగా గురువుల చేత మాస్టర్ ట్రైనర్స్ కి ట్రైనింగ్ కూడా ఇవ్వడం జరిగిందని, అన్ని మండలాలకి, మున్సిపల్ కార్పొరేషన్ లకి, మాస్టర్ ట్రైనర్స్ ను పంపించడం జరుగుతుంది, ఈరోజు నుండి ఐదు రోజులపాటు ఈ మాస్టర్ ట్రైనర్స్, ప్రణాళిక బద్ధంగా ఐదు రోజులపాటు ట్రైనర్స్ కు శిక్షణ కూడా ఇస్తున్నారని అన్నారు, ఈ ట్రైనర్స్ కు తర్ఫీదు ఇచ్చి వారి ద్వారా జూన్ రెండో తారీకు నుండి మరో ఐదు రోజులపాటు వారి వారి ప్రాంతాల్లో గ్రామా పంచాయితీ లలో, వార్డులలోని, ప్రజలకు శిక్షణ ఇవ్వడానికి అన్ని ఏర్పాట్లు కూడా ప్రభుత్వం చేసిందని అన్నారు. ప్రభుత్వం తలపెట్టినటువంటి మంచి కార్యక్రమం లో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. యోగా అన్నది చాలా ఉపయోగకరమైన కార్యక్రమం అన్నారు. ఇది భారతీయులు కనుగొన్నటువంటి ఒక గొప్ప నైపుణ్యమైనటువంటి విద్య దీన్ని ప్రపంచ ప్రజలందరికీ పరిచయం చేస్తూ 10 సంవత్సరాల ముందుగానే అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రజలందరికీ తెలియజేసేలా చేయడం జరిగింది. దానిలో భాగంగానే అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21వ తేదీన ప్రకటించడం జరిగిందన్నారు,2025 వ సంవత్సరం జూన్ 21వ తేదీన నిర్వహిస్తున్న సందర్భంగా ఈ యోగా ను ప్రతి ఒక్కరు నేర్చుకొని అభ్యాసం చేసుకుంటే వారికి ఆరోగ్యం బాగా ఉంటుంది ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోడీఎస్ఓ రాజా రఘువీర్, సెట్కూర్ సీఈవో డాక్టర్ వేణుగోపాల్, డిఎస్డిఓ భూపతి రావు, డి ఆర్డిఎ...పీడీ రమణారెడ్డి, రాష్ట్ర యోగా సంఘం కార్యదర్శి అవినాష్ శెట్టి, ఫిషరీస్ ఏడి రంగనాథ్ బాబు,ఇతర జిల్లా అధికారులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాకాణి కుటుంబానికి అండగా వైఎస్ఆర్సిపి..

### కాకాణి గోవర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా.

### ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, 3వ డివిజన్ ఇంచార్జ్ అక్కలరెడ్డి నారాయణ రెడ్డి



నెల్లూరు మే 27 పల్లె వెలుగు: నెల్లూరు డైకస్ రోడ్ కాకాణి గోవర్ధన్ రెడ్డి నివాసంలో గోవర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇంచార్జ్ %ు% ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కలిసి పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు.కాకాణి గోవర్ధన్ రెడ్డి పై ప్రభుత్వం పెట్టిన అక్రమకేసు నిలవదని.. వారు కడిగిన ముత్యంలా బయటికి వస్తారని ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు చంద్రశేఖర్ రెడ్డి సూచించారు.గోవర్ధన్ రెడ్డికి.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా మూడవ డివిజన్ ఇంచార్జ్ అక్కల రెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ అక్రమ కేసులు బనాయిస్తూ కూటమీ ప్రభుత్వం యొక్క దుస్సాహసాలు అతిక్రమించుతున్నాయని త్వరలోనే చరమగీతం పాడేందుకు వైఎస్ఆర్సిపి ప్రతి ఒక్క కార్యకర్త సన్నద్ధంగా ఉన్నారని మంచిని పాతి పెట్టి చెడును ఎక్కువ ప్రచారం చేస్తున్నారని అక్రమాలకు పాల్పడుతున్న టిడిపి నేతలపై విమర్శల వర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆశ్రిత్ రెడ్డి,3,4,5,11, డివిజన్ ఇన్ చార్జ్ లు అక్కలరెడ్డి నారాయణ రెడ్డి,సందాని, సుబ్బారెడ్డి,మహేష్ యాదవ్, వైసిపి నాయకులు %=ఖ% క ృషా?రెడ్డి,హరి బాబు, సింగం శెట్టి అశోక్,కొండయ్య, ప్రసన్న, పెంచలబాబు, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మద్దులేటీ స్వామి అమ్మ వార్ల హుండీల లెక్కింపు.



బేతంచెర్ల మే 27( పల్లె వెలుగు ). బేతంచెర్ల మండలం ఆర్ఎస్. రంగాపురం గ్రామ పరిధిలో వెలసిన శ్రీ మద్దులేటీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం లో కొలువై ఉన్న శ్రీ ఘన మద్దులేటీ స్వామి శ్రీ లక్ష్మీ దేవమ్మ ల హుండీ లెక్కింపు చేపట్టనున్నారని ఉపకమిషనర్ %ు% శ్రీ మద్దులేటీ స్వామి దేవాలయ కార్య నిర్వహణ అధికారి ఎం రామాంజనేయులు మంగళవారం ప్రకటన ద్వారా తెలియ జేశారు.శ్రీ స్వామి అమ్మవార్లకు భక్తులు సమర్పించిన ముడుపులు కానుకల హుండీ లెక్కింపును మే28 బుధవారం నాడు లెక్కింపు నిర్వహింతురు. ఈ లెక్కింపు 25/3/2025 నుండి 27/5/2025 నాటి వరకు అంటే 62 రోజుల వరకు హుండీలలో వచ్చిన ముడుపులు కానుకలను ఆలయ ఈఓ తోపాటు దేవాదాయ అధికారి వి. జనార్ధన్ మరియు బేతంచెర్ల పోలీసు వారి సమక్షంలో హుండీల లెక్కింపు జరుగునని తెలిపారు.

## సకాలంలో రేషన్ పంపిణీ చేయండి

### తాసిల్దార్ పురుషోత్తముడు

సి సి బెళగల్ పల్లె వెలుగు మే 27 లబ్ధిదారులకు సకాలంలో రేషన్ పంపిణీ చేయాలని సి బెళగల్ మండల తాసిల్దార్ రేషన్ డీలర్ కు ఆదేశించారు. మంగళవారం సి.బెళగల్ మండలంలోని కంబదహాలోని చౌక ధరల దుకాణాలను తనిఖీ చేశారు. తాసిల్దార్ పురుషోత్తముడు మాట్లాడుతూ జూన్ ఒకటో తారీకు నుండి రేషన్ దుకాణాలలో రేషన్ పంపిణీ జరిగేటట్లు ప్రభుత్వం నిర?యం తీసుకుంది కాబట్టి ప్రభుత్వ ఆదేశాల మేరకు రేషన్ షాపును సకాలంలో తెరచి లబ్ధిదారులకు రేషన్ సక్రమంగా పంపిణీ చేయాలని ఆదేశించారు.



## ప్రెస్ అకాడమీ చైర్మన్ గా ఆలపాటి సురేష్ ను నియమించడం పట్ల హర్షం

### -ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్




నంద్యాల ప్రతినిధి. మే 27 . (పల్లె వెలుగు ):ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ జాతీయ కార్యదర్శి జాషువా ఆద్వర్యంలో నంద్యాలలోని అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ పాత్రికేయరంగంలో ఎంతో అనుభవం ఉన్న వ్యక్తిని రాష్ట్ర ప్రభుత్వం,సిఎం చంద్ర బాబు ఎంపిక చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు.పాత్రికేయ రంగంలో ఎంతో అనుభవం ఉన్న ఆలెపాటి సురేష్ ను నామినేటెడ్ పదవుల్లో భాగంగా ప్రెస్ అకాడమీ చైర్మన్ గా నియమించినందుకు ముందుగా సిఎం చంద్ర బాబు నాయుడుకు క ృతజ్ఞతలు తెలిపారు.పాత్రికేయ రంగంలో ఉన్నత ప్రమాణాలను కాపాడడానికి జర్నలిస్టుల సంక్షేమానికి ఆలపాటి సురేష్ క ృషి చేస్తారన్న విశ్వాసం ఉందని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఉన్నటువంటి ప్రత్యేక చట్టాన్ని ఇంప్లిమెంట్ చేయాలని కోరారు.అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇస్తున్న అక్రిడేషన్ విషయంలో చిన్న,పెద్ద పత్రికలనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్క జర్నలిస్టుకు అక్రిడేషన్ వచ్చే విధంగా చూడాలని కోరారు.అలాగే జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు.ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చి,ఇండ్లు కట్టించే ఏర్పాటు చేస్తామని సిఎం చంద్ర బాబు హామీ ఇవ్వడం జరిగిందని,దానిని ఆచరణలోకి తీసుకొచ్చే విధంగా ప్రెస్ అకాడమీ చైర్మన్ సురేష్,ముఖ్య మంత్రితో చర్చించి పాత్రికేయులకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్ బాబు,రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ్ బాబు,నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి రంగా రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు రేషన్ సరుకులు సక్రమంగా అందేలా అన్ని దశల్లో పటిష్టమైన చర్యలు తీసుకోవాలి



## తూకాల్లో తేడాలు ఉండకూడదు

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు పల్లె వెలుగు...ప్రజలకు రేషన్ సరుకులు సక్రమంగా అందేలా అన్ని దశల్లో పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సివిల్ సప్లైస్ అధికారులను ఆదేశించారు.. మంగళవారం స్థానిక చాణిక్యపురి కాలనీలో ఉన్న సివిల్ సప్లయిస్ మండల స్థాయి స్టాక్ పాయింట్ లను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎఫ్ పి షాప్ లకు సరఫరా చేసే రేషన్ సరుకుల నాణ్యతను పరిశీలించారు..అంగన్వాడీలకు సరఫరా చేసే టేక్ హోమ్ రేషన్ కి సంబంధించిన కందిపప్పు, ఆయిల్ ప్యాకెట్ లను పరిశీలించారు. తూకాలు వేసే యంత్రాలను పరిశీలించారు. స్టాక్ పాయింట్స్ లో ఏ ఏ వస్తువులు ఎంత స్టాక్ ఉన్నాయని రిజిస్టర్ల ను పరిశీలించారు....తనిఖీలు ఎలా జరుగుతున్నాయి, నెలలో ఎన్ని సార్లు తనిఖీలు చేశారు అని కలెక్టర్ ఆన్లైన్ రిపోర్ట్ ద్వారా పరిశీలించారు..రెవెన్యూ, సివిల్ సప్లైస్ అధికారులు తప్పనిసరిగా తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.. తూకాల్లో తేడాలు ఉండకూడదని,



ప్రజలకు సక్రమంగా రేషన్ సరుకులు అందేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడా ఫిర్యాదులు రాకుండా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..కార్యక్రమంలో సివిల్ సప్లిస్ డిఎమ్ నాగసుధ, డీఎస్ఓ రాజా రఘువీర్, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ అసిస్టెంట్ మేనేజర్ పరిమళ పాల్గొన్నారు...

# జిరాఫీ చెస్ విజేత శ్రీవిద్య

ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి మే 27 ప్రొద్దుటూరు అనిబీసెంట్ పురపాలక ఉన్నత పాఠశాల ఆవరణములో గల పుట్టపర్తి నారాయణ చార్యుల ప్రథమ శ్రేణి గ్రంధాలయంలో జరుగుతున్న వేసవి శిక్షణా తరగతులలో పాల్గొంటున్న 50 మంది పాఠశాల విద్యార్థుల మధ్య,జిరాఫీ చెస్ నేర్చుకున్న జిరాఫీ చెస్ పోటీ నిర్వహించగా ఇందులో జీవన జ్యోతి హై స్కూల్ 10వ తరగతి విద్యార్థిని కాటం శ్రీవిద్య ప్రథమ స్థానం దక్కించుకొని విజేతగా (విన్నర్ గా) నిలువుగా, సెయింట్ జోసెఫ్ హై స్కూల్ 10వ తరగతి విద్యార్థి సన్యాసిగారి సంతోష్ రన్నర్ గా నిలిచారనిప్రథమ శ్రేణి గ్రంధాలయ అధికారిణి శ్రీమతి టి. తిరుపతమ్మ గారా తెలిపారు.ఈ కార్యక్రమంలో కోచెస్ నాగార్జునమరియు అరవిందు స్పోకెన్ ఇంగ్లీష్ 'మోటివేటర (మాస్టర్) రమ్తు బేగం మరియు పాఠకులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం ప్రథమ శ్రేణి గ్రంథాలయ అధికారిణి శ్రీమతి టి తిరుపతమ్మ గారి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ముఖ్య గమనిక పోటీలలో గెలుపొందిన విజేతలకు సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకల్లో ముఖ్య అతిథి చేతులమీదుగా బహుమతులు ప్రధానం చేస్తామని అన్నారు.



## కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఎమర్జెన్సీ మెడిసిన్ డే.

### ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు,




కర్నూలు పల్లె వెలుగు. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఎమర్జెన్సీ మెడిసిన్ డే సందర్భంగా వైద్యులకు మరియు వైద్య సిబ్బందికి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమర్జెన్సీ విభాగంలో అందిస్తున్న సేవలను కొనియాడారు, అనంతరం ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు ప్రతిరోజూ 24 గంటలు వారు అందిస్తున్న సేవలు అమూల్యమని ఎంతో మంది ప్రాణాలు కాపాడడంలో వారి పాత్ర ముఖ్యమని అని అన్నారు.అత్యవసర పరిస్థితులు వచ్చినప్పుడు, రోగులకు తక్షణ వైద్య సహాయం అందించడానికి వైద్యులు మరియు వైద్య సిబ్బంది సిద్ధంగా ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమానికి అనస్తీసియా ప్రొఫెసర్, డా.రామ్ శివ నాయక్, డా.సుధీర్, సర్జరీ ప్రొఫెసర్, డా.రామక ృష? నాయక్, ఎమర్జెన్సీ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్, డా.సుబ్రహ్మణ్యం, క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్, డా.ఫయాజ్, మరియు నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిత్య జీవితంలో యోగా భాగం కావాలి

### నగరపాలక మేనేజర్ యన్.చిన్నరాముడు

కర్నూలు పల్లె వెలుగు..యోగాతో ఎన్నో ప్రయోజనాలున్నాయని, నిత్య జీవితంలో యోగా ఒక భాగం కావాలని నగరపాలక మేనేజర్ యన్.చిన్నరాముడు అన్నారు. మంగళవారం ఆయన ఖానా ఖజానా వద్ద యోగ ఆసనాల ఉచిత శిక్షణలో పాల్గొని ఆసనాలు చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ.. భారతీయ సంస్క ృతి, సంప్రదాయాల్లో యోగా ప్రధానమైనదన్నారు. జూన్ 21 వరకు జరిగే ప్రత్యేక కార్యక్రమాల్లో ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. బిర్లా కాంపౌండ్ లోని ఖానా ఖజానా వద్ద ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 7 వరకు యోగ ఆసనాల ఉచిత శిక్షణ జరుగుతుందని, దీనిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ కోరారు.కార్యక్రమంలో కోచ్లు అక్షర, మునిస్వామి పాల్గొన్నారు.



# శిశు గృహ పిల్లలను స్వంత పిల్లల్లా ప్రేమతో చూసుకోవాలి



## పిల్లల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి శిశుగృహ చిన్నారులకు డైరీ మిల్క్ చాక్లెట్లు అందించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు పల్లె వెలుగు. ......శిశు గృహ కేంద్రంలో ఉన్న పిల్లలను స్వంత పిల్లల్లా ప్రేమతో చూసుకోవాలని, కుటుంబ వాతావరణంలో పెంచాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు.. మంగళవారం స్థానిక సి క్యాంప్ లో ఉన్న శిశు గ ృహ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు..ఈ సందఠరేగా కలెక్టర్ శిశు గ ృహ లో ఉన్న సదుపాయాలు, పరిసరాలను పరిశీలించారు...శిశు గ ృహ అంతా కలియ తిరిగారు..లివింగ్ రూమ్,ఫీడింగ్ రూమ్,వంట గది, టాయిలెట్ లు, కంప్యూటర్ గది, ఆఫీస్ రూమ్ అన్నీ పరిశీలించారు..శిశు గ ృహ లో ఉన్న పిల్లలతో వారికి డైరీ మిల్క్ చాక్లెట్లు అందించారు.ప్రస్తుతం ఎంతమంది చిన్నారులు శిశు గ ృహ లో ఉన్నారు, ప్రతి రోజు పిల్లలను డాక్టర్ పరీక్షిస్తున్నారా? వారికి పాలు ,ఇతర సంరక్షణ ఎలా చేస్తున్నారని కలెక్టర్ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు... శిశు కేంద్రం ప్రారంభం అయినప్పటినుండి ఎంతమంది పిల్లలు ఉన్నారు, ఇప్పటివరకు ఎంతమందిని దత్తత ఇచ్చారు, పిల్లలను చూసుకోవడానికి రాత్రి సమయంలో ఎవరు ఉంటారు అని కలెక్టర్ శిశు కేంద్ర ఇంచార్జి మేనేజర్ ని అడిగి తెలుసుకున్నారు.. శిశు గ ృహ కేంద్రం ఇంచార్జి మేనేజర్ మెహతాజ్ బేగం స్పందిస్తూ శిశు గ ృహ కేంద్రం 2006 సంవత్సరంలో ప్రారంభం అయిందని, 2006 సంవత్సరం నుండి ఇప్పటివరకు 132 మందిని దత్తత ఇవ్వడం జరిగిందని, అందులో ఇతర దేశాలకు 17 మందిని దత్తత ఇవ్వడం జరిగిందన్నారు.... ఇప్పుడు ప్రస్తుతం ఇద్దరు అమ్మాయిలు,ఒక అబ్బాయి ఉన్నారని తెలిపారు.. ఒక అమ్మాయి మాట్లాడడానికి ఇబ్బందిగా ఉందని అధికారులు తెలుపగా స్పీచ్ థెరపీ చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. డాక్టర్ వారానికి ఒక సారి వస్తారని, పిల్లలకు ఆరోగ్యం బాగోలేకుంటే క్రమం తప్పకుండా వస్తారని తెలిపారు.కలెక్టర్ శిశు గ ృహ కేంద్రంలోని లివింగ్ రూమ్ ను, కిచెన్ ను, బాత్రూమ్ లను పరిశీలిస్తూ శిశు గ ృహ సేవలు భేష్ గా ఉన్నాయని కలెక్టర్ సంత ృప్తి వ్యక్తం చేశారు... పిల్లల విషయంలో ఎలాంటి తప్పు జరగకుండా చూసుకోవాలని కలెక్టర్ సంబంధిత సిబ్బందిని ఆదేశించారు..శిశు గ ృహ పిల్లలను స్వంత పిల్లల్లా ప్రేమతో చూసుకోవాలని పిల్లల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు .శిశు గ ృహ కేంద్రంలో ప్రస్తుతం ఉన్న పిల్లలను



దత్తత ఇవ్వడానికి ఆన్లైన్ పోర్టల్ లో వారి డేటా ను ఎంట్రీ చేశారా అని కలెక్టర్ సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.. దత్తత ఇచ్చిన తరువాత పిల్లలు ఏ విధంగా ఉన్నారు అని ఫాలో అప్ చేస్తున్నారా?? అని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.. శిశు గ ృహ కేంద్రంలో డ్రైనేజ్ సమస్య, ఫ్లోరింగ్ బాగోలేదని, భవనానికి పెయింటింగ్, భవన మరమ్మతులు చేయించాలని అధికారులు కలెక్టర్ ద ృష్టికి తెచ్చారు.. అందుకు సంబంధించిన ఎస్టిమేట్లు ఆర్ అండ్ బి ఎస్ఈ తో ఎస్టిమేట్ చేయించి పంపాలని కలెక్టర్ ఐసిడిఎస్ పిడి ను ఆదేశించారు.. ఇంతకి మించిన మెరుగైన భవనం ఏ, బి, సి క్యాంప్ క్వార్టర్ లలో ఉంటే చూడాలని, వాటిని కేటాయించే విధంగా కూడా చర్యలు తీసుకుంటామన్నారు. సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి నిర్మల, జిల్లా బాలల సంరక్షణ అధికారి శారద, శిశు గ ృహ కేంద్రం ఇంచార్జి మేనేజర్ మెహతాజ్ బేగం, తదితరులు పాల్గొన్నారు..

# ఫ్లోరోసిస్ వ్యాధి స్క్రీనింగ్ పరీక్షల కోరకు ఫ్లోరోసిస్ వ్యాధిపై ఆరోగ్య సిబ్బంది కి శిక్షణ కార్యక్రమం



పల్లె వెలుగు. గడివేముల నంద్యాల జిల్లా గడివేముల మండలం పెసరవాయి గ్రామం మరియు కర్నూలు జిల్లా ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ డాక్టర్ జి సుధాకర్ అద్వర్యం లో ఫ్లోరోసిస్ వ్యాధిస్క్రీనింగ్ పరీక్షల కోరకు ఫ్లోరోసిస్ వ్యాధిపై కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ షేక్ అలీ బాషా , బహుళ ప్రయోజన ఆరోగ్య సహాయకురాలు దేవ కుమారి మరియు ఆశా లకు శిక్షణ కార్యక్రమం పెసరవాయి గ్రామం సచివాలయం లో నిర్వహించడం జరిగింది. దీనిలో బాగం గా ఫ్లోరోసిస్ అనే వ్యాధి రెండు రకాలుగా ఉంటుందని తెలిపారు. వీటిలో మొదటిది దంతాలకు సంబంధించినది. ఫ్లోరోసిస్ వ్యాధి వల్ల పళ్లమీద అడ్డంగా పసుపు రంగు గీతలు ఏర్పడటం జరుగుతుంది, అంతే కాకండా చాక్ పీస్ రంగు లోకి మరడం లోకి మరడం, గుంటలు గుంటలు ఏర్పడటం, బ్లాక్ లేదా బ్రౌన్ కలర్ లో మచ్చలు ఏర్పడటం,చిగురులు నల్లగా అయిపోవటం, చివరగా పిప్పిపళ్ళు గా మారిపోవటం జరుగుతుంది. దీని వలన తలనొప్పి రావడం, ఈతరులతో కలవకపోవటం, పిప్పి పళ్లు ఉన్నవాళ్ళు సరైనా పౌష్టికాహారం తీసుకోలేరు. పోషకాహార లేమి తో చాల వ్యాధులకు గురవుతారు.ఈ కారణాల వల్ల పాఠశాల కి వెళ్ళేవారి సంఖ్య తగ్గుతుంది. దీని వలన నిరక్షరాస్యత రేటు పెరిగి జాతీయ ఆర్థికాభివ ృద్ధి మీద దెబ్బపడుతుంది అని ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ తేలిపారు. రెండావది ఎముకలకు సాంబదించిన ఫ్లోరోసిస్. ఇది శరీరం లోని కీళ్ళు నీ దెబ్బ తీస్తుంది. ముఖ్యమైన మెడ, వెన్నెముక, చేతులు భాగాలు గట్టిగ మారి కదలికలను కోల్పోతాయి. అంతే కాకండా దొడ్డి కాళ్లు రావడం జరుగుతుంది. ఈ వ్యాధిని నివరించాలి అంటే మినరల్ వాటర్ ను తాగడం, కాల్షియం, విటమిన్ సి , ఇ, జింక్ ఉన్న ఫుడ్స్ ని తినాలి అని జిల్లా ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ డాక్టర్ జి.సుధాకర్ తెలిపారు.

# గ్రామాల్లో పారిశుద్ధ్యం చర్యలు ముమ్మరంగా చేపట్టండి

**-సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోండి**


**-పిఆర్ వన్ యాప్ లో సరైన వివరాలు నమోదు చేయండి**

**-స్వచ్ఛంద-స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపట్టండి**

**-యోగాంధ్ర కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలి**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల ప్రతినిధి. మే 27 .పల్లె వెలుగు. ):గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టి జిల్లాను పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్యం, ఐహెచ్చెచ్ఎల్, సోక్ పిట్స్, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్, చెత్త సంపద తయారీ కేంద్రాలు తదితర అంశాలపై డిఆర్ఈఓ, డిఈఈ, ఎఈ, డిప్యూటీ ఎంపిడిఓలు, ఈఓఆర్డిలు, ఎంఆర్సిలతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, ఇంచార్జి డిపిఓ శివారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, డ్వామా పిడి వెంకటసుబ్బయ్య, డిపిఆర్సి మంజులవాణి తదితరులు పాల్గొన్నారు.ఈ సందఠరేగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఎక్కడపడితే చెత్తాచెదారం పేరుకుపోయిందని పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టి జిల్లాను పరిశుభ్రంగా ఉండేలా మనసు పెట్టి పనిచేయాలని ఆదేశించారు. జిల్లాలో 24 పర్యాటక కేంద్రాలున్నాయని వాటి పరిసర ప్రాంతాల్లో చెత్తాచెదారం ఉండకుండా పరిశుభ్రత చర్యలు తప్పనిసరిగా ఉండేలా చూడాలన్నారు. ట్యాంకులపైన, ఖాళీ స్థలాల్లో చెత్త వేయకుండా ఎంపిడిఓలు, ఈఓఆర్డిలు ఒక చిన్న పిట్ ను తవ్వించి చెత్తంతా ఒకచోట చేర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి గ్రామాల్లో ట్యాంకులను పరిశుభ్రం చేసి తదుపరి పరిశుభ్రం చేయాల్సిన తేదీని కూడా ట్యాంకుపై వ్రాయాలని సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా ట్యాంకు క్లీనింగ్ రిజిస్టరు కూడా నిర్వహించి చుట్టుపక్కల ఉన్న ప్రజలచే సంతకాలు చేయించాలన్నారు. నీటిని ఎప్పటికపుడు క్లోరినేషన్ చేయాలని జిల్లాలో 20 నుండి 120 కిఎల్ సామర్థ్యం ఉన్న ట్యాంకులు ఉన్నాయని, అవసరాన్ని బట్టి నీటిలో ఎంతమేరకు బ్లీచింగ్ పౌడర్ కలపాలన్నది కూడా అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో నీటి పరీక్ష కిట్లు తప్పనిసరిగా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. నీటి ప్రవాహం చుట్టూ చెత్తచెదారం ఉండకుండా చూడాలన్నారు. వర్షాకాలంలో డయేరియాను నివారించడానికి గాను ఇన్లైన్ క్లోరినేషన్ తప్పనిసరిగా అందించాలన్నారు. ఒక్కసారి విరోచనాలు అయినా కూడా దగ్గరలోని పిహెచ్సి/సిహెచ్సి చేర్పించి చికిత్స అందించాలన్నారు. వర్షాకాలం ఆరంభమైనందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముమ్మర చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో వ్యక్తిగత మరుగుదొడ్లు 1971 మంజూరు చేసామని అందులో ఇంకా 930 పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఈఓఆర్డిలు, ఎంఆర్సిలను కలెక్టర్ ఆదేశించారు. సోక్ పిట్స్ కు సంబంధించి పెండింగ్ ఉన్న నిర్మాణాలను పూర్తి చేయాలని చాగలమర్రి, మిడ్తూరు మండలాల్లో ఎక్కువగా అనుమతలు ఇవ్వడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ కు సంబంధించి కొత్తగా బిసి వసతి గ ృహాలకు 27, సాంఘిక సంక్షేమ వసతి గ ృహాలకు 28, ఇతర పర్యాటక ప్రాంతాల్లో 8 మంజూరు చేయడం జరిగిందని వాటిని నాణ్యతతో నిర్మించాలన్నారు. వ్యక్తిగత సోక్ పిట్స్ కు సంబంధించి 5,777 కేటాయించడం జరిగిందని అందులో 2,223 నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని పెండింగ్ ఉన్న వాటిని కూడా వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. వాటర్ క్వాలిటీ రిజెక్టేడ్ రికార్డ్స్ కు సంబంధించి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, ఎంఎల్హెచ్పి లాగిన్ లో వచ్చిన వివరాలను సమన్వయం చేసుకుంటూ ఎప్పటికప్పుడు పూర్తి చేసేలా చూడాలన్నారు. అదే విధంగా ఈఓఆర్డిలు ఒక గ్రామాన్ని తనిఖీ చేసి మరుసటి సమావేశం నాటికి పిఆర్ వన్ యాప్ లో వివరాలను నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంటింటి చెత్త సేకరణపై మార్చి, ఏప్రిల్ మాసంలో సిఎం కార్యాలయం నుండి వచ్చిన నివేదిక ఆధారంగా కొత్తపల్లి, బనగానపల్లె, ప్యాపిలి, మిడ్తూరు తక్కువ శాతం సేకరిస్తున్నాయని మరుసటి సమావేశం నాటికి పురోగతి లేకపోతే చర్యలు తప్పవని కలెక్టర్ ఈఓఆర్డిలను హెచ్చరించారు. క్లాప్ మిత్రాలు తెస్తున్న తడి, పొడి చెత్త వివరాలను సక్రమంగా నమోదు చేయాలన్నారు. చెత్త సంపద తయారీ కేంద్రాలకు సంబంధించి ఇప్పటి వరకు 68 స్థలాలు గుర్తించాలని సదరు విషయాన్ని తహాశీల్దార్ ద ృష్టికి తీసుకెళ్లాలన్నారు. పత్రికల్లో వచ్చే ప్రతికూల అంశాలపై అధికారులు సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారం




చేసే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. స్వరా?ంధ్ర-స్వఛతేంధ్రకు సంబంధించి జిల్లాలో ఇప్పటివరకు ప్రతి నెల నిర్వహించిన కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు సేకరించి ప్రతి సచివాలయం, మండల కార్యాలయాలలో గోడకు థీమ్ ల ప్రకారం ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని ఈఓఆర్డీలను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా జూన్ నెలలో నీరు-మీరు అనే కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ శాఖ ఆధ్వర్యంలో పల్లె పుష్కరిణి అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అందుకు స్థానికంగా ఉన్న ట్యాంకులను పరిశుభ్రం చేయడంతో పాటు చెరువుగట్లను బలోపేతం చేసి పెద్ద ఎత్తున మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలన్నారు. యోగాంధ్రాకు సంబంధించి జూన్ 16వ తేదీన ప్రభుత్వ ఉద్యోగులు అందరూ కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలన్నారు. అందుకు అవసరమైన శిక్షణను ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఉద్యోగులందరూ తప్పనిసరిగా యోగాంధ్ర యాప్ లో రిజిస్టర్ కావాలని కలెక్టర్ ఈఓఆర్డిలను ఆదేశించారు.అనంతరం పిఆర్ వన్ యాప్ ను ఓపెన్ చేసి అందులో ఈఓఆర్డిలు నమోదు చేయాల్సిన అంశాలపై కలెక్టర్ పరిశీలించారు.



# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని పలు రకాల వైద్య పరికరాల కొనుగోలు పర్చేస్ కమిటీ సమావేశం.

## ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు,



కర్నూలు పల్లె వెలుగు. . .కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మంగళవారం సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో పర్చేస్ కమిటీ లో పలు ముఖ్యమైన వైద్య పరికరాలు కొనుగోలుకు సంబంధించి కార్యాచరణ రూపొందించినారు అందులో భాగంగా ముఖ్యంగా కొనుగోలు చేసే వైద్య పరికరాలు

1. హారిజంటల్ ఆటో క్లియర్ 2. ఎయిర్ కంప్రెసర్ 3.%ూవీజ%లో ఆక్సిజన్ పానెల్ 4.రెండు హీమోడయాలసిస్ మిషిన్లు కొనుగోలు చేయడానికి కమిటీ ఆమోదించినట్లు తెలియజేశారు.

**కమిటీ సభ్యులు: -**

1.డాక్టర్ పి. హరి చరణ్, జనరల్ సర్జరీ ప్రొఫెసర్ మరియు 2.డా.కె.శ్రీనివాసులు ఆర్థోపెడిక్ ప్రొఫెసర్ మరియు 3 .శ్రీనివాసులు, ఎండోక్రినాలజీ ప్రొఫెసర్ మరియు 4.ఐతీ.+%.విశాల, అనస్థీషియా ప్రొఫెసర్ మరియు 5.డాక్టర్ ఎ. శ్రీ లక్ష్మి, గైనిక్ )ప్రొఫెసర్ మరియు 6.డాక్టర్ ఎస్. లక్ష్మీ బాయి, మెడిసిన్ ప్రొఫెసర్ 7.డాక్టర్ బి. వెంకటేశ్వరరావు, ఆసుపత్రికి వచ్చే పేషంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఇవి ఎంతగానో తోడ్పడతాయని అన్నారు.

# అంబేద్కర్ పోరాటంలో రమాబాయి కృషి మరువలేనిది



కర్నూలు పల్లె వెలుగు. బాబా సాహెబ్ అంబేద్కర్ జీవితంలో కానీ ఆయన చేసిన పోరాటంలో కానీ రమాబాయి అంబేద్కర్ క ృషి మరువలేనిదని యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి అన్నారు. స్థానిక మహిళా ఐక్యవేదిక ప్రధాన కార్యాలయంలో రమాబాయి అంబేద్కర్ 90వ వర్ధంతి సందఠరేగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందఠరేగా రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి మరియు పట్నం రాజేశ్వరి లు మాట్లాడుతూ రమాబాయి అంబేద్కర్ తన త్యాగాల పునాదుల మీద బాబా సాహెబ్ అంబేద్కర్ ని ఒక మేరు పర్వతంగా నిలబెట్టిందని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక్కో మెట్టు వెనుక రమాబాయి పంటి బిగువున బిగపట్టిన బాధ తాలూకు గాయాలు ఎన్నో ఉన్నాయని వారు అన్నారు. అంబేద్కర్ కి ఎల్లవేళల తోడు ఉంటూ ఎన్నో కష్టాలను అనుభవిస్తూ జీవితం సాగించడం అంటే రమాబాయి ఆత్మస్థైర్యం మనకు అర్థం అవుతుందని వారు తెలిపారు. బాబాసాహెబ్ అంబెద్కర్ ఉన్నత చదువులకోసం లండన్ వెళ్ళినప్పుడు ఎన్నో కష్టాలను అనుభవించి కుటుంబ బాధ్యతలును రమాబాయి ఒక్కరే నేరవేర్చుకుంటూ తన పిల్లలు ఆకలితో, అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయిన సందఠరేలో కూడా ఆమె అంబెద్కర్ కి ఎంతో మనోధైర్యాన్ని ఇచ్చి ముందుకు నడిపించిన గొప్ప మహిళ అని వారు అన్నారు. అంబేద్కర్ మనకు ఎంత చేశారో అంతే అంబేద్కర్ కి రమాబాయి చేశారన్నది జగమెరిగిన వాస్తవమని వారు అన్నారు. రమాబాయి త్యాగాల నిలువెత్తు రూపము బాబా సాహెబ్ అంబేద్కర్ అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు పాలెం రాధ పాల్గొన్నారు.

# జిల్లాలో ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ సమర్థవంతంగా అమలు చేయాలి



## జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా

కర్నూలు, పల్లె వెలుగు. .....జిల్లాలో గిరిజనుల అభివ ృద్ధికి ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పేర్కొన్నారు..మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కానారేన్స్ హాల్ లో జిల్లాలో ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ అమలుపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు..ఈ సందఠరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 500 లేదా అంతకంటే ఎక్కువ జనాభా కలిగిన, కనీసం 50% గిరిజన నివాసితులు కలిగిన జిల్లాల్లోని గ్రామాలలో ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.. ఈ పథకం కింద ఎంపిక చేసిన గ్రామాల్లో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలను అభివ ృద్ధి చేయడం, సామాజిక-ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడం జరుగుతుందని తెలిపారు. కర్నూలు జిల్లా లో 07 గ్రామాలను ఈ పథకం కింద ఎంపిక చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. మంత్రాలయం మండలం లోని పరమాన్ దొడ్డి, నెరణికి, హొళగుంద మండలం లోని హొళగుంద, కోగిలతోట, మద్దికెర మండలం లోని పెరవలి, మద్దికెర (తూర్పు), హంపా గ్రామాల్లో ఈ పథకం అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ గ్రామాల్లో పక్కా గ ృహాలు, రోడ్లు, జల జీవన



మిషన్ ద్వారా నీటి సరఫరా, మొబైల్ మెడికల్ యూనిట్లు, ఆయుష్మాన్ కార్డులు, అంగన్వాడీ సెంటర్లు ఏర్పాటు, %్రూ+% కనెక్షన్లు, వ్యవసాయ.విద్యుదీకరణ, హాస్టళ్ల ఏర్పాటు, ఆయుష్ శాఖ ద్వారా పోషణ వాటికలు, నైపుణ్య అభివ ృద్ధి, నూతన వ్యవసాయ విధానాలకు ప్రోత్సాహం, పశు సంవర్ధక కార్యక్రమాలు, మత్స్య సంపద అభివ ృద్ధి, ఇంటర్నెట్ సేవలు తదితర అభివ ృద్ధి పథకాలను అమలు చేయాలని కలెక్టర్ ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు.. జూన్ 15 నుంచి ఈ పథకాన్ని అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని, 17 శాఖల ద్వారా ఈ అభివ ృద్ధి కార్యక్రమాలు అన్నీ పూర్తి స్థాయిలో అమలు కావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఈ గ్రామాలలో జరిగే అభివ ృద్ధి పనులపై క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి తులసిదేవి జెడ్పి సీఈవో నాసారరెడ్డి హౌసింగ్ పీడీ చిరంజీవి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి డిఇఓ శామ్యూల్ పాల్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ నాగేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ ఈ మహేశ్వర రెడ్డి, డ్వా మా పీడీ వెంకటరమణయ్య, ఎల్ డి ఎం రామచంద్రరావు, డిఎంహెచ్వో శాంతి కళ, ఐ సి డి ఎస్ పి డి నిర్మల, డిఎస్ ఓ రఘువీర్, డిఎం సివిల్ సప్లైస్ నాగసుధ తదితరులు పాల్గొన్నారు.

# నగర సుందరీకరణను పాడు చేస్తే కఠిన చర్యలు

## నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



కర్నూలు పల్లె వెలుగు. .. నగరంలో కూడళ్లపై, డివైడర్లపై, ప్రభుత్వ ఆస్తులపై పోస్టర్లు, బ్యానర్లు అతికించి నగర సుందరీకరణను పాడు చేస్తే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన కూడళ్లలపై, డివైడర్ల మధ్యలోని స్తంభాలపై, గోడలపై బ్యానర్లు, పోస్టర్లు అతికించడం వల్ల, లక్షలాది ప్రజాధనంతో చేపట్టిన సుందరీకరణను పాడు చేస్తున్నారని పేర్కొన్నారు. కావున రాజకీయ పార్టీలు, మతపరమైన సంస్థలు, ఇతర ప్రైవేటు సంస్థలు నగరపాలక సంస్థకు సహకరించాలని కోరారు. దీనిని ఎవరైనా అతిక్రమించి నగర సుందరీకరణకు ఆటంకం కలిగిస్తే, వారిపై మున్సిపల్ కౌన్సిల్ సి.ఆర్.నెం: 78 ప్రకారం జరిమానా విధించడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. అదేవిధంగా అనుమతి లేకుండా ప్రైవేటు ఆస్థులపై పోస్టర్లు బ్యానర్లు అతికించినా చర్యలు తీసుకుంటామని కమిషనర్ స్పష్టం చేశారు.

# నేటి నుంచి కాశీ విశ్వేశ్వర స్వామి ప్రతిష్ట మహోత్సవ వేడుకలు




**కొత్తపల్లి - పల్లె వెలుగు. :** మండలంలోని పెద్ద గుమ్మడాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన కాశీ విశ్వేశ్వర స్వామి ప్రతిష్ట మహోత్సవ వేడుకలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. కొత్తపల్లి మండలంలోని పెద్ద గుమ్మడాపురం గ్రామంలో గ్రామస్తుల సహకారంతో నూతనంగా నిర్మించిన కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ ప్రతిష్టా కార్యక్రమంలో సుదూర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మూడు రోజులపాటు జరిగే ప్రతిష్ట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మొదటిరోజు బుధవారం ఉదయం 9 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవాచనం, ఋత్విక్ వరుణం, మాత ృకాపూజనం, నాంది పూజ, రక్షా సూత్రధారణం, పంచగవ్య మేళన, ప్రోక్షణ, ప్రాశనం, ప్రధాన కలశ స్థాపన, నవగ్రహ, వాస్తు మండలారాధన, యంత్రాభిషేకం, మహా మంగళహారతి, తీర్థ ప్రసాద, వితరణ పూజా కార్యక్రమాలు నిర్వహించబడును. అలాగే సాయంకాలం 5-30 గంటలకు యాగశాల ప్రవేశం, అంకురార్పణ, గ్రామోత్సవం, అగ్ని ప్రతిష్టాపన, దీక్ష హోమ, షాడోశోఫచాపచార పూజ, జలాధివాసం, మంత్రపుష్పం, మంగళ హారతి, తీర్థ ప్రసాదం, ఆశీర్వచనం పలు పూజలు జరుగును. రెండవ రోజు గురువారం ఉదయం 9 గంటలకు ప్రాత:కాల పూజ ఆవాహిత దేవత పూజ, యంత్రాభిషేకం, మూలమంత్ర జపాదులు, హోమాధులు గణపతి, నవగ్రహ, రుద్ర హోమం, దీక్ష హోమం, గ్రామోత్సవం, మహా మంగళహారతి, తీర్థ ప్రసాదం ఆశీర్వచనం జరుగును. సాయంత్రం 5:30 గంటలకు ప్రదోష పూజ, జపహోమాలు, దాన్యాది వాసం, శయాది వాసం, పుష్పాదివాసం, ఆదివాస హోమాలు, స్వస్తి మహా మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాదం పూజలు జరుగును. మూడవ రోజు శుక్రవారం ఉదయ ప్రాత:కాల పూజ, యంత్ర అభిషేకములు, గర్త పూజ, విగ్రహ అభిషేకములు, ప్రతిష్ట హోమం, మూలయంత్ర హోమాలు, ఉదయం 8:16 నిమిషములకు పునర్వస్తు నక్షత్ర యుక్త మిథున లగ్న శుభపుష్కరాంశం యందు యంత్ర మరియు విగ్రహ ప్రతిష్ట వేదమంత్రోచారణ మంగళవాద్య గ్రామ సర్వజన వేదమూర్తుల ఆధ్వర్యంలో జరుగును. ప్రాణ ప్రతిష్ట అలంకార మూర్తి ప్రతిష్ట, కక్షాగ్ని జ్వాల, నేత్రోన్ని లనం,, బలిదానం, పూర?హుతి జరుగును, కాలాశోద్వాసన, మార్జన, వేద నిర్వచనం,తీర్థ ప్రసాద వితరణ జరుగును. కావున భక్తాదులు పాల్గొని ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం విజయవంతం చేయాలని గ్రామ పెద్దలు ఆలయ కమిటీ పిలుపునిచ్చింది.

# పకృతి ఒడిలో ఎన్టీఆర్ చిత్రం

**- చిత్రకారుడు చింతలపల్లె కోటేష్**



**నంద్యాల ప్రతినిధి. మే 27 . పల్లె వెలుగు.):** నంద్యాలకు చెందిన ప్రముఖ చిత్రకారుడు చింతలపల్లె కోటేష్ ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకొని ఏ3 డ్రాయింగ్ చార్ట్ మీద వాటర్ కలర్ పెయింటింగ్స్ తో ప్రక ృతి ఒడిలో అన్న చిత్రాన్ని అదుతంగా వేశారు. ఈ చిత్రాన్ని 3గంటల సమయంలో వేసి ఆ మహనీయునికి చిత్ర నివాళులు అర్పించారు. ఈ చిత్రంలో ఎన్టీఆర్ తేజోమయ రూపాన్ని వరి?స్తూ ప్రక ృతిలో వున్నట్లు వేశారు. ప్రక ృతి అంటే నింగి, నేల, కొండలు, కోనలు, ఉదయించే సూర్యున్ని అన్న కి నుదుటి బొట్టుగా తీర్చి దిద్దారు. ఎగిరే పక్షులు, చెట్లు, నీటిలో చేపలు ఆనందంగా ఎగిసి పడుతున్నట్లు,తాబేలు, బాతులు, కొంగలు, నెమలి, జింకలు, ఏనుగు, తామర పువ్వులు ఇలా ఎన్నో ప్రకృతి సౌందర్యంలో చూపించారు. ఇందులో ఒక ఏనుగు అన్న కి తొండంతో దండం పెడుతున్నట్లు వేశారు. ఈ సందర్భంగా కోటేష్ మాట్లాడుతూ ఈ విశ్వంలో ప్రక ృతి ఎల్లప్పుడూ ఉంటుంది. అలాగే అన్న కూడా కోట్లాది హ ృదయాల్లో ఎల్లప్పుడు వుంటారు. విశ్వం వున్నంతవరకు విశ్వ విఖ్యాత నట సార్వ బౌమున్ని ఎవరు మరచిపోరు. సినిమాల్లో తన నటనతో నవరసాలు పండించిన నటరత్న ఎన్టీఆర్ కారణజన్ములు. సాంఘిక, జానపద, పౌరణిక పాత్రలో ఎన్నో పాత్రలు వేసి మెప్పిచారు. అటు సినీరంగంలో, ఇటు రాజకీయాల్లో నంబర్ ఒన్ స్థానం ఎన్టీఆర్ దే.1982 లో తెలుగుదేశం పార్టీ స్థాపించి కేవలం 9 నెలల లోనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పదవి చేపట్టి పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు పెట్టిన ప్రజల మనిషి ఎన్టీఆర్. తెలుగు వారి గుండెల్లో ఎన్టీఆర్ స్థానం పదిలంగా ఉంటుంది. ఎన్టీఆర్ గారిపై వున్నా అభిమానంతో ఎన్నో చిత్రాలు వినూత్నంగా గతంలో వేసాను. ఈ సారి ఇలా ప్రకృతి ఒడిలో అన్న చిత్రాన్ని వేసాను.



# నెల రోజుల్లో కొత్త అక్రిడిటేషన్లు.



**తక్షణమే ఉన్న కార్డుల గడువు పొడిగింపు కు ఉత్తర్వులు**
**ఏపీయూడబ్ల్యూజే నేతలకు ఐ అండ్ పీఆర్ డైరెక్టర్ హిమాన్షు శుక్లా హామీ**

**విజయవాడ ప్రతినిధి :: మే: 27 (పల్లె వెలుగు.** వచ్చే నెల రోజుల్లో గా అర్హులైన జర్నలిస్టులు అందరికీ కొత్త అక్రిడిటేషన్లు మంజూరు చేస్తామని, ప్రస్తుతం ఉన్న కార్డులు రెన్యువల్ చేస్తామని ఐ అండ్ పి ఆర్ డైరెక్టర్ హిమాన్స్ శుక్లా చెప్పారు. అక్రిడేషన్ల గడువు పొడిగింపు, కొత్త కార్డులు మంజూరు తదితర అంశాలపై మంగళవారం మధ్యాహ్నం సమాచారం శాఖ డైరెక్టర్ హిమాంశు శుక్లా గారిని ఏపీయూడబ్ల్యూజే నాయకులు కలిశారు. ప్రస్తుతం ఉన్న అక్రిడేషన్ ల గడువు ఈ నెలాఖరుతో ముగుస్తున్న నేపథ్యంలో వాటిని తక్షణమే రెన్యువల్ చేయాలని, ఈనెల 30,31 తేదీలు ఆర్టీసీ కి సెలవు దినాలు అయినందున తక్షణమే బస్ పాస్ లు రెన్యువల్ కు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే మరోసారి అక్రిడిటేషన్ పొడిగింపు కు అవకాశం లేకుండా రెగ్యులర్ గా ఇచ్చే కొత్త అక్రిడేషన్ల ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలని డైరెక్టర్ ను కోరారు. దీనిపై స్పందించిన డైరెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ ఈ రోజే అక్రిడిటేషన్ల గడువు పొడిగింపు ఫైలు పంపిస్తామని చెప్పారు. అలాగే జర్నలిస్టులు ఇబ్బంది పడకుండా ఈనెల 30వ తేదీ లోపే బస్ పాస్ లు రెన్యువల్ చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రెండు లేక మూడు నెలల కాలానికి అక్రిడేషన్లను రెన్యువల్ చేస్తామని, అయితే ఈలోపే రెగ్యులర్ అక్రిడేషన్ల ప్రక్రియ కూడా నెల రోజుల్లోగా పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అక్రిడేషన్లపై నియమించిన మంత్రుల కమిటీ కూడా దీనిపైన ఇప్పటికే పలు దఫాలుగా చర్చలు జరిపిందని, త్వరలో నే అక్రిడిటేషన్ కమిటీ జీవో వెలువడుతుందని శుక్లా తెలిపారు.

డైరెక్టర్ ను కలిసిన వారిలో ఏపీయూడబ్ల్యూజే విజయవాడ కమిటీ అధ్యక్షులు చావా రవి, కార్యదర్శి దారం వెంకటేశ్వరరావు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కంచల జయరాజ్, కార్యదర్శి దాసరి నాగరాజు, సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ రమణారెడ్డి, ఐజేయూ సభ్యులు షేక్ బాబు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆర్ రఘు, జి రామారావు, ఎం కోటిరెడ్డి పాల్గొన్నారు.

# హుండీల లెక్కింపు



**(శ్రీశైలం27 పల్లె వెలుగు.)** జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ. 3,74,99,234/-నగదు రాబడిగా లభించింది. కాగా ఆలయ హుండీల రాబడిని భక్తులు గత 28 రోజులలో (29.04.2025 నుండి 26.05.2025 వరకు) సమర్పించడం జరిగింది. అలాగే ఈ హుండీలో 120 గ్రాముల 100 మిల్లీగ్రాముల బంగారు, 4 కేజీల 260 గ్రాముల వెండి లభించాయి. అదేవిధంగా 377 15- ఆస్ట్రేలియా డాలర్లు, 200 44- మలేషియా రింగిట్స్, 1000 హుండీల లెక్కింపులో లభించాయి. యుఎస్ఏ డాలర్లు, 25 సింగపూర్ డాలర్లు, 10 కెనడా డాలర్స్, యుకే పౌండ్సు, 30-ఈరోస్, 21%--% కువైట్ దినార్, 1000- వియత్నాం డాంగ్స్, జపాన్ ఎన్స్, 10-మాల్దీవుల రుఫియాస్ మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, డిప్యూటీ కార్యనిర్వహణాధికారిణి ఆర్.రమణమ్మ, పలు విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు.



# నేషనల్ హైవే ఎన్ హెచ్ 340సి అండర్ బ్రిడ్జి హైట్ పెంచాలి, రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్ నిర్మించాలి.



**నాన్యత లేని, తెలుగు గంగ ఎర్రరాయి మెత్తని కంకర రోడ్డు నిర్మాణం**

**పాములపాడు మే 27 (పల్లె వెలుగు.** పాములపాడులోని, చెలిమిల్ల రస్తాలో నిర్మిస్తున్న కొత్తపల్లి-పాములపాడు మండలాలను కలుపుతున్న నేషనల్ హైవే ఎన్ఎస్ 340 సి అండర్ బ్రిడ్జిని నందికొట్కూరు నియోజవర్గం మాజీ ఎమ్మెల్యే లబ్బి.వెంకటస్వామి, నాయకులు,కార్యకర్తలు, గ్రామాల సర్పంచులు, రెండు మండలాల ప్రజలతో కలిసి సదర్శించారు.
ఈ సందరరేగా నందికొట్కూరు నియోజవర్గ మాజీ ఎమ్మెల్యే లబ్బి.వెంకటస్వామి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పాములపాడు, కొత్తపల్లి మండలాలను కలిపే ఈ నేషనల్ హైవే అండర్ బ్రిడ్జిని హైట్ పెంచాలని, ఇరువైపులా సర్వీస్ రోడ్లు వేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ అండర్ బ్రిడ్జి ద్వారా దాదాపు 50 గ్రామాల ప్రజలు రాకపోకలు కొనసాగిస్తుంటారని, ఆంధ్రప్రదేశ్లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలైన సంగమేశ్వరం, కొలనుభారతి పుణ్యక్షేత్రాలు కొత్తపల్లి మండలంలో ఉన్నాయని, వీటిని సందర్శించడానికి ఉమ్మడి కర్నూలు జిల్లాలోని, ప్రజలే కాక, చాలా రాష్ట్రాల నుండి పర్యటకులు ఈ పుణ్యక్షేత్రాలకు వస్తుంటారన్నారు.
అదేవిధంగా ఈ నేషనల్ హైవే కు నాణ్యతలేని తెలుగు గంగ ఎర్రని మెత్తని రాయి కంకర వేస్తున్నారని అన్నారు.
నాణ్యతలేని పనులు యదేఛగా చేస్తున్న కూడా థర్డ్ పార్టీ ఎంక్వయిరీ లేదన్నారు. ఏ రోడ్లు వేయాలన్నా కూడా ప్రజల అభీష్ట మేరకే, వారి సమస్యలను పరిష్కరించి వేయాలన్నారు.
నేషనల్ హైవే అధికారులు జిల్లా కలెక్టర్లకు తప్పుడు నివేదికలు అందిస్తున్నారు అన్నారు.
కనుక ఈ నేషనల్ హైవే ఎన్ ఎస్ 340 సి నాణ్యతలేని పనులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సిబిఐతో ఎంక్వయిరీ చేయించాలని డిమాండ్ చేశారు. నేను కూడా నేషనల్ హైవే అథారిటీ పై అధికారులకు కంప్లైంట్ ఇస్తానన్నారు.
అనంతరం నాయకులు, కార్యకర్తలు,సర్పంచులు, రెండు మండలాల ప్రజలతో కలిసి లిమాజీ ఎమ్మెల్యే లబ్బి. వెంకటస్వామి తహసిల్దార్ జి. సుభద్రమ్మకు అండర్ బ్రిడ్జి హైట్ పెంచాలని, ఇరువైపులా సర్వీస్ రోడ్లు వేయాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లబ్బి.వెంకటస్వామి వెంట రాజకీయాలకతీతంగా చెలిమిళ్ల గ్రామ సర్పంచ్ కె.చంద్రారెడ్డి, లింగాల గ్రామ సర్పంచ్ మల్లేశ్వర్ రెడ్డి, టిఎన్ఆర్.నాగరాజు,సయ్యద్.మా భాష,



పి.అంబయ్య,శెట్టి.శివలింగం, డి.స్వామన్న, టి.వెంకటేశ్వరరావు, కోట్ల.నాగేశ్వర్ రెడ్డి, కొక్కేరంచ విషు?వర్ధన్ రెడ్డి, రెండు మండలాల రైతులు మరియు రెండు మండలాల ప్రజలు లచ్చుల గౌడు, బాలరాజు, చంద్రబాబు, జనార్ధన్, కే.వెంకటేశ్వర్లు, ముర్తుజా, పి.బాలరాజు, ఎస్.చిన్న పుల్లయ్య, యేసు, మహమ్మద్ ఘని, పి. వెంకటస్వామి, ఎం.జిలాన్, ఎస్.ఇరాన్, జూటూరు శ్రీనివాసాచారి ఎస్.చక్రపాణి, డి.వెంకటేశ్వర్లు, విషు?, పి.రఘుస్వామి రెడ్డి, ఎస్. వెంకటేశ్వర్లు, కే.బుషణం, ఎం.రాజు, ఎస్.కె.అలీ బాబు, కే సురేష్ ఎం బాలక ృష? కే.దావీదు, ఎం.గోపాల్, ఎస్.మద్దిలేటి, జే.రాము యాదవ్, జి.సుధాకర్, ఎస్. నాగయ్య, బి.మనోహర్, వి.ఆదిక ృష?, ఎస్.మనోహర్, జి.శ్రీనివాసులు, తదితర నాయకులు, కార్యకర్తలు , రెండు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలి.

**రైతులకు కల్తీలేని విత్తనాలను అందించాలి - ఏపి రైతుసంఘం**





**బేతంచెర్ల మే 27( పల్లె వెలుగు. ).** ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల బేతంచెర్ల మండలంలోని మెట్టప్రాంత పొలాలలో కంది,పత్తి,ఆముదము, మొక్క జొన్న,సజ్జమొదలగు పంటలసాగుకు రైతులు సమాయత్తం అయ్యారు రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ అధికారులు మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలని రైతు సంఘం మండల కమిటి కార్యదర్శి పి.రామ మోహన్ అధ్యక్షతన మంగళవారం ఆర్ఎస్ రంగాపురంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ఉపాధ్యక్షుడు వి.సుబ్బరాయుడు మండల గౌరవ అధ్యక్షులు ఎన్. కిష్టన్న హాజరయ్యారు,వీరు మాట్లాడుతూ మండలంలో ముందస్తు వర్షాలు కురవడం వల్ల రైతులు తమ పొలాల్లో ఖరీఫ్ సీజన్ పంటలు వేసుకోవడానికి సిద్ధమయ్యారని అన్నారు.హుసేనాపురం తవిసికొండ మరి కొన్ని గ్రామాలలో కంది విత్తనాలు వేశారు,మండలం లోని మెట్టప్రాంతంలో కంది, పత్తి, ఆముదము, సజ్జ, మొక్కజొన్న, మొదలగు పంటలు సాగుకు అనుకూలంగా ఉంటుందని అన్నారు. కనుక ప్రభుత్వం వెంటనే రైతులకు నాణ్యమైన విత్తనాలను రైతు సేవ కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని కోరారు, అలాగే ఈ సీజన్లో పశు వులకు నోటిపండ్లు, గొంతువాపు, గాలి కుంట్లు వచ్చే అవకాశం ఉన్నదన్నారు.గ్రామాలలో పశు వైద్యశాలలలో పశువులకు సంబంధిత రోగాలకు మందులు అందుబాటులో ఉంచాలని వారు కోరారు. అదేవిధంగా మండలంలోని ప్రైవేట్ విత్తన దుకాణాలలో, నాణ్యమైన విత్తనాలు అందివ్వాలని, ప్రభుత్వంచే గుర్తిచ బడిన నాణ్యమైన విత్తనాలు అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు ఎలాంటి కల్తీ విత్తనాలు అమ్ముకోవడానికి అవకాశం ఇవ్వకుండా దుకాణాలలో తనిఖీలు నిర్వహించాలని కోరారు. అనంతరం బేతంచెర్ల మండలం హుసేనాపురంగ్రామం లో రైతుసంఘం గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా బి.వెంకటేశ్వర రెడ్డి కార్యదర్శిగా కె. రామచంద్రుడు,ఉపాధ్యక్షులుగా చంద్రారెడ్డి, సహాయ కార్యదర్శిగా క ృషా?రెడ్డి, కమిటీ సభ్యులుగా నారాయణ, నాగన్న, స్వామి రెడ్డి, బోయిని సుబ్బరాయుడు, లక్ష్మన్నలను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వి. సుబ్బరాయుడు, పి.రామ మోహన్,మధు శేఖర్,ఎన్ కిష్టన్న, మధు సూధన్ లు పాల్గొన్నారు.




# 21వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రుద్రవరం మండలంలో యోగా శిక్షణా కార్యక్రమం



**రుద్రవరం ప్రతినిధి మే 27 పల్లె వెలుగు.** 21వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందరరేగా మంగళవారం ఉదయం 9:00 గంటలకు రుద్రవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక యోగా శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ శిక్షణా కార్యక్రమానికి మాస్టర్ ట్రైనర్గా నీరజ, అసిస్టెంట్ ట్రైనర్గా కాశిరెడ్డి నియమించబడి, పాల్గొన్నవారికి వివిధ యోగా ఆసనాలు, శ్వాస సాధనలు వంటి అంశాలపై శిక్షణను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాగ్యలక్ష్మి, వారి కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది, ఎంఎల్ హెచ్పి లు, ఏఎన్ఎంలు తదితర శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. ఈ సందరరేగా డైరెక్టర్ జి ఎస్ డబ్ల్యూ ఎస్ మరియు ఆయుష్ డైరెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వీడియో కానారేన్స్ ద్వారా యోగా రిజిస్ట్రేషన్ విధానంపై స్పష్టమైన సూచనలు, మార్గదర్శకాలను అందించారు. సంబంధిత అన్ని శాఖల అధికారులు ఈ వీడియో కానారేన్స్కు హాజరయ్యారు.



# 29న శిఖర్ ఖానాలో

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ...

**నారాయణఖేడ్ మే/27/ పల్లె వెలుగు.** నాగల్ గిద్ద మండల పరిధిలోని శిఖరా?న గ్రామంలో ఈనెల 29న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు మంగళవారం తెలిపారు అనంతరం నాగలగిద్ద మండల కేంద్రంలో విగ్రహావిష్కారణకు సంబంధించిన కర్ర పత్రాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గణపతి అంబేద్కర్ సంఘం నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు



# యోగాంధ్ర కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలి.




## జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య.

**కర్నూలు పల్లె వెలుగు**...యోగాంధ్ర కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్ కు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ లోని కానూరేన్స్ హాలులో యోగాంధ్ర- 2025,యోగ సాధన మరియు అవగాహన మాసోత్సవం సందరరేగా యోగ కార్యక్రమాల ప్రచారం గురించి సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్ తో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ యోగ అవగాహన కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్ కి సూచించారు. జూన్ 21 వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించుకొనుటకు మన జిల్లాలో యోగ %ఝుఎజుఝఅస్త్రఅ% నిర్వహించుకుంటున్నామని, ఈ యోగా క్యాంపెయిన్ నెలరోజుల పాటు నిర్వహించుకోవడం జరుగుతుందని, దీని ముఖ్య ఉద్దేశం ఏమిటంటే యోగాపై ప్రజలకు అవగాహన కల్పించడం, సమాజంలో కొంతమంది మాత్రమే యోగ పై అవగాహన ఉందని, గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు కూడా అవగాహన కల్పించడం అవసరమన్నారు. యోగా అనేది రాష్ట్రవ్యాప్తంగా మారుమూల ప్రాంతాల గ్రామాల ప్రజలకు కూడా వ్యాప్తి చెందాలని, అందరూ యోగా ను నేర్చుకొని వారి జీవితంలో ఒక భాగం చేసుకోవడం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఇందు కొరకే యోగా గురువుల చేత దాదాపు 300 మంది మాస్టర్ ట్రైనర్స్ కు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. వీరు మండల స్థాయి లోని ట్రైనర్స్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, మన జిల్లాలో దాదాపుగా 6800 మందికి ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని వీరు దాదాపు 10 లక్షల మంది జనరల్ పబ్లిక్ కి శిక్షణ ఇస్తారన్నారు, అంటే మన జిల్లాలో 10 లక్షల మంది యోగా నేర్చుకుని, యోగా చేసుకునే విధంగా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్ ద్వారా యోగ పై ప్రజలకు విస్తృత ప్రచారం భవించాలని జాయింట్ కలెక్టర్ అన్నారు.డాక్టర్ ఆంజనేయులు, డాక్టర్ కె వి ఆర్ ప్రసాద్, సైకాలజిస్ట్ జ్యోతిర్మయిలు కార్యక్రమానికి హాజరైన




సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్ కు యోగా గురించి అవగాహన కల్పించారు.. కార్యక్రమంలో జిల్లా టూరిజం అధికారి విజయ, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్, మెప్మా పీడీ నాగ శివ లీల, జిల్లా రెసిడెన్షియల్స్ స్కూల్స్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీదేవి,సోషల్ మీడియా ఇన్ఫ్లూస్సర్స్ రాజు, రంగస్వామి, రామాంజనేయులు, ఎస్ హర్షిత, తదితరులు పాల్గొన్నారు.

# యోగా శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

## - ఎంపీడీవో మేరీ

**కొత్తపల్లి-పల్లె వెలుగు** యోగ శిక్షణ తరగతులను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో మేరీ మంగళవారం ప్రకటనలో తెలిపారు. 28 తేదీ నుండి 31 వ తేదీ వరకు మండల కేంద్రంలోని వెన్నెల గార్డెన్స్ నందు యోగ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ఆయా సచివాలయాల నుంచి 200 మందిని ట్రైనర్లుగా ఎంపిక చేశామన్నారు. వీరికి ముందుగా జిల్లాస్థాయిలో శిక్షణ పొందిన ఆయుష్ డాక్టర్, మరో ఇద్దరు ట్రైలర్లు నాలుగు రోజులపాటు శిక్షణ ఇస్తారన్నారు. ఈ శిక్షణ పొందిన 200 మంది సచివాలయాల వారిగా జూన్ నెల 2 వ తేదీ నుండి 7 వ తేది వరకు గ్రామ సచివాలయాలలో రిజిస్టర్ చేసుకున్న వారికి యోగా శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# మహానాడుకు బయలుదేరి వెళ్లిన టిడిపి నాయకులు



**పాములపాడు మే 27 (పల్లె వెలుగు-:** కడప జిల్లాలో తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమానికి నందికొట్కూరు నియోజకవర్గం నుండి మాంద్ర శివానంద రెడ్డి గఎంఎల్ఏ జయసూర్య ఆధ్వర్యంలో కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి పాములపాడు మండలం నుంచి మండల మాజీ ఎంపీపీ బండ్లమూరి వేంకటేశ్వర రావు క్లస్టర్ ఇన్చార్జి 11 చంద్రశేఖర్ యూనిట్ ఇన్చార్జి 44ఆది రెడ్డి రాయపాటి గోవిందు ఐటిడిపి గట్టు లింగేశ్వర్ గౌడ్ నారాయణ గౌడ్ బూత్ ఇన్చార్జి గోపాల్ రెడ్డి కార్యక్రమానికి బయల్దేరి వెళ్లారు

# ఆధార్ కార్డుతో పనిలేదు...త్వరలోనే ఆధార్ క్యూఆర్ కోడ్ సిస్టం ప్రవేశపెట్టనున్న కేంద్రం..

**నంద్యాల రూరల్, మే 27 పల్లె వెలుగు):** ఈ మధ్యకాలంలో ప్రతి ఒక్క చిన్న పనికి ఆధార్ కార్డును ప్రూఫ్ గా చూపించడం అనేది తప్పనిసరి అయిపోతోంది. హెూటల్లో రూమ్ బుక్ చేసుకోవడం దగ్గర నుంచి బ్యాంకులో అకౌంట్ ఓపెన్ చేసుకునే వరకు ఆధార్ కార్డు అనేది తప్పనిసరి అయిపోయింది. ఇక సిమ్ కార్డులతో పాటు ఇతర అన్ని పనులకు ఆధార్ అనేది తప్పని సరి అయిపోయింది. ఆధార్ కార్డు ఎక్కడపడితే అక్కడ వాడితే ప్రమాదంలో పడే అవకాశం ఉంది. ఎందుకంటే ఆధార్ అనేది మీ పూర్తి వివరాలను వారికి తెలియజేయడమే అని అర్థం ఇందులో బయోమెట్రిక్స్ కూడా ఉంటాయి. వీటిని సంఘవిద్రోహక శక్తులు దుర్వినియోగం చేసే అవకాశం ఉంటుంది కనుక, ఈ సమస్య నుంచి బయటపడేందుకు కేంద్ర ప్రభుత్వం సరికొత్త ప్లాన్ ప్రారంభించింది. ఇక నుండి ఫిజికల్ ఆధార్ కార్డు తో పని లేకుండా కేంద్ర ప్రభుత్వం ఒక కొత్త ప్లాన్ సిద్ధం చేసింది. ఎక్కడైనా సరే ఇక్కడి నుండి ఫిజికల్ ఆధార్ కార్డు తో పని లేకుండా చేయనుంది. అంతేకాదు జిరాక్స్ కాపీతో కూడా పని లేదన్నమాట. ఎందుకంటే ప్రభుత్వం కొత్తగా ఆధార్ యాప్ ను కేంద్రం తీసుకురాబోతుంది. ఇది ఎలా పని చేస్తుందంటే, ఉదాహరణకు మనం షాపుల్లో ఎలాగైతే క్యూఆర్ కోడ్ వాడుతుంటామో అలాగే ఉంటుంది. యూపిఐ యాప్స్ ద్వారా ఈ క్యూఆర్ కోడ్ ని స్కాన్ చేసి డబ్బులు పంపిస్తాం కదా సరిగ్గా అలానే అన్ని చోట్ల, భవిష్యత్తులో ఆధార్ క్యూఆర్ కోడ్ ఉంటుంది. ఉదాహరణకు హెూటల్ లో రూం కోసం ఖచ్చితంగా ఆధార్ అడుగుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ క్యూఆర్ కోడ్ వల్ల మీరు




సింపుల్ గా ఆధార్ యా ప్ ఓపెన్ చేసి స్కాన్ చేస్తే చాలు స్కాన్ చేసిన వెంటనే ఫేషియల్ రికగ్నిషన్ అడుగుతుంది. మన ఫేస్ ని చూపిస్తే చాలు వెరిఫికేషన్ అయిపోతుంది. ఎటువంటి సమాచారం మాత్రమే వాళ్ళకి తెలియజేయాలి అనుకుంటున్నారో దాన్ని మాత్రమే మీరు ఎంపిక చేసుకోవచ్చు. అంత సమాచారం మాత్రమే హెూటల్ వాళ్ళకి వెళ్తుంది. ఇన్ని రోజులు మనం ఫిజికల్ గా ఈ విధంగా కార్డు ని క్యారీ చేయాల్సి వచ్చేది లేదా ఆధార్ కార్డు జిరాక్స్ ఇవ్వాల్సి వచ్చేది. అలాగే సిమ్ కార్డ్స్ కొనేటప్పుడు కచ్చితంగా మనం జిరాక్స్ ఇచ్చేవాళ్ళం కానీ ఆ డేటాని వాళ్ళయితే అమ్మేసుకునేవారు. కానీ ఇక నుండి అలా జరగదు. ప్రతిసారి ఫిజికల్ కార్డ్ ని క్యారీ చేయాల్సిన అవసరం కూడా లేదు.

# పొగాకు కంపెనీలు రైతులతో చేసుకున్న ఒప్పందాలు సక్రమంగా అమలు చేయండి.

### పొగాకు రైతులను దగా చేస్తున్న కంపెనీలపై కఠినమైన చర్యలు తీసుకోండి. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్.



**ఆళ్లగడ్డప్రతినిధి మే 27: పల్లె వెలుగు** నంద్యాల జిల్లాలో పొగాకు వేసినటువంటి రైతులను పొగాకు కొనుగోలు, రేట్ల విషయంలో దగా చేస్తున్న పొగాకు కంపెనీల పైన రాష్ట్ర ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి .రామచంద్రుడు, ఆళ్లగడ్డ ప్రాంత పొగాకు రైతులు పి. సుబ్బ నరసయ్య, లక్ష్మీ నరసయ్య, సుబ్రహ్మణ్యం, ఓబులేసు, భాష తదితరులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పొగాకు రైతుల సమస్యలను తెలుసుకొనుటకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రామచంద్రుడు మంగళవారం మర్రిపల్లె, నరసాపురం, తిప్పారెడ్డిపల్లె, మిట్టపల్లె గ్రామాలలో పొగాకు రైతులతో కలిసి మాట్లాడారు. అనంతరం ఆళ్లగడ్డలో పొగాకు రైతులతో కలిసి నిర్వహించిన ప్రెస్ మీట్ లో రామచంద్రుడు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోనీ ఆళ్లగడ్డ, రుద్రవరం, సిరివెళ్ల, మహానంది, పాణ్యం, బనగానపల్లె మండలాలతో పాటు జిల్లా వ్యాప్తంగా 12 మండలాల్లో సుమారు 30 వేల ఎకరాల్లో పొగాకు సాగు అయిందన్నారు.ఆలయన్స్ వన్ , జిపిఐ, ఎం.ఎల్, ఐటిసి కంపెనీలకు చెందిన చుక్క బర్లి, బ్యార్ని రకాలకు చెందిన పొగాకు ను రైతులు సాగు చేశారని, అయితే కొన్ని కంపెనీలు లోప భూష్టమైనటువంటి ఒప్పందాలను చేసుకున్నాయని, ఒప్పంద పత్రాలలో పొందుపరిచిన విధంగా క్వింటాల్ కు 18 వేల రూపాయలు అమలు చేయకపోవడం, రైతాంగం పండించిన మొత్తం పొగాకును సకాలంలో కొనుగోలు చేయకపోవడం మూలంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఒక వైపు కంపెనీలు పొగాకు కొనుగోలు చేయకపోవడం, మరోవైపు కంటిన్యూగా కురుస్తున్నటువంటి వర్షాల వల్ల పొగాకు నిల్వకు అవసరమైన స్థలాలు లేక మరియు పెట్టుబడి కోసం చేసిన అప్పులు చెల్లించలేక, ఇళ్ల వద్దకు వచ్చి ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ వారు, ఓ స్థాయి కూలీలు రోజు వారి ఇల్లు చుట్టూ తిరుగుతుంటే వారికి చెప్పలేక, పొగాకు అమ్ముడుపోక రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీన రైతులందరితో కలిసి ఆందోళన చేసిన ఫలితంగా కలెక్టర్ సహకారంతో జిల్లా వ్యవసాయ అధికారి సమక్షంలో రెండు దఫాలుగా జరిగిన చర్చల్లో మే 20 తేదీన కంపెనీలు, రైతులు మరియు రైతు సంఘం నాయకులు మధ్య ఒప్పందాలు జరిగాయని, జిల్లాలో రైతాంగం పండించిన మొత్తం పొగాకును కంపెనీలు వెంటనే కొనుగోలు చేయాలని,నాణ్యతగా ఉన్న పొగాకుకు ఒప్పందం రేటును అమలు చేయాలని, లో క్వాలిటీ ఉన్న పొగాకును క్వింటాలుకు 12 వేల రూపాయలు తగ్గకుండా కొనుగోలు చేయాలని డి. ఏ .ఓ సూచించిన విధంగా ఒప్పందాలను అమలు చేస్తామని కంపెనీలు ఒప్పుకోవడం జరిగిందన్నారు.. ఈనెల 20వ తేదీ నుండి ఈ ఒప్పందాలను అమలు చేయడం ప్రారంభించిన పొగాకు కంపెనీలు అమలు చేసే విషయంలో సక్రమమైన చర్యలు చేపట్టడం లేదన్నారు. ఇందులో ప్రధానమైనది నాణ్యత పేరుతో రేటు సగానికి సగం తగ్గించడం అన్యాయమని, రైతుల ఇబ్బందుల్ని ద ృష్టిలో ఉంచుకొని నాణ్యమైన పొగాకు కూడా రేట్లు తగ్గించడం ఏమాత్రం సబబు కాదన్నారు. అలాగే రైతుల వద్ద ఉన్న పొగాకు వారానికి ఒకసారి 5 నుండి 10 బెల్లు మాత్రమే ఎత్తడం వల్ల కాలయాపన జరిగి వర్షాలకు పొగాకు నాణ్యత తగ్గిపోయే అవకాశం ఉందన్నారు. అందువల్ల వీలైనంత త్వరగా మొత్తం కొనుగోలు చేయాలని రైతు సంఘ%శీ% గా డిమాండ్ చేస్తున్నామన్నారు. ఒప్పందాల అమలులో తీవ్ర నిర్లక్ష్యం జరిగితే జిల్లావ్యాప్తంగా రైతాంగం చేసే తీవ్రమైన ఆందోళనలకు కంపెనీలు, ప్రభుత్వాలే బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. రైతుల వద్ద నుంచి వరి ధాన్యం కొనుగోలు చేయాలి: రైతుల వద్ద నుంచి ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రామచంద్రుడు డిమాండ్ చేశారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో తెలుగుగంగ, కేసీ కెనాల్ పరిధిలో ఖరీఫ్ మరియు రబీ సీజన్లో అత్యధిక విస్తీర?ం వరి పంట సాగు చేశారని, మళ్లీ ఖరీఫ్ ప్రారంభమవుతున్న వరి ధాన్యం కొనుగోలు చేసే పరిస్థితి ప్రభుత్వాలు చేయడం లేదన్నారు. మద్దతు ధరలు అమలుచేసి వెంటనే రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



# ముప్పు మనిషితోనా?.. ఏఐతోనా?



**నంద్యాల రూరల్, మే 27 (పల్లె వెలుగు:** ఇప్పుడు ఎక్కడ చూసినా క ృత్రిమ మేధ (ఏఐ) గురించే చర్చలు సాగుతున్నాయి. ఏఐతో ఎన్నో ప్రయోజనాలుంటాయని చాలామంది చెబుతుంటే, దానివల్ల మానవాళే ప్రమాదంలో పడుతుందనే వాదనా బలంగానే వినిపిస్తోంది. అయితే, ఏఐ కంటే కూడా మనం ఆందోళన చెందాల్సింది, జాగ్రత్తపడాల్సింది మరొకటుంది. అదే.. మానవ సహజ మూర?త్వం (నాచురల్ స్టుపిడిటీ)! ఆధునికత, సాంకేతికత అభివ ృద్ధి చెందుతున్న కొద్దీ మనిషిలో మూర?త్వమూ పెరుగుతుండటం ఆందోళన చెందాల్సిన పరిణామం! విజ్ఞానం పెంచుకుంటున్న కొద్దీ మానవాళి వివేకాన్ని కోల్పోతోంది. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాలో వచ్చేవాటిని క్రాస్‌చెక్ చేసుకోకుండా నమ్మేసి వెంటనే ఇతరులకు ఫార్వర్డ్ చేయడం, వాటిపై అర్థంపర్థంలేని ఆవేశాన్ని వెళ్లగక్కడం లాంటివన్నీ మన సహజ మూర?త్వానికి నిలువుటద్దాలే! హింస, ఘర్షణలతో లాభం కంటే నష్టమే ఎక్కువని అనుభవమైనా పంథా మారకపోవడం మూర?త్వం కాక మరేంటి? చరిత్రలోకి తొంగిచూస్తే మనిషి బలహీనతలు, నియంత్రణలేని భావోద్వేగాలు, అహంకారం, ద్వేషాలే వినాశకర విద్వేషాలకు యుద్ధాలకు కారణమని అర్థమవుతుంది. మొదటిసారి చేస్తే పొరపాటు! రెండోసారి, మూడోసారీ అదే చేస్తే! చేసిన తప్పు నుంచి నేర్చుకోకుండా, తప్పని తెలిసినా పదేపదే చేయడం, ఒప్పని తెలిసినా చేయకపోవడం.. ఇదేగదా మహాభారతంలో దుర్యోధనుడు ప్రదర్శించిన సహజ మూర?త్వం!

**జాగ్రత్త పడాల్సింది మనమే** భావోద్వేగాలకు బానిసలుగా మారి, ముందస్తు అభిప్రాయాల ప్రభావంతో నిర?యాలు తీసుకోవడం పెద్ద అవలక్షణం! నచ్చిన నాయకులు చేస్తున్నది, చెబుతున్నది తప్పయినా, నమ్మిన సిద్ధాంతం ఆచరణలో సతాలీతాలు ఇవ్వకపోయినా సమర్థించడం, గుడ్డిగా అనుసరించడం సబబేనా? ఊరంతా అనుకుంటున్నారని నమ్మేయడం, నిజానిజాలు తెలుసుకోకుండా మూకధోరణికి లొంగిపోవడం మనిషిలోని సహజ మూర?త్వానికి నిలువెత్తు నిదర్శనాలు! ఈ ప్రపంచంలో ఉన్నదంతా వైవిధ్యమేనని గుర్తించలేక ఒక మతంకంటే మరో మతం, ఒక జాతికంటే మరో జాతి, ఒక భాషకంటే మరో భాష గొప్పదని అనుకుంటూ రోజురోజుకూ వెనక్కి వెళ్లడం విచారకరం. వ్యాపార ప్రచార మాయలో పడి ముఖం తెల్లగా మారేందుకు, అలా కనిపించేందుకు ఏంటేంటో పూసుకుంటున్నాం! నలుపంటే ఎందుకంత నామోషీ? తన ప్రతిభతో ప్రపంచాన్ని మైమరపించే స్థాయికి ఎదిగిన మైకెల్ జాక్సన్ కూడా ఈ మాయలో పడిపోయాడంటే ఏమనుకోవాలి? పొద్దున్నే లేచి నడవడం ఆరోగ్యానికి మంచిదని తెలుసు. కానీ చేయం! ఏదిపడితే అది తినడం మంచిది కాదని తెలుసు. అయినా వదలం! సెల్‌ఫోన్‌కు బానిస కాకూడదని తెలుసు. చూడకుండా ఉండలేం.ఇవన్నీ సహజ మూర?త్వ ప్రతీకలే! ఏఐ ఆధారిత డ్రైవర్ రహిత కారులో లోపం ఉంటే సాఫ్ట్‌వేర్ సరిచేస్తే సర్దుకుంటుంది. కానీ, ఓ చేతిలో సెల్‌ఫోన్ చూస్తూ మరోచేత్తో డ్రైవింగ్ చేసే మనుషులను ఎలా మార్చగలం? తెలిసీ తప్పులు చేయడం, పక్షపాతం ప్రదర్శించడం మనిషికే చెల్లు! ఏఐ అలా చేయదు. ఏఐ అనేది పూర్తిగా డాటా, ట్రైనింగ్‌పై ఆధారపడింది. ఆ రెండింటినీ మనిషే ఇస్తాడు. మనిషి ఇచ్చే డాటా పక్షపాతంతో నిండినదైనా, అసంపూర?మైనా, తప్పు అయినా.. ఏఐ నిర?యాలూ తదనుగుణంగానే ఉంటాయి! ఉదాహరణకు.. ఓ మతం గురించో, ఓ ప్రాంతం గురించో తప్పుడు డాటా, తప్పుడు ట్రైనింగ్ ఇస్తే ఏఐ నిర?యాలు తప్పుగానే ఉంటాయి. మనిషి మూర?త్వమే ఏఐ మూర?త్వాన్నీ పెంచుతుంది. అందుకే ఏఐ నిర?యాలను నమ్మడంలో కూడా మనిషి జాగ్రత్త పడాల్సిందే. చాట్ జీపీటీ, గ్రోక్, డీప్‌సీక్ చెప్పినంత మాత్రాన అంతా సత్యమనుకోవడం మూర?త్వమే. స్వయంగా క్రాస్‌చెక్ చేసుకోకుండా ఏఐ రోగ నిర్ధారణను నమ్మి ఒక డాక్టర్ గుడ్డిగా చికిత్స మొదలు పెడితే ఎలా ఉంటుందో ఊహించుకోండి! ఏఐ అయినా, మరే సాంకేతికత అయినా మానవాళికి విపత్తుగా తయారవుతుందంటే, దానికి కారణం మనిషే! మన ఆలోచనలే! మనిషి బాధ్యత మరిచి దురుద్దేశంతో వ్యవహరిస్తేనే ఏఐ కూడా మూర?ంగా మారుతుంది! కాబట్టి ఏఐ ప్రమాదకరంగా మారడమా, మారకపోవడమా అనేది మనిషి ఆలోచనలపైనే ఆధారపడి ఉంది. మనిషి విలువలకు తిలోదకాలిస్తే, ఏఐ కూడా విలువల్లేకుండా ఉంటుంది. మరి విలువలతో కూడిన ఎథికల్ ఏఐని తయారు చేయాల్సిన బాధ్యత మనిషిపైనే ఉంది. ఏఐ డెవలపర్లు, కంపెనీలు, వినియోగదారులు, ప్రభుత్వాలు సమష్టిగా బాధ్యత తీసుకుంటేనే ఏఐ ప్రమాదకారి కాకుండా ప్రయోజనకారి అవుతుంది! ఏఐకి ఫీడ్ అయ్యే డాటా అంతా మనిషి జీవితమే! ఏఐని ఎంత బాగా వాడుకుంటామనే దానిపైనే మానవాళి భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. మన మూర?త్వాన్ని ఏఐకి కూడా ఆపాదిస్తే, అది వెనక్కి తీసుకోలేనంత వినాశకరంగా మారుతుంది. కాబట్టి మనిషి తన తెలివిని నిరూపించుకోవడం కోసం కాకుండా విశ్వం మేలు కోరడమే ఏఐ పరిశోధనల పరమార్థం కావాలి.

**అదీ అసలైన వివేకం** ఆధునిక సాంకేతికతను రూపొందించడానికి మనిషి తరతరాలుగా నిరంతరం తపిస్తూనే ఉన్నాడు. తన తెలివికి పదను పెడుతూనే ఉన్నాడు. కానీ, మానవాళికి నిజంగా మేలు జరగాలంటే.. గతంలో చేసిన తప్పులను అర్థం చేసుకుని, జీవజాలం మేలు కోరడమే అసలైన తెలివి అని మనిషి గుర్తించాలి. తన అధికారం, ఆధిపత్యం లాంటి భౌతిక భావనల నుంచి బయటికొచ్చి, శాంతియుత సమాజం కోసం ఆలోచించడమే నిజమైన జ్ఞానం అని అవగతం చేసుకోవాలి. ఈ భూమ్మీద ఆధిపత్యం తన హక్కు అని భావించకుండా, తానూ అందరిలో ఒకడినని అర్థం చేసుకోవడం అసలైన వివేకమని గుర్తెరగాలి. మనుషులుగా ఎంత ఆధునికంగా, సాంకేతికంగా బలోపేతం అవుతాం అనేకంటే కూడా సాటి మనుషులు, జీవజాలంతో ఎంత సామరస్యంగా సహజీవనం చేస్తామనే దానిపైనే మానవాళి మనుగడ ఆధారపడి ఉంటుంది. దాన్నుంచి దూరమైతే మానవతకే అర్థం లేదు.

# బుద్ధుని తల చెయ్యి తొలగించిన నిందితులను అరెస్ట్ చేయాలి

### పోలీస్ వ్యవస్థ మేల్కొని నిందితులను పట్టుకోవాలని కెవిపిఎస్ డిమాండ్

**నారాయణఖేడ్ మే /27/ పల్లె వెలుగు** అబ్బెంద గ్రామంలోబుద్ధుని తల చెయ్యి తొలగించిన నిందితులను అరెస్టు చేయాలి చెయ్యాలని గ్రామస్తులు అంబేద్కర్ సంఘం తరపున నారాయణఖేడ్ పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద చేపట్టిన దీక్షకు కెవిపిఎస్ మద్దతు ఈ సందరరేగా కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కోటారి నర్సింలు మాట్లాడుతూ అబ్బెంద గ్రామంలో కొంతమంది దుండగులు గౌతమ బుద్ధుని తల చెయ్యి తొలగించి 45 రోజులవుతున్న నిందితులను అరెస్ట్



చేయకపోవడం దుర్మార్గమని అన్నారు ఇంత ఘటనాలు జరుగుతున్న సిసి కెమెరాలు ఎందుకు పెట్టడం లేదని అన్నారు నిందితులను అరెస్టు చేయాలని ఈరోజు నారాయణఖేడ్ అంబేద్కర్ విగ్రహం వద్ద గ్రామ యువజన సంఘం గ్రామస్తులతో కలిసి దీక్ష కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి కెవిపిఎస్ మద్దతు ఇవ్వడం జరిగింది ఇప్పటికైనా పోలీస్ బలగాలు నిందితుల కోసం ప్రత్యేక టీం ఏర్పాటు చేసి నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని అన్నారు లేనియెడల అంబేద్కర్ యువజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు



# కేంద్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలి

## ఏఐటియుసి



**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు) మే 27 :** ఈరోజు తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ మంగపేట మండల జనరల్ బాడీ సమావేశము గడ్డం భారతి అధ్యక్షతన హైస్కూల్ ప్రాంగణంలో జరిగినది ఈ సమావేశంలో పాల్గొన్న తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ గారు మాట్లాడుతూ పాఠశాల వంట కార్మికుల విషయం లో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి ఏమిటో తెలియజేయాలని డిమాండ్ చేశారు నెలకు కేవలం రూ 600/- వేతనాలు చెల్లిస్తూ శ్రమదోపిడీకి గురిచేస్తుంది అన్నారు 60'/,, 40'/,- నిధులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యం తో నడుస్తున్న ఈ పథకం రూ,, వెయ్యి వేతనం లో రూ,600/-లు కేంద్ర ప్రభుత్వం 400/- లు రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తున్నారు కానీ అనేక పోరాటాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం అధనముగా రూ,,2000/- చెల్లిస్తుంది అన్నారు మరి కేంద్ర ప్రభుత్వం 60/- శాతం చెల్లించాలంటే మరొక రూ,5000/- లు చెల్లించాల్సి ఉంటుంది మరి ఎందుకు పెంచడం లేదు అన్నారు ఈ రేషియో ప్రకారం వేతనాలు చెల్లిస్తే మొత్తం రూ,8000/- రావలసి ఉంది కనుక కేంద్ర ప్రభుత్వం కేవలం రూ 600/- చెల్లిస్తూ చేతులు దులుపుకోకుండా, వెంటనే 5600/- చెల్లించాలని డిమాండ్ చేశారు అలాగే స్కీం వర్కర్స్ అందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు లేదంటే కేంద్ర ప్రభుత్వం పై వంట కార్మికులు సమరశీల ఉద్యమాలు నిర్వహించాల్సి ఉంటుంది అన్నారు ఈ సమావేశంలో పాల్గొన్న వారు, గడ్డం భారతి,కురుసం రాజకుమారి,కోరెం పద్మ, బండి జయమ్మ, కొడాలి తులసి,ఫయాంభీ,సిర్ర సమ్మక్క,షఫియాభి, అఖిల,రేష పాపమ్మ,తడికెల సత్యవతి,కర్రె సుశీల,జోగ దివ్యభారతి,పోధెం సమ్మక్క,కారం కుమారి,చౌలం సుశీల,ఇరుప సమ్మక్క, వెంకటరమణ

# సిరిసిల్ల క్యాంపు కార్యాలయం పై దాడిని ఖండించిన కేటీఆర్ సేన.





**కేసముద్రం, మే 27(పల్లె వెలుగు:** సిరిసిల్ల లో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి, సిరిసిల్ల శాసనసభ్యులు కేటీఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ దాడిని కేటీఆర్ సేన జిల్లా, మండల అధ్యక్షులు తరుణ్ నాయక్, కొండపల్లి రాకేష్ రెడ్డి లు వేర్వేరు ప్రకటనల్లో తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ అసమర్థ పాలనను ప్రజల నుండి దారి మరల్చడానికి, నిత్యం ప్రభుత్వ లోపాలను ఎత్తి చూపుతున్న ప్రజానేత కేటీఆర్ క్యాంపు కార్యాలయం పైన కక్ష సాధింపు చర్యలో భాగంగా కాంగ్రెస్ గుండాలు దాడికి తెగబడిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయడం చేతకాక చిల్లర రాజకీయాలు చేస్తూ ప్రశాంతంగా ఉన్న నాయకుల పైన రౌడీ పాలన చేస్తూ దాడులకు దిగడం సిగ్గు చేటన్నారు. రాజకీయ వేధింపులో భాగంగానే కేటీఆర్ కి ఎసిపి నోటీసులు పంపించారని, కల్పిత కేసులు ఎక్కువ కాలం నిలబడవన్నారు.

# ఎరువుల నియంత్రణ చట్టానికి లోబడి క్రయవిక్రయాలు జరపాలి.







**నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయి.**

**మహబూబాబాద్ ఏడిఎ శ్రీనివాసరావు.**

**కేసముద్రం, మే 27(పల్లె వెలుగు):** ప్రతి డీలర్ రైతులకు విత్తనాలు, పురుగు మందులను ఎరువుల నియంత్రణ చట్టానికి లోబడి అమ్మకాలు జరపాలని మహబూబాబాద్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకు ఏ శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం కేసముద్రం రైతు వేదికలో కేసముద్రం, ఇనుగుర్తి మండలాల విత్తన, ఎరువుల, పురుగుమందుల డీలర్లకు వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో వానాకాలం 2025-26 సీజన్ కు రైతులకు విత్తనాలు, ఎరువుల అమ్మకాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహబూబాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఏ శ్రీనివాసరావు పలు సలహాలు సూచనలు అందించారు. ప్రతి విత్తన, ఎరువుల, పురుగుమందుల డీలరు, విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు రైతులకు విక్రయాలు చేసేటప్పుడు రిజిస్టర్లు, బిల్ బుక్కులను సక్రమంగా నిర్వహించాలని, షాపులో స్టాక్ బోర్డు, ఇన్వాయిస్, కంపెనీ పీసీలు, ఓఫామ్ లు, గోదాం అమెండ్మెంట్, లైసెన్స్ లో పొందుపరచాలని ఏడిఎ తెలిపారు. ప్రతి రైతుకు విధిగా బిల్లులు ఇవ్వాలని, ప్రభుత్వ అనుమతి పొందిన కంపెనీ విత్తనాలను మాత్రమే విక్రయించాలన్నారు. విత్తనాల ఎరువుల నిల్వలు ఎప్పటికప్పుడు మండల వ్యవసాయ అధికారికి తెలపాలని, అనుమతి లేని విత్తనాలు, విక్రయిస్తే విత్తన చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాలలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు, లూజు పత్తి విత్తనాలు, అనుమతి లేని బిజీ-3 పత్తి విత్తనాలు అమ్మితే సంబంధిత అధికారికి లేదా పోలీసు, రెవిన్యూ అధికారులకు సమాచారం ఇవ్వాలని కేసముద్రం, ఇనుగుర్తి మండల తహాశీల్దార్ లు సూచించారు. ప్రతి డీలరు చట్టానికి లోబడి మాత్రమే వ్యాపారం చేసుకోవాలని సూచించారు, రైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే సరఫరా చేయాలని, ప్రభుత్వం నుంచి అనుమతి పొందిన విత్తనాలు మాత్రమే విక్రయించాలని, గడువు దాటిన విత్తనాలు, పురుగు మందులు విక్రయించకూడదని, ఎవరైనా డీలరు, నకిలీ విత్తనాలు అమ్మితే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ మురళీధర్ రాజ్ సూచించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం, ఇనుగుర్తి మండలాల వ్యవసాయ అధికారులు, కేసముద్రం, ఇనుగుర్తి మండలాల ఎరువుల, విత్తన డీలర్లు, వ్యవసాయ సహకార సంఘ నిర్వాహకులు, ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం నిర్వాహకులు, రైతు ఉత్పత్తిదారుల సంఘం నిర్వాహకులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచులను అరెస్టు.




**కేసముద్రం, మే 27(పల్లె వెలుగు):** తమ పదవీ కాలంలో గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు చేసిన బిల్లులను విడుదల చేయాలని మంగళవారం తలపెట్టిన సచివాలయ ముట్టడి కార్యక్రమానికి కేసముద్రం మండలం నుండి బయలు దేరిన ఎనిమిది మంది మాజీ సర్పంచులను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కి తరలించారు. అనంతరం స్వంత పూచీకత్తుపై విడుదల చేశారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో దార్ల రామ్మూర్తి, ఎన్నమాల ప్రభాకర్, రాము నాయక్, గందసిరి సోమయ్య, నీలం యాకయ్య, తేజ్యా నాయక్, కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, గణపారపు రమేష్ ల ఉన్నారు.

# చలో వరంగల్ సభకు భారీగా తరలిరావాలని.



**కేసముద్రం, మే 27(పల్లె వెలుగు):** ఈనెల 31న వరంగల్ లో నిర్వహించే చలో వరంగల్ కేసముద్రం మండలంలోని ప్రతి గ్రామ ఎమ్మార్పీఎస్ కమిటీ, మాదిగ ప్రజలు, మేధావులు, ప్రజా సంఘ నాయకులు, ఎంఆర్పిఎస్ అనుబంధ సంఘాల నాయకులు భారీగా తరలిరావాలని ఎమ్మార్పీఎస్ కేసముద్రం మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజు పిలుపునిచ్చారు. మంగళవారం ఎమ్మార్పీఎస్ కేసముద్రం మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజు ఆధ్వర్యంలో పూలే సెంటర్లో నిర్వహించిన సమావేశంలో నాగరాజు మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా మాదిగ జాతి ప్రజల కోసం ఏబిసిడి వర్గీకరణ జరిగితే, ఎస్సీలలో ఉండబడిన 56 కులాలకు న్యాయం జరుగుతుందని, 30 సంవత్సరాలుగా అలుపెరగని ఉద్యమం చేసి వర్గీకరణ సాధించిన పద్మశ్రీ మందక ృష? మాదిగను సన్మానించడానికి ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కంటిపూడి అరుణ్ కుమార్, వీహెచ్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేపాక శంకర్, ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు మిట్టగడుపుల జలేందర్, ఏర్పుల మహేష్, ఈదురు సామెల్, పందుల వేణు, దాసరి సురేష్, ఎండి నాగుల్ మీరా, గుండేటి యాకయ్య, కొమ్ము బాబు తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రం సబ్ డివిజన్ లో రివ్యూ సమావేశం నిర్వహించిన విద్యుత్ డిఈ.



**కేసముద్రం, మే 27(పల్లె వెలుగు):** కేసముద్రం మండల కేంద్రంలో మంగళవారం విద్యుత్ డిఇ విజయ్ సబ్ డివిజన్ రివ్యూ సమావేశం నిర్వహించి, విద్యుత్ సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. వినియోగదారులకు విద్యుత్ పట్ల అవగాహన పెంచాలని దానికి తగిన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. విద్యుత్ వల్ల జరిగే ప్రమాదాలు, తడి చేతులతో మోటార్ స్టాటర్ ఆన్ చేయుట, బట్టలు అరవేయుటకు జె వైర్(ఇనుప) వాడకుండా ప్లాస్టిక్ తాడు వాడాలని సూచించారు. విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లు బిగించడం వలన 15 శాతం విద్యుత్తు ఆదా అవుతుందని, ఆటోమేటిక్ స్టార్టర్లు వాడటం వలన ట్రాన్స్ ఫార్మర్ ల మీద ఒత్తిడి పెరుగుతుందని తెలిపారు. సిబ్బంది భద్రత కోసం ఎల్ సి ఆప్ రూపొందించారని దానిని సక్రమంగా వాడి విద్యుత్ సిబ్బంది ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని సూచించారు. మేనేజ్మెంట్ రూపొందించిన వాట్సాప్ విద్యుత్ సమస్యల పరిష్కార ప్రక్రియను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. వాట్సాప్ ఎలక్ట్రిసిటీ సహాయం కోసం 7901628348 నెంబర్ కి వాట్సాప్ లో హాయ్ అని మెసేజ్ పెట్టి విద్యుత్ సేవలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిఈ ప్రశాంత్, ఏఈ రాజు, సబ్ ఇంజనీర్ కరుణాకర్, కేసముద్రం సబ్ డివిజన్ విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాల కోసం 2న తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా




**నంద్యాల ప్రతినిధి. మే 27 . పల్లె వెలుగు ):** కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు చొప్పున నివాసయోగ్యమైన ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ జూన్ రెండవ తేదీన నంద్యాల తాహాశీల్దార్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా జయప్రదం చేయాలని ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామక ృష? ముఖ్యఅతిథిగా హాజరవుతారని ఈ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు పిలుపునిచ్చారు. మంగళవారం సాయిబాబా నగర్ లోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఇళ్ల స్థలాల అర్జీదారుల సమావేశం లో జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఏడాది కాలం గడుస్తున్నా.... నేటికీ ఇళ్ల స్థలాలపై స్పష్టత లేదన్నారు. వెంటనే ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేయాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఇల్లులేని నిరుపేదలు అద్దె ఇళ్లలో మగ్గుతున్నారన్నారు. అదేవిధంగా గతంలో టిడిపి ప్రభుత్వం నిర్మించిన టిట్కో గ ృహాలు దాదాపుగా 80 శాతం పూర్తి అయినప్పటికీ లబ్ధిదారులకు అప్పగించలేదన్నారు. గత వైసిపి ప్రభుత్వం టిడ్కో గ ృహాల నిర్మాణానికి ఒక రూపాయి కూడా కేటాయించని ఫలితంగా కనీస వసతులు లేక టిడ్కో గ ృహాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న తీరుగా మారాయన్నారు. గతంలో గ్రామ వార్డు సచివాలయలలో ఇచ్చిన అర్జీలపై ప్రశ్నించాలన్నారు. జూన్ 2వ తేదీన జరిగే ధర్నా కార్యక్రమంలో ఇళ్ల స్థలాల అర్జీదారులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు జి లక్ష్మీదేవి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న, సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు, మహిళా సంఘం నాయకురాలు సుశీలమ్మ, ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు భూమాని శ్రీనివాసులు, డి శ్రీనివాసులు, గోస్పాడు మండల కార్యదర్శి జి హరినాథ్, సహాయ కార్యదర్శి ఎస్ జిలాని భాష ఆదర్శనగర్ శాఖ కార్యదర్శి చాంద్ బాషా బయటి పేట శాఖ కార్యదర్శి సాల మద్దిలేటి చాంద్ బడా శాఖ సహాయ కార్యదర్శి మా భాష సలీం నగర్ శాఖ సహాయ కార్యదర్శి సుబ్బరాయుడు తోపాటు, ఇళ్ల స్థలాల అర్జీదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ సుంకులమ్మ, జములమ్మ లకు అభిషేకం, ఆకుపూజ,అన్నదాన కార్యక్రమం





**పాములపాడు మే 27 పల్లె వెలుగు):-** నంద్యాల జిల్లా, నందికొట్కూరు నియోజకవర్గం, పాములపాడు మండలంలోని, మిట్టకందాల గ్రామంలో నూతనంగా కొలువైన శ్రీశ్రీశ్రీ సుంకులమ్మ, జములమ్మ లకు అమావాస్య రోజున అభిషేకం ఆకు పూజ అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించిన అనంతరం నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా నాయి బ్రాహ్మణ సంఘం వారు మాట్లాడుతూ మా వంతుగా 1,30,000 శ్రీశ్రీశ్రీ సుంకులమ్మ, జమ్ములమ్మ ఆలయంలో టైల్స్ మరియు బండ చట్టం వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయి బ్రాహ్మణ సేవా సమితి నంద్యాల జిల్లా సోషల్ మీడియా కన్వీనర్-ఎం.వెంకట రమేష్, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు సుబ్బన్న ,రామక ృష? ,బాబు, ప్రసాద్, వెంకటరమణ,వెంకటేశ్వర్లు, రవి, శ్రీరాములు, తాటిపాడు వెంకటరమణ, వెంకటేశ్వర్లు, సునీల్, తదితర నాయి బ్రాహ్మణ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు,

# మానవజాతి మనుగడకు శ్రీమద్రామాయణం ఎంతో అవసరం

**-డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, తితిదే.**





**నందికొట్కూరు. మే 27 . పల్లె వెలుగు ):** మానవజాతి మనుగడకు శ్రీమద్రామాయణ ఆవస్యకత ఎంతో ఉన్నదని, నాటికీ నేటికీ, యావత్ సమాజాన్ని ప్రభావితం చేసిన, చేస్తూఉన్న గ్రంధరాజం శ్రీమద్రామాయణమని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో నందికొట్కూరు మండలం, బ్రాహ్మణకొట్కూరు గ్రామంలోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మఠం నందు ధార్మిక కార్యక్రమాలను వారు ప్రారంభించారు. తదనంతరం తెలుగు పండితులు గరుడాద్రి వనజ కుమారి శ్రీమద్రామాయణంలోని వివిధ పాత్రలను గురించి సోదాహరణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మఠం నిర్వాహకులు డేగ శ్రీనివాసులు, శ్రీ రామక ృష? సేవా ఆశ్రమం నిర్వాహకులు యం.తిరుమలయ్య, క ృషా?చారి, శంకరాచారి, జనార్ధనాచారి, మఠం సేవసేవకులు డి. ఆదినారాయణ, నరేశ్ బాబు, గోవర్ధనమ్మతో పాటు స్థానిక భక్త సమాజం పాల్గొన్నది.

# రోడ్డు పక్కన గ్రామ సూచీల బోర్డులు



**కేసముద్రం, మే 27(పల్లె వెలుగు):** ప్రయాణీకులకు గ్రామాలను తెలిపే గ్రామ పేర్ల సూచీలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. కానీ కేసముద్రం మండలంలోని కల్వల గ్రామ సూచీ బోర్డు, అలాగే గాంధీనగర్ తండ సూచీ బోర్డు లు మాత్రం రోడ్డు ప్రక్కన నిలబడక రోడ్డు ప్రక్కన క్రింద పడేసినట్లుగా ఉన్నాయి. చాలా రోజులుగా ఉంటున్నా అధికారులు మాత్రం ఇప్పటివరకు పట్టింపు లేదు. నిత్యం కల్వల గ్రామం మీదుగా మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి అనేకమంది తమ వాహనాల్లో వారి పనుల కోసం వస్తుంటారు. కొత్తవారికి పలానా గ్రామానికి చేరుకున్నట్లు తెలుసుకోవడానికి గ్రామ సూచీ బోర్డులు ఉపయోగపడతాయి. కానీ ఇప్పుడు అవి నేలపై పడి ఉండడం వల్ల ప్రజలకు ఉపయోగంగా ఉండడం లేదని, అధికారులు వెంటనే స్పందించి గ్రామాలకు సంబంధించిన సూచీ బోర్డులను నిలపాలని ప్రజలు కోరుకుంటున్నారు.




## కడపలో టీడీపీ జెండా ఎగరేశాం.. ఆ కిక్కే వేరు: హోంమంత్రి అనిత

మహానాడులో పాల్గొంటే ఆ అనుభూతే వేరని, ముఖ్యంగా కడప లాంటి చోట పార్టీ జెండా ఎగరేయడం కార్యకర్తలకు గొప్ప ఉత్సాహాన్ని ఇచ్చిందని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. “కడప మా అడ్డా” అంటూ కొందరు గతంలో ప్రగలాలు పలికారని, అలాంటి చోట ఇప్పుడు తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడిందని ఆమె వ్యాఖ్యానించారు. పసుపు చొక్కా ధరించి, పసుపు జెండా చేతబట్టి మహానాడులో కార్యకర్తలు ఉత్సాహంగా తిరుగుతుంటే ఆ కిక్కే వేరని మంత్రి అనిత అభివరి?ంచారు. తెలుగుదేశం పార్టీ అంటేనే ఒక సంచలనమని, పార్టీ ఆవిరావేమే ఒక సంచలనమని ఆమె పేర్కొన్నారు.

# వశిష' గోదావరి అందాలు, పక్కృతి సౌందర్యాలు యోగా అభ్యాసన మంచి సందేశం, చక్కని స్పూర్తి.







**వశిష' గోదావరిలో రెండు పడవలలో యోగా అభ్యసన కార్యక్రమం పెద్ద హైలెట్. యోగాను క్రమం తప్పకుండా సాధనచేస్తే ఆరోగ్యానికి బంగారుబాట. జూన్ 21వ తేదీ పశ్చిమ గోదావరి జిల్లాలో 10 లక్షల మంది యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలి జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి .**

నరసాపురం చీప్ బ్యూరో మే 27 పల్లె వెలుగు వశిష్టగోదావరిలో పడవల మీద, సాగర సంగమం వద్ద యోగాభ్యాసంలో ప్రభుత్వ విఫ్, స్థానిక శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్, జెసి టి.రాహుల్ కుమార్ రెడ్డి,డిఆర్వో యం.వెంకటేశ్వర్లు సంయుక్తంగా పాల్గొని యోగా ఆసనాలు చేశారు మంగళవారం స్థానిక వశిష్ట గోదావరిలో పడవులు, వలందర రేవు వద్ద యోగాభ్యాసంలో పాల్గొని ప్రభుత్వ విఫ్, స్థానిక శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్,జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి సంయుక్తంగా అందరితో కలిసి యోగా ఆసనాలు చేశారు. ఈ సందరరేగా ప్రభుత్వ విఫ్, స్థానిక శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమాన్ని ఎన్డీఏ ప్రభుత్వం ఛాలెంజిగా తీసుకుందని అందుకు అనుగుణంగా విజయవంతం చేయుటకు ప్రతి ఒక్కరూ ముందుకు అడుగులు వేయాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపుతో యోగాంధ్ర కార్యక్రమాలు కన్నులు పండుగగా జరుగుతున్నాయన్నారు. కరోనా వలన ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని, ఎంతో మంది వీధిన పడ్డారని అన్నారు. యోగా కార్యక్రమాలు వలన మానవునికి చక్కని ఆరోగ్యం, దేహాదారుఢ్యంతో పాటు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున మన భారత ప్రధానమంత్రి ఆంధ్రప్రదేశ్ విశాఖపట్నంలో పాల్గొనుట శుభపరిణామం అన్నారు. వశిష్ట గోదావరి మహా పుణ్యక్షేత్రం అని, యోగా అభ్యాసన కార్యక్రమం ఎంతో సూర్తేనిచ్చిందన్నారు. యోగాను క్రమం తప్పకుండా సాధనచేస్తే శారీరక, మానసిక, భావోధ్వేగ శ్రేయస్సును సాధించడానికి దోహద పడుతుందన్నారు. వశిష్ట గోదావరి పడవల మీద,గట్టున యోగా అభ్యాసన కార్యక్రమంలో పాల్గొనుట అద ృష్టంగా భావిస్తున్నానని అన్నారు. జీవితంలో మంచి తీపి జ్ఞాపకంగా పదిలంగా ఉంటాయని అన్నారు.మనతో పాటు మరో ముగ్గురిని యోగా అభ్యాసన కార్యక్రమంలో పాల్గొనేలా చూడవలసిన సామాజిక బాధ్యతను తీసుకోవాలన్నారు. రానున్న గోదావరి పుష్కరాలకు పర్యాటక కేంద్రాలు, మహా పుణ్యక్షేత్రాలు పూర్తిస్థాయిలో అభివ ృద్ధి చేసి పర్యాటక రంగానికి పూర్వవైభవం తీసుకువచ్చి యువతీ, యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా కల్పిస్తామని ప్రభుత్వ విఫ్ బొమ్మిడి నాయకర్ అన్నారు. జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ టూరిజం ప్రాంతాలలో యోగాంధ్ర కార్యక్రమాలు చేసుకుంటే అంతర్జాతీయ గుర్తింపు, సూర్తే కలుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు పశ్చిమ గోదావరి జిల్లాలో కార్యక్రమాలు విజయవంతంగా జరుగుతున్నాయన్నారు. వశిష'గోదావరి సాగర తీరంలో యోగా అభ్యాసన కార్యక్రమం జరుపుట ముఖ్య ఉద్దేశం అన్నారు. వశిష్ట గోదావరి అందాలను, పక ృతి సౌందర్యాలను చూపించడం ఆ ఫొటోస్, వీడియోలు, కవరేజీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరకు చేరాలని అన్నారు. మీడియా సోదరులు తమ వంతు బాధ్యతగా క ృషి చేయాలని, యోగాంధ్ర కార్యక్రమాలు మారుమూల పల్లెల సయితం మంచి సూర్తేని అవగాహన పెంపొందించాలని ఈ సందరరేగా మీడియా సోదరులను కోరారు. అందరికి మంచి స్పూర్తి ,మంచి సందేశాన్ని అందించిన వాళ్ళము అవుతామని అన్నారు.వశిష' గోదావరిలో రెండు పడవలలో యోగా అభ్యాసన కార్యక్రమం పెద్ద హైలెట్ గా నిలిచిందన్నారు. యోగా ఒక్కరోజు కార్యక్రమం కాదని నిరంతర ప్రక్రియ అని ప్రతి రోజు కొంత సమయం కేటాయించి సాధనచేయడం వల్ల హ ృదయ సంబంధ ఫిట్ నెస్ పెరగడం, రక్తపోటు సాధారణీకరణ వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయన్నారు. అధికారులు, ఉద్యోగులు యోగాను చేసుకుంటే ఒత్తిడిని నియంత్రించు వచ్చునని, చేస్తున్న వ ృత్తిలో మంచి ఫలితాలు సాధించి సంత ృప్తిని పొందవచ్చునన్నారు.ఇందులో భాగంగా ఈరోజు వశిష్ట గోదావరి వలందర రేవు వద్ద ఆహ్లాదకరంగా, ఉల్లాసంగా యోగాభ్యాసం కార్యక్రమం విజయవంతం అగుట శుభ పరిణామం అన్నారు. 27వ తేదీ (ఈ రోజు) వశిష్ట గోదావరి వలందర రేవులో జరుపుకున్నామని, జూన్ 03 వ తేదీ పెనుగొండ అమ్మవారి దేవస్థానం, 09వ తేదీ మొగల్తూరు మండలం పేరుపాలెం బీచ్,16వ తేదీ భీమవరం అల్లూరి సీతారామ రాజు స్మ ృతి వనం, 19వ తేదీ భీమవరం డియన్ఆర్ కాలేజీ, నరసాపురం వైయన్ యం కళాశాలలో 5 వేలు మందితో యోగాంధ్ర కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తామని ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి కోరారు. ఈ యోగా అభ్యాసన కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి యం.వెంకటేశ్వర్లు, ఆర్డీవో దాసిరాజు, డియస్పి డా.జి.శ్రీ వేద, ట్రైనీ డియస్పి కె.మానస, జిల్లా టూరిజం అధికారి ఏ.వి.అప్పారావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, ఆయుష్ జిల్లా అధికారి డా.ఏ.హరి శ్రీనివాసు, కో-ఆర్డినేటరు డా.ఏ.శ్రీరామ్, జిల్లా ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటరు డా.కె.కీర్తి కిరణ్, మున్సిపల్ కమీషనరు బి.అంజయ్య, తహాశీల్దారు అయితం సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, మున్సిపల్ కౌన్సిలర్సు, యోగా ట్రైనర్సు కలిగొట్ల గోపాలశర్మ, పి.యస్.డి. భవాని, యం. గోవింద రావు, ఏ.సునీత, మోహన్ క ృష?, విజయ, అనంత లక్ష్మీ,రోహిణి, వ్యాఖ్యాత చక్రాఅవధానులు రెడ్డప దవేజి, పట్టణ ప్రముఖులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి మండలంలో దూదేకుల కమిటీలను విస్తరించాలి

**-రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ బాబన్**



నంద్యాల ప్రతినిధి. మే 27 . (పల్లె వెలుగు ):నంద్యాల వాసవి స్కూల్ నందు జరిగిన నూర్ భాషా దూదేకుల నంద్యాల జిల్లా సమావేశం విజయవంతంగా ముగిసినదని జిల్లా అధ్యక్షులు వాసవి దస్తగిరి తెలిపారు .ఈ కార్యక్రమానికి రాష్ట్రగౌరవఅధ్యక్షులు డాక్టర్ బాబన్ , రాష్ట్ర కమిటీ ట్రెజరర్ డాక్టర్ దస్తగిరి ముఖ్య అతిథులుగాహాజరయ్యారు . ఈ సమావేశానికి నంద్యాల జిల్లా అన్ని మండలాల కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందరరేగా డాక్టర్ బాబన్ మాట్లాడుతూ జిల్లాలో దూదేకుల సంఘం బలోపేతం కావాలంటే అన్ని మండలాలకు కమిటీలు ఏర్పడి పటిష్టం కావాలని తెలిపారు.అలాగే వాసవి దస్తగిరి మాట్లాడుతూ దూదేకుల కులస్తులలో పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ నందు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పారితోషకము అందించి వారిని ప్రోత్సహించాలని అలాగే ఇంతవరకు ఏర్పడనీ కమిటీలను త్వరలో ఏర్పాటు చేస్తామని తెలపడం అయినది.డాక్టర్ పర్ల దస్తగిరి మాట్లాడుతూ మన సంఘం అభివ ృద్ధి చెందాలంటే ఎలాంటి విమర్శలకు లోను కాకుండా విమర్శించిన అవి పట్టించుకోకుండా సంఘం కోసం పనిచేయాలని అప్పుడే సంఘం అభివ ృద్ధి దశలో వెళ్తుంది అని తెలపడం అయినది.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయురాలు వసుమతి మాట్లాడుతూ సంఘ అభివ ృద్ధికి తన వంతుగా క ృషి చేస్తానని సభముఖంగా తెలపడం అయినది అలాగే పట్టణ కమిటీ అధ్యక్షులు షేక్షావలి మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు తన వంతుగా 15 మందికి తగిన బహుమతిగా పారితోషకం అందిస్తానని తెల్పడమైనది మరియు వెస్టంట్ టైలర్ దస్తగిరి మాట్లాడుతూ తాను కూడా పిల్లల అభ్యున్నతి కోరుతూ మన సంఘంలో ఉత్తమ ఫలితాలు సాధించిన పదిమంది పిల్లలకు పారితోషకం అందిస్తానని తెలిపాడు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సెక్రటరీ దస్తగిరి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో కమిటీలను బలోపేతం చేస్తామని తెలపడం అయినది.అలాగే ట్రెజరర్ హుస్సేనప్ప గారు మరియు పట్టణ కమిటీ సెక్రటరీ ఆదాము మరియు ట్రెజరర్ సోమశేఖర్ యూత్ కమిటీ అధ్యక్షులు గబ్బర్ దస్తగిరి బేతంచెర్ల ఇబ్రహీం దస్తగిరి, డోన్ రెహమాన్, ఆళ్లగడ్డ కాసిం, ఉయ్యాలవాడ బాబు, చాగలమర్రి బ్రహ్మయ్య, ఆత్మకూరు మస్తానయ్య మరియు అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులు పాల్గొని సభను విజయవంతం చేయడమైనది.

## యాగంటి పల్లెలో సుంకులమ్మకు మొక్కుబడి



బనగానపల్లె మే 27 పల్లె వెలుగు బనగానపల్లె మండలం యాగంటి పల్లె గ్రామానికి చెందిన బండి రవీంద్రనాథ్ రెడ్డి మదాసు పల్లె సుంకలమ్మ అమ్మవారికి మంగళవారం మొక్కుబడి చెల్లించారు. కార్యక్రమానికి వైసిపి మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వైసిపి అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్రెడ్డి యాగంటి పల్లె గ్రామం వైఎస్ఆర్సిపి నాయకులు బండి బ్రహ్మానంద రెడ్డి,శివ ప్రసాద్ రెడ్డి, యస్.కళాధర్ రెడ్డి, యమ సుధాకర్ రెడ్డి,బండి రామనాథ రెడ్డి , క్రిష? మోహన్ రెడ్డి,బోయ వేంకట రాముడు తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వేపై రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి-జేసీ పి .ధాత్రిరెడ్డి

**చాట్రాయి మండలం కొత్తగూడెం గ్రామ సభలో రైతుల నుండి వినతులను స్వీకరించిన జేసీ**



ఏలూరు(చాట్రాయి)చీఫ్ బ్యూరో, మే, 27 :పల్లె వెలుగు రీ సర్వే లో రైతుల నుండి వచ్చిన అభ్యంతరాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి అధికారులను ఆదేశించారు. చాట్రాయి మండలం కొత్తగూడెం గ్రామంలో మంగళవారం నిర్వహించిన గ్రామసభలో రైతుల సమస్యలను జేసీ అడిగి తెలుసుకున్నారు. ఈ సందరరేగా జేసీ ధాత్రిరెడ్డి మాట్లాడుతూ రీ సర్వే అనంతరం భూ విస్తీర?ంలో పట్టాదారు పాస్ పుస్తకం లో విస్తీర?ం, క్షేత్రస్థాయిలో ఉన్న విస్తీర?ం నకు ఏదైనా వ్యత్యాసం ఉన్నదని ఫిర్యాదు చేస్తే వెంటనే క్షేత్ర స్థాయిలో పరిశీలించి నిబంధనల ననుసరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. జేసీ వెంట నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ్ రాజ్, తహసీల్దార్, రెవిన్యూ , సర్వే శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# జూన్ 1వ తేదీ నుంచి రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరుకులు..

**ఈనెల 29న రేషన్ షాపుల్లో ఈఫోస్ పరికరాలను ట్రైయిల్ రన్ నిర్వహించాలి.. చౌకధర దుకాణాల డీలర్లు తమ షాపుల వద్ద సీసీటీవీలను ఏర్పాటు చేయాలి.. జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి..**



ఏలూరుచీఫ్ బ్యూరో,మే,27పల్లె వెలుగు జిల్లాలో జూన్ 1వ తేదీ నుంచి రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరుకుల సరఫరాకు సర్వసన్నద్ధంగా ఉండాలని రేషన్ డీలర్లను జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో చౌకధర దుఖాణాల డీలర్లకు ఏలూరు జిల్లాలోగల అందరూ పౌరసరఫరాల డిప్యూటీ తహసిల్దార్లకు జూన్ 1 తేదీ నుండి రేషన్ షాపుల ద్వారా రేషన్ సరుకులు పంపిణీ విషయంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో ఉన్న మొత్తం 1123 డీలర్లు వారి యొక్క చౌకధర దుకాణముల వద్ద అందరికీ కన్పించేలా స్టాక్ బోర్డు ప్రదర్శించాలన్నారు జిల్లాలో మొత్తం 1123 చౌకధర దుకాణాలలో 13 ఆఫ్ లైన్ చౌకధర దుకాణములు ఉన్నాయన్నారు. అన్ని చౌకధర దుకాణాల ప్రాంగణాలు తిరిగి తెరవడానికి ముందు పూర్తిగా శుభ్రం చేయబడాలని, పరిసర ప్రాంతం కూడాను పరిశుభ్ర వాతావరణంలోవుంచి కార్డు దారులకు సరుకులు అందేల సమర్థవంతమైన, పారదర్శకంగా సేవలను అందించడానికి ఇది మంచి అవకాశం అవుతుందన్నారు. అన్ని చౌకధర దుకాణాలను పూలతో అలంకరించి పండుగ వాతావరణం లో స్థానిక ప్రజాప్రతినిథులతో మరియు సీనియర్ సిటిజెన్స్ తో పునః ప్రారభించవలసినదిగా ఆదేశించారు. పీడీఎస్ పంపిణీ తిరిగి ప్రారంభం, సమయాలు, లబ్ధిదారుల సూచనలతో సహా బ్యానర్లు, స్థానిక ప్రకటనలు, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ప్రచార రీతిలో తగినంత ప్రచారం ఇవ్వాలన్నారు. తమ పరిధిలోని ప్రతి కార్డు దారునికి చౌకధర దుకాణాల ద్వార రేషన్ పంపిణి జరుగును అని తెలియజేయాలన్నారు. చౌకధర దుకాణాలలో ఈసీలను పంపించే ముందు ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద సరైన తూకం నిర్ధారించుకోవాలన్నారు. చౌకధర దుకాణాల డీలర్లు వారి యొక్క షాపుల వద్ద సీసీటీవీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. చౌకధర దుకాణాల డీలర్లు సరఫరా చేసిన ఈసీలకు కార్డుదారుల నుండి అధిక మొత్తాన్ని వసూలు చేయకూడదని స్పష్టం చేశారు. యూపీఐ/ఆన్లైన్ చెల్లింపు లు వినియోగించాలన్నారు. పంపిణీ ప్రారంభానికి ముందు అన్ని ఈ-పోస్ యంత్రాలను విజన్ టెక్ బ ృందం మిషన్ మోడ్‌లో తనిఖీ చేసి సరిచేయాలన్నారు. మెషిన్ నెట్వర్క్ సౌకర్యం కూడా పునరుద్ధరించుకోవాలని విజన్ టెక్ వారికి ఆదేశించారు. పంపిణీ కార్యకలాపాలకు సంసిద్ధత నిర్ధారించడానికి అన్ని రేషన్ షాపులు ఈ-ఫోస్ పరికరాలను ఈనెల 29వ తేదీన ట్రైయిల్ రన్ నిర్వహించుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఎస్ఓ పి. శివరామమూర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్దేవకిదేవి,సివిల్సప్లైయిస్డిటిలు,రేషన్డీలర్లుపాల్గొన్నారు

# అన్నధాతా సుఖీభవలో అర్హులైన రైతుల గురింపు ప్రక్రియ ఈ నెలాఖరులోగా పూర్తిచేయాలి

**జిల్లా జిడిపి పెంచేలా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి ఆయిల్ పామ్, సేంద్రియ, ప్రకృతి వ్యవసాయంను విస్తరించాలి అర్హత కలిగిన ప్రతీ కౌలురైతుకు సిసిఆర్సీ కార్డులు అందించి, బ్యాంకుల నుండి రుణాలు అందేలా చూడాలి వ్యవసాయ, అనుబంధ రంగాలకు సంబంధించి జాతీయ ఉపాధి హామీ పథకంలో ఫార్మ్ పాండ్స్, పశువుల షెడ్స్, పశువుల దాణా తదితర లక్ష్యాలు సాదించాలి-అధికారుల విసి లో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**



ఏలూరు చీప్ బ్యూరో, మే, 27: పల్లె వెలుగు అన్నధాతా సుఖీభవ పథకంలో అర్హులైన రైతుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. వ్యవసాయ, అనుబంధ రంగాలు, జాతీయ ఉపాధి హామీ, తదితర అంశాలపై సంబంధిత శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కానారేన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందరరేగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ అన్నధాతా సుఖీభవ పథకం జూన్ నెల నుండి అమలు జరిగే అవకాశం ఉన్నందున, అర్హులైన రైతుల మండలాల వారీ జాబితాలను ఈ నెలాఖరులోగా రూపొందించాలన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ అన్నధాతా సుఖీభవ అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాలలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుచేయడం ద్వారా ఏలూరు జిల్లా జీడీపీ ని పెంచేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో కోకో, మామిడి, ఆక్వా, తదితర ఉత్పత్తులకు సంబంధించి జిల్లాలో 100 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు లక్ష్యంగా నిర?యించడం జరిగిందని, ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్స్ తో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించి, జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు స్థాపనకు అనువైన అంశాలు, జిల్లాలో లభించే పంట ఉత్పత్తులు, ప్రభుత్వం అందించే ప్రోత్సాహం, బ్యాంకుల ద్వారా రుణాలు, సంబంధిత శాఖల ద్వారా అందించే సాంకేతిక సహకారం వంటి అంశాలను ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్స్ లో సభ్యులైన రైతులకు తెలియజేసి, నిర్దేశించిన సమయంలోగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వీటిలో 5 యూనిట్లను జిల్లాలోని డ్వాక్రా సంఘాల మహిళల ద్వారా ఏర్పాటుచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రుతుపవనాల ప్రభావంతో వర్షాలు విస్త ృతంగా కురిసే అవకాశం ఉన్నందున వర్షాలు ప్రారంభంలోగా వ్యవసాయ, అనుబంధ రంగాలకు సంబంధించి జాతీయ ఉపాధి హామీ పథకంలో ఫార్మ్ పాండ్స్, బండ్ ట్రెంచర్స్, రింగ్ ట్రెంచర్స్, పశువుల షెడ్స్, పశువుల దాణా తదితర పనులను వెంటనే పూర్తిచేయాలన్నారు. జిల్లాలో ఉన్న పాడి పశువులన్నింటికీ దాణా పూర్తిస్థాయిలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో పని అడిగిన ప్రతీ ఒక్కరికీ పని కల్పించాలని, వేతనాల పద్దులో ఎక్కువ పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఆయిల్ పామ్ సాగుకు అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని, ఆయిల్ పామ్ సాగు విస్తీర?ం మరింత పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా సేంద్రియ, ప్రక ృతి వ్యవసాయ విధానంలో మరింత ఎక్కువగా సాగు జరిగేలా వ్యవసాయాధికారులు రైతులకు అవగాహన కలిగించి ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో అర్హులైన ప్రతీ కౌలుదారుడికి రుణ అర్హత కార్డులు జారీచేయాలని, బ్యాంకుల నుండి పంట రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. వీడియో కానారేన్స్ లో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ హబీబ్ భాష, ఉద్యానవన శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామ్మోహన్, డ్వామా పీడీ సుబ్బారావు, వ్యవసాయ,ఉద్యానవన, ఉపాధి హామీ మండల స్థాయి అధికారులు, ప్రభ ృతులు పాల్గొన్నారు.

# శ్రీ గోవిందరాజస్వామివారి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించాలి

## టిటిడి తిరుపతి జెఈఓ శ్రీ వి.వీరబ్రహ్మం

**తిరుపతిచీఫ్ బ్యూరో మే 27పల్లె వెలుగు** తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో జూన్ 02 నుండి జూన్ 10వ తేదీ వరకు జరుగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేపట్టాలని టిటిడి తిరుపతి జేఈవో అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై మంగళవారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలో అన్ని విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందరరేగా జెఈవో మాట్లాడుతూ త్వరితగతిన బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వాహనసేవల సమయంలో గాంధీ రోడ్డు, కర్నాల వీధుల్లో అడ్డుగా ఉన్న విద్యుత్ వైర్లను తొలగించాలని, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీసులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రధాన రహదారుల్లో ఆర్చీలు, స్వామివారి వాహనసేవలను భక్తులు తిలకించేందుకు వీలుగా ఎల్ఇడి స్క్రీన్ లు ఏర్పాటుచేయాలన్నారు. ఆలయం, పరిసర ప్రాంతాలను విద్యుద్దీపాలు, పుష్పాలతో సర్వాంగసుందరంగా అలంకరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తగినంత మంది శ్రీవారి సేవకులతో క్యూలైన్ల క్రమబద్ధీకరణ చేపట్టాలని సూచించారు. భక్తులకు స్వామివారి అన్నప్రసాదం, వాహన సేవల్లో మజ్జిగ, తాగునీరు పంపిణీ చేయాలని ఆదేశించారు. రథోత్సవం రోజున భక్తులకు పానకం అందించాలన్నారు. హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో వాహనసేవల ముందు ఆకట్టుకునేలా నిపుణులైన కళాకారులతో భజనలు, కోలాటాలు, కేరళ డ్రమ్స్, జానపద న ృత్యం ఇతర సాంస్క ృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేయాలని సూచించారు. ఎండకు, వర్షానికి భక్తులకు ఇబ్బందులు లేకుండా పందిళ్లు వేయాలని, శ్రీవేంకటేశ్వర భక్తి ఛానల్ ద్వారా వాహనసేవలను ప్రసారం చేయాలని ఆదేశించారు. పరిశుభ్రత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా మెరుగ్గా ఉంచాలని సూచించారు. ఎప్పటికప్పుడు భక్తుల నుండి ఫీడ్ బ్యాక్ సేకరించి మరింత మెరుగైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు. భద్రతాపరంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటుచేయాలని భద్రతాధికారులను కోరారు. ఈ సమీక్షలో టిటిడి ఎఫ్ అండ్ సిఏవో శ్రీ ఓ బాలాజీ, ఎస్ ఈ (ఎలక్ట్రికల్) శ్రీ వేంకటేశ్వర్లు, డెప్యూటీ ఈవోలు శ్రీమతి శాంతి, శ్రీ లోకనాథం, శ్రీ ఆర్ సెల్వం, సిఎంవో శ్రీమతి నర్మద, ఆల్ ప్రాజెక్టు లు పివో శ్రీ రాజగోపాల్, అన్నమాచార్య ప్రాజెక్టు శ్రీమతి లత, ఏఈవో శ్రీ ముని క ృషా?రెడ్డి, ఇతర అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

## సాంఘికసంక్షేమ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి



**ఏలూరు, మే, 27 :** సంక్షేమ వసతి గ ృహాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హెచ్చరించారు. స్థానిక ఏలూరు రైల్వే స్టేషన్ సమీపంలోని సాంఘిక సంక్షేమ శాఖ ఆద్వర్యంలోని కళాశాల బాలుర వసతి గ ృహాన్ని మంగళవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందరరేగా వసతి గ ృహం పరిసరాలు, టాయిలెట్లు కలెక్టర్ పరిశీలించి, అవి అద్వాన్న పరిస్థితులలో ఉండడం, వసతి గ ృహంలోని విద్యార్థుల వివరాల రిజిస్టర్ ను కలెక్టర్ పరిశీలించేందుకు ప్రయత్నించగా, అందుబాటులో లేదని సిబ్బంది తెలియజేయడంతో పై వసతి గ ృహం వార్డెన్, సహాయ సాంఘిక సంక్షేమ అధికారిపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సంక్షేమ వసతి గ ృహాల నిర్వహణకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నదని, అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపం కారణంగా నిర్మాణ సక్రమంగా జరగడంలేదన్నారు. జిల్లాలో 52 సాంఘిక సంక్షేమ వసతి గ ృహాలకు మరమ్మత్తు పనులు చేయించేందుకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, వెంటనే మరమ్మత్తులు పూర్తిచేసి, టాయిలెట్లు సక్రమంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని, తాను మళ్ళీ ఆకస్మిక తనిఖీకి వస్తానని, అప్పుడు కూడా ఎటువంటి పరిస్థితులే ఉంటె సంబంధిత సిబ్బందిని సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు. వసతి గ ృహంలో స్వఛమైన త్రాగునీరు, మెనూ ప్రకారం భోజనం అందించాలని, ప్రభుత్వం విద్యార్థులకు అందించే దుప్పట్లు, పుస్తకాలు, తదితర వస్తువులను అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ శేషగిరి, ఆర్ఐ నాయక్, సహాయసాంఘిక సంక్షేమ శాఖాధికారి డి.రమేష్,వార్డెన్ ఎస్. రాజబాబు, ప్రభ ృతులు పాల్గొన్నారు

## ఎస్ డి పి ఐపార్టీ కార్యాకర్తలకి వక్ఫ్ సవరణ చట్టం గురించి అవగాహన కార్యక్రమం.



**పల్లె వెలుగు వెలుగోడు:** పట్టణంలోఎస్ డి పి ఐ శ్రీశైలం అసెంబ్లీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాఎస్ డి పి ఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ మెంబర్ హుస్సేన్ పీరా గారు, మరియు ఎస్ డి పి ఐ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి అమీర్ ముల్లా గారు ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా ఎస్ డి పి ఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ మెంబర్ హుస్సేన్ పీరా గారు మాట్లాడుతూ వక్ొసవరణ చట్టం – 2025 భారత రాజ్యాంగానికి విరుద్ధమని, ఈ చట్టం ద్వారా మైనారిటీలైన ముస్లిం సమాజానికి కలిగే నష్టలను గురించి అవగాహన తెలియపరచడం జరిగింది, అదేవిధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు, అణగారిన వర్గాలకు స్వేఛ,న్యాయం, రక్షణ, సమానత్వం మరియు భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ముందు వరుసలో ఉండి పోరాడాలని పిలుపునిచ్చారు. ఎస్ డి పి ఐ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి అమీర్ ముల్లా గారు మాట్లాడుతూ ఎస్ డి పి ఐ పార్టీ భారతదేశంలోని ప్రజలందరి హక్కుల కోసం పని చేస్తున్నది పార్టీ అభివ ృద్ధి కొరకు, దేశ రాజంగ్య రక్షణ కొరకు ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడిగా పని చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీశైలం అసెంబ్లీ నాయకులు మరియు బ్రాంచ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## పెసరవాయి గ్రామం లో ఫ్లోరోసిస్ వ్యాధి స్క్రీనింగ్ పరీక్షల కోరకు ఫ్లోరోసిస్ వ్యాధిపై ఆరోగ్య సిబ్బంది కి శిక్షణ కార్యక్రమం మరియు గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు



నంద్యాల మరియు కర్నూలు జిల్లా ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ డాక్టర్ జి సుధాకర్ అద్వర్యం లో ఫ్లోరోసిస్ వ్యాధిస్క్రీనింగ్ పరీక్షల కోరకు ఫ్లోరోసిస్ వ్యాధిపై కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ షేక్ అలీ బాషా , బహుళ ప్రయోజన ఆరోగ్య సహాయకురాలు దేవ కుమారి మరియు ఆశా లకు శిక్షణ కార్యక్రమం పెసరవాయి గ్రామం సచివాలయం లో నిర్వహించడం జరిగింది. దీనిలో బాగం గా ఫ్లోరోసిస్ అనే వ్యాధి రెండు రకాలుగా ఉంటుందని తేలిపారు. వీటిలో మొదటిది దంతాలకు సంబంధించినది. ఫ్లోరోసిస్ వ్యాధి వల్ల పళ్లమీద అడ్డంగా పసుపు రంగు గీతలు ఏర్పడటం జరుగుతుంది, అంతే కాకండా చాక్ పీస్ రంగు లోకి మరడం లోకి మరడం, గుంటలు గుంటలు ఏర్పడటం, బ్లాక్ లేదా బ్రౌన్ కలర్ లో మచ్చలు ఏర్పడటం,చిగురులు నల్లగా అయిపోవటం, చివరగా పిప్పిపళ్ళు గా మారిపోవటం జరుగుతుంది. దీని వలన తలనొప్పి రావడం, ఈతరులతో కలవకపోవటం, పిప్పి పళ్లు ఉన్నవాళ్ళు సరైనా పౌష్టికాహారం తీసుకోలేరు. పోషకాహార లేమి తో చాల వ్యాధులకు గురవుతారు. ఈ కారణాల వల్ల పాఠశాల కి వెళ్ళేవారి సంఖ్య తగ్గుతుంది. దీని వలన నిరక్షరాస్యత రేటు పెరిగి జాతీయ ఆర్థికాభివ ృద్ధి మీద దెబ్బపడుతుంది అని ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ తేలిపారు. రెండావది ఎముకలకు సాంబదించిన ఫ్లోరోసిస్. ఇది శరీరం లోని కీళ ృ నీ దెబ్బ తీస్తుంది. ముఖ్యమైన మెడ, వెన్నెముక, చేతులు భాగాలు గట్టిగ మారి కదలికలను కోల్పోతాయి. అంతే కాకండా దొడ్డి కాళ్లు రావడం జరుగుతుంది. ఈ వ్యాధిని నివరించాలి అంటే మినరల్ వాటర్ ను తాగడం, కాల్షియం, విటమిన్ సి , ఇ, జింక్ ఉన్న ఫుడ్స్ ని తినాలి అని జిల్లా ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ డాక్టర్ జి సుధాకర్ తెలిపారు.

## వైయం ఆర్ కాలనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు కుష్ట వ్యాధి గ్రస్తులకు ఎం సి ఆర్ చెప్పులు వైద్య అధికారి నల్లబెల్లి హిమబిందు పంపిణీ చేశారు



**ప్రొద్దుటూరు నంది పత్రిక ప్రతినిధి మే 27** వై యమ్ ఆర్ కాలనీ నందు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు కుష్ట వ్యాధిగ్రస్తులకు ఎం సి.ఆర్, చెప్పులు వైద్యాధికారి. నల్ల బల్లి హిమబిందు పంపిణీ చేశారు. డి.పి.ఎం.వో. శివ శంకరయ్య మాట్లాడుతూ మైక్రో సెల్లులార్ రబ్బర్తో తయారు చేసిన చెప్పులు, వీటిని ఉపయోగించడం వలన కుష్ట వ్యాధిగ్రస్తులకు అరికాళ్లలో పుండ్లు రాకుండా మరియు ముల్లులు కాలికి గుచ్చుకోకుండా సహాయపడటమే కాకుండా అరికాలలో మంటలు రాకుండా నివారిస్తాయి అనితెలిపారు. వ్యాధి గ్రస్తులకు పాదాలకు స్పర్శ ఉండదు అన్నారు. మన ప్రొద్దుటూరు పట్టణంలోని 6 అర్బన్ హెల్త్ సెంటర్లపరిధిలో 37 మంది వ్యాధి గ్రస్తులకు %వీజ=% చెప్పులు ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ %వీ. ఎ%. సుబ్బారెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ శోభారా ణి పాల్గొన్నారు.

## యోగ వల్ల శారీరక మానసిక ఆరోగ్యం



**బనగానపల్లె మే 27 పల్లె వెలుగు** ప్రభుత్వ డిగ్రీ కళాశాల బనగానపల్లెలో ఉన్నత విద్యాశాఖ ఆదేశాల మేరకు మే 21 నుండి జూన్ 21 వరకు కళాశాలలో యోగాసనాలను విద్యార్థులకు నేర్పిస్తున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ లలిత ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి యోగా విశిష్టతను తెలిపారు .యోగ అనేది జీవితంలో ఒక భాగం అని దానిని నిత్యం ఆచరించడం ద్వారా శారీరక మానసిక ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందవచ్చని తెలిపారు. అనేక వ్యాధులను నయం చేసే ఆసనాలు యోగాలో ఉన్నాయని తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని కళాశాలలో నెలరోజులపాటు ఒకే భూమి- ఒకే ఆరోగ్యం కోసం యోగ అనే నినాదంతో కళాశాలలో యోగా శిక్షణ విద్యార్థులకు అందించడం జరుగుతున్నది. విద్యార్థులలో యోగా పట్ల అభిరుచిని పెంపొందించేందుకు అనే కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నది. యోగ పై సమావేశాలు, శిక్షణ, పోటీలు జరుగుతున్నవి. దీనిలో భాగంగా ఈరోజు డిగ్రీ కళాశాలలో యోగా మాస్టర్ తిరుపాలయ్య ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు యోగాసనాలు చేయించడం జరిగింది తిరుపాలయ్య మాట్లాడుతూ యోగా మానసిక శారీరక అభివ ృద్ధికి తోడ్పడుతుందని యోగ వల్ల విద్యార్థులలో జ్ఞాపకశక్తిని పెంపొందించవచ్చని, అలాగే మానసిక ప్రశాంతతను పొందవచ్చని తెలిపారు.

## సబ్ జైల్ ను తనిఖీ చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి



**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 27పల్లె వెలుగు** పట్టణంలోని సబ్ జైల్ ను మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి బి.లీలా వేంకటశేషాద్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంధరరేగా ఆయన ఖైదీలతో మాట్లాడుతు ఏమైన సమస్యలు ఉంటే తమ ద ృష్టికి తీసుకుని రావాలన్నారు. న్యాయవాదిని పెట్టుకోలేని నిరుపేదలకు ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం సబ్ జైలు రికార్డులను, ఖైదీలకు ఇచ్చే ఆహారం మెను ప్రకారం ఇస్తున్నారా లేదా అని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సబ్ జైలు సూపరిండెంట్ షెల్వంత్, ప్యానల్ అడ్వకేట్ లార్డ్ వర్డ్ వర్స్ మోహన్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగ మస్తాన్ పాల్గొన్నారు.

## ఈనెల 30న వైకాపా కార్యవర్గ సమావేశం జయప్రదం చేయండి: మండల కన్వీనర్ త్రిలోక్నాథ్



**అమరాపురం పల్లె వెలుగు మే 27:** ఈనెల 30వ తారీఖున శుక్రవారం ఉదయం 9 గంటలకు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుల కార్యవర్గ సమావేశం మండల కేంద్రంలోని చెరువు కట్ట ఆంజనేయ స్వామి దేవస్థానం గౌడనకుంట రోడ్డు సమీపాన ఏర్పాటు చేయడం జరుగుతోందని వైకాపా మండల కన్వీనర్ త్రిలోక్నాథ్ ఓ ప్రకటనలో తెలిపినారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మడకశిర నియోజకవర్గం ఇంచార్జ్ ఎస్ ఎల్ ఈరలకప్ప హాజరవుతారన్నారు. కావున అమరాపురం మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు, మండల కమిటీ సభ్యులు, రాష్ట్ర జిల్లా కమిటీ సభ్యులు, అన్ని కులాల కార్పొరేషన్ మాజీ డైరెక్టర్లు, మాజీ అనుబంధ కమిటీ సభ్యులు, మాజీ డీలర్లు, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్లు మండలంలోని సీనియర్ నాయకులు అమరాపురం మండలంలోని 11 పంచాయతీ పరిధిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తప్పనిసరిగా హాజరై పార్టీ సమావేశాన్ని జయప్రదం చేయవలసిందిగా ప్రతి వైకాపా కార్యకర్త హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు.

## రాష్టమంతటా పసుపు వర్ణ శోహితం టిడిపి నేతలు సూర రామ ,ఉల్లి వెంకటసుబ్బయ్య.



**శిరివెళ్ల :-** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా కడప పట్టణం లో నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమంలో భాగంగా రాష్ట్రమంతటా పసుపు వర? శోభితం రెపరెపలాడుతున్నదని శిరివెళ్ల మండల టిడిపి నేతలు సూర రామ, స్టేట్ వారియర్ నేత ఉల్లి వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. శిరివెళ్ల నుండి మండల టిడిపి కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారి ఆదేశాల మేరకు టిడిపి ప్రతినిధులు మహానాడు కార్యక్రమానికి హాజరు అయినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందరరేగా సూర రామ, ఉల్లి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ కడప పట్టణం పసుపు వర?ంగా మారిందని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఎన్టీఆర్ మరియు చంద్రన్న అభిమానులు భారీ ఎత్తున తరలి రావడం జరిగిందని ఈ సందరరేగా వారు పేర్కొన్నారు. 27, 28 తేదీలలో తెలుగుదేశం పార్టీ ప్రతినిధుల సమీక్ష సమావేశం జరుగుతుందని 29న కడప పట్టణం కిక్కిరిసిపోయేలా మహానాడు కార్యక్రమం నిర్వహిస్తారని ఈ సందరరేగా తెలియజేశారు.

## ఘనంగా శ్రీ శనేశ్వర స్వామి జయంతి వేడుకలు



**అమరాపురం పల్లె వెలుగు మే 27:** మండల కేంద్రంలో వెలసిన శ్రీ శనేశ్వర (శనిమహాత్మ) జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. స్వస్థ శ్రీ విశ్వ వాసు నామ సంవత్సరం వైశాఖ మంగళవారం ఉదయం స్వామివారికి సుప్రభాత సేవ, తైలాభిషేకం, పంచామ ృతాభిషేకం, ప్రాకారో త్సవము భక్తులు తెచ్చిన వివిధ పూలతో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు ప్రధాన అర్చకులు నరసింహ బట్టార్, హరీష్ బట్టర్ లచే జరిపించారు. అనంతరం మహా మంగళహారతి తీర్థ ప్రసాదాలను వినియోగించారు. ఈ సందరరేగా సాయంత్రం స్వామివారి ఉయ్యాలోత్సవ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నందీశ్వరస్వామికి విశేషపూజ



**శ్రీశైలం మే 27 పల్లె వెలుగు** లోక కల్యాణం కోసం దేవస్థానం (27.05.2025) ఆలయప్రాంగణంలోని నందీశ్వర స్వామికి (శనగల బసవన్న స్వామివారికి) విశేషార్చనలను నిర్వహించనున్నది. ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రక ృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమ ృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది.



## రక్తదానం చేసిన మహమ్మద్ కలామ్ గారికి ఫ్రెండ్స్ బ్లడ్ డోనార్స్ ఫౌండేషన్ తరూపునా సలాం



**కర్నూలు పల్లె వెలుగు ప్రతినిధి మే 27** కర్నూల్ మెడికవర్ హాస్పిటల్ లో ఉన్నటువంటి నాగమ్మ అనే పేసెంట్ కు ఎమర్జెన్సీ గా బ్లడ్ కావాలి అని చెప్తూనే, మీరు ముందుకు వచ్చి కర్నూల్ లోని అక్షయ బ్లడ్ బ్యాంక్ లొ రక్తదానం చేసినందుకు మీకు నా హ ృదయపూర్వక క ృతజ్ఞతలుఅలాగే నేను ఫోన్ చేసిన వెంటనే సకాలంలో స్పందించన మహమ్మద్ కలామ్ గారికి నా హృదయపూర్వక ధన్యవాదములు రక్తదానం చేద్దాం – ప్రాణధాతలు అవుదాం.జై రక్తదాత...జై జై రక్తదాత.. ఫ్రెండ్స్ బ్లడ్ డోనార్స్ ఫౌండేషన్ 8074033598

## మహానాడులో పాల్గొన్న టిడిపి నేతలు

**చిత్తూరు జిల్లా బ్యూరో, (పల్లె వెలుగు ) మే 27 :** కడపలో మంగళవారం జరిగిన మహానాడు మొదటి రోజు కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గంలోని రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి, కుప్పం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు జే ఎం సి మురళి, ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, కుయిల్, చాంద్ భాషా తదితరులు పాల్గొన్నారు.



## యోగాతో రోగాలు మాయం.. హౌసింగ్ పీడీ హరి గోపాల్



**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 27 పల్లె వెలుగు** ప్రతి వ్యక్తి దైనందిన జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని ఆళ్లగడ్డ మండల స్పెషల్ ఆఫీసర్,హౌసింగ్ పీడీ హరి గోపాల్ తెలిపారు. ఆళ్లగడ్డ లోని డాక్టర్ రామలింగారెడ్డి కళ్యాణమండపంలో మంగళవారం యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా నిర్వహించిన యోగా కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. మండల తహశీల్దార్ జ్యోతి రత్నకుమారి మాట్లాడుతూ యోగా వల్ల ఆరోగ్యంతో పాటు మానసిక, శారీరక ఉల్లాసం లభిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగ సాధన శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. ఎంపీడీవో మహబూబ్ ఖాన్ మాట్లాడుతూ మనదేశంలో పూర్వ కాలం నుండి యోగ ఒక అభ్యాసంగా ఉండేదని మునులు మహర్షులు యోగాతో సంపూర? ఆయువును ఆరోగ్యాన్ని పెంపొందించుకున్నారని ఆయన తెలిపారు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర నలుమూలల నుండి 'మహానాడు' కార్యక్రమానికి వచ్చే వాహనాలకు ప్రత్యేకంగా పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు

**కడప జిల్లా ఇంచార్జ్ పల్లె వెలుగు ప్రతినిధి మే 27** నిర్దేశించిన ప్రదేశాల్లోనే వాహనాలు పార్కింగ్ చేసి పోలీస్ శాఖకు సహకరించాలి వాహనదారులకు జిల్లా ఎస్.పి శ్రీ ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ గారి సూచన కడప మే 27: ఈ నెల 27, 28, 29 తేదీలలో సి.కె దిన్నె పరిధిలోని పబ్బాపురంలో జరుగుతున్న 'మహానాడు' కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి వచ్చే వాహనాలకు ప్రత్యేకంగా పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్.పి శ్రీ ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ గారు ఒక ప్రకటనలో తెలిపారు. వాహనదారులు నిర్దేశించిన పార్కింగ్ ప్రదేశాల్లోనే వాహనాలు నిలిపి పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా ఎస్.పి గారు విజ్ఞప్తి చేశారు. 27, 28 , 29 తేదిలలో వాహనాల దారి మళ్ళించడం జరుగుతుందన్నారు. 27, 28 తేదిలలో ఉదయం 7 గంటల నుండి రాత్రి 10 గంటల వరకూ, 29 న ఉదయం 6 గంటల నుండి మరుసటి రోజు అనగా 30 న ఉదయం 6 గంటల వరకూ ట్రాఫిక్ మళ్లింపు అమలులో ఉంటుందని జిల్లా ఎస్.పి గారు తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ మళ్లింపు సమయాల్లో నిర్దేశించిన మార్గాలలో గమ్యస్థానాలకు చేరుకోవాలని జిల్లా ఎస్.పి గారు సూచించారు. హిందూపురం, కదిరి, ధర్మవరం, పులివెందుల వయా వేంపల్లి, పెండ్లిమర్రి మీదుగా వచ్చే వాహనాలు సాక్షి సర్కిల్ చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్లేస్ %--ౄ 2,3,5ౕ శ్రీౄ%13 లో వాహనాలు నిలపాలి. అనంతపురం, గుత్తి, తాడిపత్రి, గుంతకల్, కళ్యాణదుర్గం ప్రాంతాల నుండి వచ్చే వాహనాలు వయా కొండాపురం, ముద్దనూరు, ఎర్రగుంట్ల, కమలాపురం మీదుగా వస్తూ సాక్షి సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్లేసులు 13 లో వాహనాలను పార్కింగ్ చేయాలి. కర్నూలు, నంద్యాల, ఆదోని, ఎమ్మిగనూరు, మొదలైన ప్రాంతాల నుండి వచ్చు వాహనాలు వయా మైదుకూరు, చెన్నూరు, 'ఇర్కాన్' సర్కిల్ మీదుగా పులివెందుల రోడ్డులోని 'సాక్షి' సర్కిల్ చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్లేసులు %ౠ2, 3, 5ౕ శ్రీౄ%13. లో వాహనాలు నిలపాలి. శ్రీకాకుళం జిల్లా, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, తూర్పు గోదావరి జిల్లా, పశ్చిమగోదావరి, ఏలూరు, డా.బి. ఆర్. అంబేద్కర్, కోనసీమ, కాకినాడ, ఎన్.టి.ఆర్. గుంటూరు, పల్నాడు, బాపట్ల ప్రాంతాల నుండి వచ్చే వాహనాలను వయా మైదుకూరు, చెన్నూరు, ఇర్కాన్ సర్కిల్ మీదుగా 'సాక్షి' సర్కిల్ చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్లేస్ లు - %ౠ2,3, 5ౕ శ్రీౄ%13 లలో పార్కింగ్ చేయాలి. చిత్తూరు, తిరుపతి, రాజంపేట, రైల్వే కోడూరు, శ్రీకాళహస్తి, నెల్లూరు, ప్రకాశం జిల్లాల నుండి వచ్చే వాహనాలు వయా రాజంపేట, నందలూరు, ఒంటిమిట్ట, భాకరాపేట, డి.టి.సి సర్కిల్ మీదుగా ఊటుకూరు వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్లేస్ లు %ౠ15ౕ శ్రీౄ%28 లలో పార్కింగ్ చేయాలి. నెల్లూరు, ప్రకాశం జిల్లాల నుండి వచ్చే వారు వయా బద్వేలు, సిద్దవటం, భాకరాపేట, డి.టి.సి సర్కిల్ మీదుగా ఊటుకూరు వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్లేస్ లు %ౠ15ౕ శ్రీౄ%28 లలో పార్కింగ్ చేయాలి. రాయచోటి, కలికిరి, పీలేరు, మదనపల్లి, చిత్తూర్, పుంగనూరు, కుప్పం, పలమనురు ప్రాంతాల నుండి వచ్చు వాహనాలు ఉటుకూరు సర్కిల్ నుండి భారత్ ఇంజనీరింగ్ కాలేజీ మధ్య ఉన్న అనగా కడప %--% రాయచోటి రోడ్ నందు %ౠ29 ౕశ్రీౄ%35 లలో పార్కింగ్ చేయవలెను. ఇతర ప్రాంతాలకు వెళ్ళేభారీ వాహనాల దారి మళ్లింపు: మహానాడు ప్రాంగణం కాకుండా ఇతర ప్రాంతాలకు వెళ్ళే భారీ రవాణా వాహనాలైన లారీలు, ట్రక్కులు, టిప్పర్లు, టాంకర్ లు, తదితర రవాణా వాహనాలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వేరే మార్గం గుండా వెళ్ళేలా చర్యలు తీసుకున్నట్లు జిల్లా ఎస్.పి గారు తెలిపారు.




**వివరాలు:** ఎర్రగుంట్ల నుండి తిరుపతి, చెన్నై వైపు పోవు వారి భారీ రవాణా వాహనాలను వయా ఎర్రగుంట్ల, వి.ఎన్ పల్లి, వేంపల్లి, లక్కిరెడ్డి పల్లి, రాయచోటి మీదుగా వెళ్ళాలి. చిత్తూరు, రాయచోటి నుండి ఎర్రగుంట్ల వైపు వచ్చే భారీ రవాణా వాహనాలు వయా రాయచోటి, లక్కిరెడ్డి పల్లి, వేంపల్లి, వి.ఎన్ పల్లి, కమలాపురం మీదుగా వెళ్ళాలి. కర్నూలు వైపు నుండి రాయచోటి వైపు వచ్చే భారీ వాహనాలను మైదుకూరు నుండి దారి మళ్ళించి వయా మైదుకూరు, కమలాపురం, వి.ఎన్ పల్లి, వేంపల్లి, లక్కిరెడ్డి పల్లి, రాయచోటి మీదుగా వెళ్ళాలి. జిల్లా పోలీస్ కార్యాలయం, కడప.

# నెల రోజుల్లో కొత్త అక్రిడిటేషన్లు.

## తక్షణమే ఉన్న కార్డుల గడువు పొడిగింపు కు ఉత్తర్వులు ఏపీయూడబ్ల్యూజే నేతలకు ఐ అండ్ పీఆర్ డైరెక్టర్ హిమాన్షు శుక్లా హామీ

వచ్చే నెల రోజుల్లో గా అర్హులైన జర్నలిస్టులు అందరికీ కొత్త అక్రిడిటేషన్లు మంజూరు చేస్తామని, ప్రస్తుతం ఉన్న కార్డులు రెన్యువల్ చేస్తామని ఐ అండ్ పి ఆర్ డైరెక్టర్ హిమాన్షు శుక్లా చెప్పారు. అక్రిడేషన్ల గడువు పొడిగింపు, కొత్త కార్డులు మంజూరు తదితర అంశాలపై మంగళవారం మధ్యాహ్నం సమాచారం శాఖ డైరెక్టర్ హిమాంశు శుక్లా గారిని ఏపీయూడబ్ల్యూజే నాయకులు కలిశారు. ప్రస్తుతం ఉన్న అక్రిడేషన్ ల గడువు ఈ నెలాఖరుతో ముగుస్తున్న నేపథ్యంలో వాటిని తక్షణమే రెన్యువల్ చేయాలని, ఈనెల 30,31 తేదీలు ఆర్టీసీ కి సెలవు దినాలు అయినందున తక్షణమే బస్ పాస్ లు రెన్యువల్ కు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే మరోసారి అక్రిడిటేషన్ పొడిగింపు కు అవకాశం లేకుండా రెగ్యులర్ గా ఇచ్చే కొత్త అక్రిడేషన్ల ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలని డైరెక్టర్ ను కోరారు. దీనిపై స్పందించిన డైరెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ ఈ రోజే అక్రిడేషన్ల గడువు పొడిగింపు ఫైలు పంపిస్తామని చెప్పారు. అలాగే జర్నలిస్టులు ఇబ్బంది పడకుండా ఈనెల 30వ తేదీ లోపే బస్ పాస్ లు రెన్యువల్ చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రెండు లేక మూడు నెలల కాలానికి అక్రిడేషన్ల రెన్యువల్ చేస్తామని, అయితే ఈలోపే రెగ్యులర్ అక్రిడేషన్ల ప్రక్రియ కూడా నెల రోజుల్లోగా పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అక్రిడేషన్లపై నియమించిన మంత్రుల కమిటీలు రెన్యువల్ బలోపేతం చేయాలని సుకున్న నెల పొడిగా మంత్రుల కమిటీ కూడా దీనిపైన ఇప్పటికే పలు దఫాలుగా చర్చలు జరిపిందని, త్వరలో నే అక్రిడిటేషన్ కమిటీ జీవో వెలువడుతుందని శుక్లా తెలిపారు.

# మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి.






## యువత, విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా చూడాలి. అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి.

**ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు మే 27** మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, యువత, విద్యార్థులు మత్తుపదార్ధాల బారిన పడకుండా చూడాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి. అన్నారు.మంగళవారం కలెక్టరేట్ వీడియో కానాఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి. జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం ను నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో పని చేస్తూ ములుగు జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు. డ్రగ్స్ మూలాలను పెకిలించి వేయాలని పేర్కొన్నారు. కళాశాలలు, వివిధ వసతి గృహాలను సందర్శించాలని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి పెదదోవ పట్టకుండా చూడాలని ఆదేశించారు. విద్యార్థులు డ్రగ్స్ బారిన పడిన పడకుండా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై కూడా ఉందన్నారు. మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేయాలని తెలిపారు. రానున్న రోజుల్లో మాదకద్రవ్యాల నియంత్రణకు మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. డ్రగ్స్ నిర్మూలన కిట్లను తెప్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ అధికారులు మాదకద్రవ్యాల నిర్మూలనకు తీసుకున్న చర్యలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డి సి ఆర్ బి డి ఎస్ పి కిషోర్, మాదకద్రవ్య ఎస్ ఐ సురేష్, డి ఎం అండ్ హెచ్ ఓ గోపాల్ రావు, సూపరింటెండెంట్ %ౠౚజ% హాస్పిటల్, బిసి డెవలప్మెంట్ ఆఫీసర్, ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్,జిల్లా మైనారిటీ వాలెఫేర్ ఆఫీసర్, జిల్లా నిషేధం %ు% ఎక్సైజ్ ఆఫీసర్, ప్రిన్సిపాల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తీర్థ యాత్రలకు వెళ్ళే వారికోసం రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది.

**ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు మే 27:** తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం జూన్ 14 వ తేదీ నుండి జూలై 13వ తేదీ వరకు రెండు ప్యాకేజీలుగా ప్రత్యేక రైళ్లను హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నట్లు ఐ ఆర్ సి టి సి టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ డి ఎస్ జి పి కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. యాత్రకి సంబంధించిన వివరాలు వెల్లడించారు.

ప్యాకేజీ 1: (గంగా రామాయణ పుణ్య క్షేత్ర యాత్ర-%ౙజ్డీ+44): %ఈ యాత్రలో (కాశీ/వారణాసి / అయోధ్య / నైమిశారణ్య / ప్రయాగరాజ్ / శృంగవర్పూర్ ప్రాంతాలు దర్శించవచ్చు. ఈ యాత్ర జూన్ 14 వ తేదీన ప్రారంభమై 22 వ తేదీ వరకు ఉంటుంది. దీనికి ఒక్కొక్కరికి సాధారణ టికెట్టు ధర 16200, 3 ఏసీ ధర 26500, 2 ఏసీ ధర 35000 ఉంటుంది. . ఈ యాత్ర సికింద్రాబాద్ ,భువనగిరి, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, విజయవాడ, ఏలూరు రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి ,విజయనగరం,పలాస,బరంపూర్,భువనేశ్వర్.మీదుగా.వెళు ంది.

ప్యాకేజీ 2: (ఐదు జ్యోతిర్లింగ యాత్ర %--ౙజ్డీ+%43): ఉజ్జయిని (మహాకాళేశ్వర్ %--% ఓంకారేశ్వర్) %--% త్రయంబకేశ్వర్ - భీమశంకర్ %--% ఘృష్ణేశ్వర్). ఈ యాత్రలో మహాకాళేశ్వర్ / ఓంకారేశ్వర్ / త్రయంబకేశ్వర్ / భీంశంకర్ / ఘృష్ణేశ్వర్ / ఎల్లోరా / మౌవ్/ నాగ్పూర్ ప్రాంతాలు సందర్శించవచ్చు. ఈ యాత్ర జూలై 05 వ తేదీన ప్రారంభమై 13 వ తేదీ వరకు ఉంటుంది. దీనికి ఒక్కొక్కరికి సాధారణ టికెట్టు ధర 14700, 3 ఏసీ ధర 22900, 2 ఏసీ ధర 29900 ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ కామారెడ్డి నిజామాబాద్ ధర్మాబాద్ నాందేడ్ ముద్ఖేడ్ మరియు పూర్ణా మీదుగా వెళ్తుంది.

సౌకర్యాలు: రైలు, బస్సు, హోటల్, అన్ని భోజనాలు (ఉదయం అల్పాహారం, భోజనం మరియు రాత్రి భోజనం), వాటర్ బాటిల్ మరియు టూర్ ఎస్కార్ట్ సేవలతో సందర్శనా స్థలాలు, (అదనపు ఖర్చు లేదు), ప్రయాణ బీమా, ఇన్సూరెన్స్ అలాగే రైల్వే స్టేషన్ నుండి దేవాలయాలకు ప్రయాణం పూర్తిగా ఉచితం. ప్రతి రైలు లో 718 మంది ప్రయాణికులు ఉంటారు. ప్రతి 70 మందికి ఇద్దరు కోర్డినేటర్లు అందుబాటులో ఉంటి అన్ని సౌకర్యాలు సమకూరుస్తారు. కోచ్ కి ఒక సెక్యూరిటీ గార్డ్ అలాగే రైలు లో సీసీ కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని తెలియజేశారు. టికెట్ బుక్ చేసుకోవాలి అనుకునే వారు వివరాలకు 9701360701,9281030712,9281495845,928103 0749,9281030750 లకు సంప్రదించాలని మరిన్ని వివరాలకు %ఙఙఙ.ఙఱతీషఞతీఱంఎఽఞఽ.ఎఠౕఽ వెబ్సైట్ ని సంప్రదించాలని తెలిపారు.

డి.ఎస్.జి.పి కిషోర్ జాయింట్ జనరల్ మేనేజర్ ఐఆర్సిటిసి - టూరిజం




# ఉచిత పెదవి మరియు అంగిలి చీలిక శస్త్ర చికిత్స శిబిరం

## పిల్లల చిరునవ్వును తిరిగి తెచ్చేందుకు మీ అడుగు ముందుకేయండి

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 27** తేదీ: 28-5-2025 సమయం: ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 3:00వరకు ఈ శిబిరంలో లభించే ఉచిత సేవలు: పెదవి / అంగిలి చీలిక పై నిపుణుల వైద్య సలహా అవసరమైన వారికి ఉచిత శస్త్రచికిత్స ఫాలో–అప్ సేవలు మరియు మందులు నిపుణులైన ప్లాస్టిక్ సర్జన్లు మరియు వైద్య బృందం పర్యవేక్షణ ఎవరు హాజరు కావచ్చు? పుట్టుకతో పెదవి లేదా అంగిలి చీలిక సమస్య ఉన్న చిన్న పిల్లలు 1–18 %ఎముకీం **సంప్రదించాల్సిన ఫోన్ నంబర్:** 9133209700 ఈ అవకాశాన్ని వదులుకోకండి %--% ముందుగా నమోదు చేసుకోండి! పిల్లల చిరునవ్వు మీ చేతుల్లో ఉంది.

# యోగా తప్పనిసరిగా సాధన చేయాలి: ఎంపీడీవో రామారావు




**అమరావురం పల్లె వెలుగు మే27:** మండలంలోని అన్ని గ్రామాల్లో యోగాంధ్ర సాధన కార్యక్రమం తప్పక చేయించాలని ఎంపిడిఓ రామారావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమ నిర్వహణకు సంబంధించి స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులు మరియు సచివాలయం సిబ్బందితో ఆయన మాట్లాడుతూ జూన్ 21 వరకు ఆయా గ్రామాల్లో అధికారులు 10 మంది యువకులను పోగుచేసి యోగాంధ్ర సాధన చేయించాలని ఎంపీడీవో రామారావు కోరారు. యోగ పై అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. యోగా సాధన చేయడం ద్వారా ప్రజలకు మానసిక, ప్రశాంతత వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ కార్యకర్తలు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# మహానాడు కార్యక్రమంలో కనకవీడు టిడిపి నాయకులు



**నందవరం పల్లె వెలుగు మే 27** నందవరం మండలంలో కనకవీడు టిడిపి నాయకులు మహానాడు మే 27 28 29 తెలుగుదేశం వేదుక ప్రతి కార్యకర్త ఇంట్లో పండుగ కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి విజయవంతం చేయడానికి పోయిన గ్రామ టిడిపి నాయకులు యూనిట్ ఇన్చార్జి దబ్బా ఈరన్న , ఉత్తనూర్ లక్ష్మన్న, కురువ మునిస్వామి, మల్లయ్య గారి ఈరన్న, హెూటల్ పరమేష్, వెంకటేష్, పేట సామిల్ పాల్గొన్నారు

# భారతదేశం తరపున ఏషియన్ ఉమెన్ పవర్ లిఫ్టింగ్ లో షేక్. షబీనాకు 8 గోల్డ్ మెడల్స్



**స్పోర్ట్స్ న్యూస్ మే 27 పల్లె వెలుగు ప్రతినిధి** ఆమెకు అంతర్జాతీయ గర్వకిరీటం: మీడియా మౌనం? కే యల్ యూనివర్సిటీకి ప్రాతినిధ్యం వహిస్తూ తెనాలికి చెందిన షేక్ షబీనా ఏషియన్ జూనియర్, యూనివర్సిటీ పవర్లిఫ్టింగ్ పోటీల్లో 84 కేజీ విభాగంలో 8 బంగారు పతకాలు గెలిచింది. దేశం తరుపున గెలిచిన ఈ విజయంకు మతాన్ని కారణంగా చూపుతూ ప్రధాన మీడియా పట్టించుకోలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. "నాలుగు కాదు, 80 గోల్డ్స్ గెలిచినా చూపించరు" అని పేర్కొంది. ఆమె విజయంపై సోషల్ మీడియాలో ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. షబీనా తపన, తెలుగువారి గౌరవాన్ని అంతర్జాతీయ స్థాయిలో చాటింది.

# తెనాలిలో జరిగిన పోలీసుల దారుణ సంఘటన లో తక్షణ చర్య తీసుకోవాలని మానవ హక్కుల కమిషన్ డిమాండ్ చేసింది





**తెనాలి మే 27 పల్లె వెలుగు ప్రతి నిధి** గుంటూరు జిల్లా తెనాలి పట్టణంలో ముగ్గురు దళిత యువకులపై పోలీసుల దౌర్జన్యం ఆరోపణల నేపథ్యంలో తక్షణ చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అంతర్జాతీయ మానవ హక్కుల పరిరక్షణ కమిషన్ (%ఽౚౚజ%) ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్కు బలమైన లేఖ రాసింది. ఆంధ్రప్రదేశ్లోని %ఽౚౚజ% మానవ హక్కుల సెల్ రాష్ట్ర అధ్యక్షుడు పట్టన్ ఫిరోజ్ ఖాన్ పంపిన లేఖ ప్రకారం, ముగ్గురు యువకులపై పట్టపగలు పోలీసు అధికారులు బహిరంగ రహదారిపై దాడి చేసినట్లు సమాచారం. సోషల్ మీడియా మరియు వార్తా వేదికలలో వెలుగులోకి వచ్చిన ఈ సంఘటన, సమాజంలోని వివిధ వర్గాలలో ప్రజల ఆగ్రహాన్ని మరియు భయాన్ని రేకెత్తించింది. "ఇది ప్రాథమిక మానవ హక్కులను తీవ్రంగా ఉల్లంఘించడం మరియు "పోలీసు అధికారాన్ని స్పష్టంగా దుర్వినియోగం చేయడం" అని లేఖలో పేర్కొన్నారు. చట్టపరమైన ప్రక్రియ చాలా ముఖ్యమైనదే అయినప్పటికీ, దర్యాప్తు లేకుండా హింసను ఆశ్రయించడం ఆమోదయోగ్యం కాదని %ఽౚౚజ% నొక్కి చెప్పింది. ఆ సంస్థ అనేక డిమాండ్లను ముందుకు తెచ్చింది, వాటిలో ఇవి ఉన్నాయి: దాడికి పాల్పడిన పోలీసు అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి. ఈ సంఘటనపై స్వతంత్ర, ఉన్నత స్థాయి దర్యాప్తు. నేరస్థుల నేరాలను నమోదు ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులపై కేసులు. గౌరవనీయులైన హైకోర్టు ఈ సంఘటనను సుమోటోగా విచారణకు స్వీకరించింది. న్యాయం జరిగేలా రాష్ట్ర హెూం మంత్రి మరియు జిల్లా అధికారుల జోక్యం. ఆ లేఖ ప్రతులను ఆంధ్రప్రదేశ్ హెూం మంత్రి, ఇన్స్పెక్టర్ జనరల్ (సదరన్ జోన్) మరియు గుంటూరు జిల్లా పోలీసు సూపరింటెండెంట్కు కూడా పంపారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులపై కేసులు. గౌరవనీయులైన హైకోర్టు ఈ సంఘటనను సుమోటోగా విచారణకు స్వీకరించింది. న్యాయం జరిగేలా రాష్ట్ర హెూం మంత్రి మరియు జిల్లా అధికారుల జోక్యం. ఆ లేఖ ప్రతులను ఆంధ్రప్రదేశ్ హెూం మంత్రి, ఇన్స్పెక్టర్ జనరల్ (సదరన్ జోన్) మరియు గుంటూరు జిల్లా పోలీసు సూపరింటెండెంట్కు కూడా పంపారు.

# భూముల సర్వేలో సర్వేయర్ల పాత్ర కీలకం.





## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు ) మే 27:** భూముల సర్వేలో సర్వేయర్ల పాత్ర ముఖ్యమైనదని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నిర్వహించిన లైసెన్స్ సర్వేయర్ల ధ్రువపత్రాల పరిశీలన, సామగ్రి పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ నెల 26 నుండి జూలై 26 వరకు లైసెన్స్ సర్వేయర్లకు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. వివిధ సందరాలేలో నిర్వహించే సర్వే సమయంలో సర్వేయర్ల పాత్ర మరువలేనిదని అన్నారు. భూములకు సంబంధించి సర్వేయర్లు వివిధ రకాల సర్వే నిర్వహించాల్సి ఉంటుందని, ప్రభుత్వ భూముల సర్వే, అసైన్డ్ భూముల సర్వే, ప్రాజెక్టుల సందరరేగా భూసేకరణకు సంబంధించి నిర్వహించే సర్వే , ఎఫ్ లైన్ సర్వే వంటి సర్వేల సమయంలో సర్వేయర్లు ముఖ్యపాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. ప్రత్యేకించి రెవెన్యూ కు సంబంధించి గ్రామాలు, మండలాల అంతర్గత సరిహద్దుల నిర?యం లో, అలాగే అంతర్గత సరిహద్దుల వివాదాల పరిష్కారానికి నిర్వహించే సర్వే విషయంలో సర్వేయర్లది కీలక పాత్ర అని అన్నారు. అందువలన సర్వేయర్లు శిక్షణకు హాజరై జాగ్రత్తగా అన్ని అంశాలను క్షుణ?ంగా విని అర్థం చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లైసెన్స్ సర్వేయర్ల కు సర్వే సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మంత్రులు, అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్.







**హాజరైన మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు, అన్ని జిల్లా కలెక్టర్లు**

**ధాన్యం సేకరణ, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి, రుతుపవనాలు, వానాకాలం పంటల సాగు అంశాలపై చర్చ.**

**వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు, అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష**

**ములుగు జిల్లా బ్యూరో:( పల్లె వెలుగు మే 27:** ఈసారి 15 రోజుల ముందే రుతుపవనాలు వచ్చాయి గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి అత్యధికంగా 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగింది ఇప్పటివరకు 90 శాతం ధాన్యం సేకరణ పూర్తయింది ఈ సందరరేగా అధికారులు, కలెక్టర్లను నేను అభినందిస్తున్నా రుతుపవనాలు ముందుగా రావడంతో మిగతా ధాన్యం సేకరించడం ఇబ్బందిగా మారింది ధాన్యం కొనుగోలు చేసి ఇప్పటి వరకు రైతులకు రూ. 12184 కోట్లు చెల్లించాం గతంలో ఎప్పుడూ లేని విధంగా ధాన్యం సేకరించిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నాం చేసిన మంచి పనిని చెప్పుకోకపోవడం వల్లే చిన్న చిన్న సంఘటనలు ప్రచారంలోకి వస్తున్నాయి కొన్నిచోట్ల రాజకీయ ప్రేరేపిత సంఘటనలు జరుగుతున్నాయి అనారోగ్యంతో రైతు చనిపోతే ధాన్యం కొనుగోలు వల్లనే అని దుష్ప్రచారం చేశారు కలెక్టర్లు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు వివరాలను వెల్లడించాలి

**కలెక్టర్లు ప్రో యాక్టివ్ గా ఉండాలి** వైఫల్యాలు ఉంటే సరిదిద్దుకోవాలి.. తప్పుడు ప్రచారం చేస్తే వివరణ ఇవ్వండి చిన్న చిన్న సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరించండి

ఒక్క నిముషం వృధా చేయొద్దు.. నిర్లక్ష్యం వహించొద్దు అవసరమైతే లోకల్ గోడాన్స్ హైర్ చేయండి మిల్లర్లు, దళారులు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకోండి ఈసారి 29 శాతం వర్షపాతం అధికంగా ఉంది సీజన్ ముందు రావడంతో వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి రైతులకు విత్తనాలు, ఎరువులు సిద్ధంగా ఉన్నాయి. పంటల వివరాలు, స్థానిక అవసరాలను గుర్తించి రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలి నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి అవసరమైతే అలాంటి వారిపై పీడీ యాక్ట్ పెట్టండి నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాలి కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలి జిల్లాలవారిగా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియనించుకోండిభూభారతి పేద రైతులకు చుట్టం భూభారతిపై అవగాహన సదస్సులు నిర్వహించాలి. భూభారతి చట్టాన్ని ప్రజలకు చేరువ చేయండి జూన్ 3 నుంచి 20 వరకు మూడో దశ రెవెన్యూ సదస్సులు నిర్వహించాలి

**ఇందిరమ్మ ఇండ్లు చాలా కీలకం** క్షేత్రస్థాయిలో బాగా జరగాలంటే అది కలెక్టర్ల చేతిలోనే ఉంది మండలస్థాయిలో ధరల నియంత్రణ కమిటీ వేయాలి మేస్త్రీ చార్జీలు, క్రషర్ ధరలను పర్యవేక్షించాలి ఉచిత ఇసుక కూపన్లు సకాలంలో సరఫరా చేయాలి ఇటుక తయారీ, సెంట్రింగ్ యూనిట్స్ ఏర్పాటుకు రుణాలు అందించండి క్షేత్ర స్థాయిలో ప్రాక్టికల్ సమస్యలను గుర్తించి పరిష్కరించాలి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో కొత్త టెక్నాలజీని వినియోగించుకోవాలి 29, 30 తేదీల్లో జిల్లాల ఇంచార్జ్ మంత్రులు సంబంధిత జిల్లాల్లో పర్యటించాలి జూన్ 1 నాటికి పూర్తి నివేదిక అందించాలి జూన్ 2న రాష్ట్ర ఆవిరావే దినోత్సవాన్ని అన్ని జిల్లాల్లో ఘనంగా నిర్వహించాలి.




# నెలవారి నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ డా.శబరిష్.పి ఐపిఎస్

**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు మే 27:** ములుగు జిల్లా కేంద్రం లోని కానారేన్స్ హాల్ లో జిల్లా ఎస్పీ డా.శబరిష్.పి,ఐపీఎస్ నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా ఎస్పీ ఈ నెలలో నమోదైన కేసుల వివరాలపై పోలీస్ స్టేషన్ ల వారీగా ఆరా తీసి, కేసులలో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా ప్రతి కేసులోనూ ఎప్పటికప్పుడు ఆన్లైన్లో ఫైల్ అప్డేట్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. రానున్నది వర్షాకాలమైనందున వరదలు వచ్చే ప్రదేశాలను గుర్తించి ముందస్తుగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైన ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉండాలని సూచించారు. అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. గోదావరి పరివాహక తీర ప్రాంత గ్రామాలలో అప్రమత్తంగా ఉంటూ, ఎల్లవేళలా పరిస్థితులను పర్యవేక్షిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు దొంగతనాలు, ఆర్థిక నేరాలలో ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా దర్యాప్తును ముమ్మరం చేయాలని, పోగొట్టుకున్న నగదు లేదా వస్తువులను బాధితులకు అప్పగించేలా కృషి చేయాలి అని ఆదేశించారు.

పాత కేసుల దర్యాప్తులో పురోగతిని పరిశీలించి,




త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని, బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే సీసీ కెమెరాలు ఏర్పాటుపై ప్రజలలో అవగాహన తీసుకొని వచ్చి కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాలపై ప్రజలలో అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. మహిళలపై జరిగే నేరాలలో వీలైనంత త్వరగా విచారణ చేసి పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలి అని ఆదేశించారు. యువత ఆన్లైన్ బెట్టింగ్ వలలో పడి మోసపోకుండా పోలీస్ స్టేషన్ ల వారీగా అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఎవరైనా ఆన్లైన్ బెట్టింగ్ ని ప్రోత్సహిస్తే వల్ల పైన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారి చేశారు. యువత, ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా సైబర్ క్రైమ్ నేరాలపై ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధి లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఐపీఎస్, డిసిఆర్బి డిఎస్పి కిషోర్ కుమార్, ములుగు డీఎస్పీ రవీందర్ , ఎస్ బి ఇన్స్పెక్టర్ శంకర్, సిఐ ఏటూరునాగారం శ్రీనివాస్ , సిఐ వెంకటాపురం కుమార్, సిఐ పస్రా రవీందర్, ఎస్ఐ ములుగు వెంకటేశ్వరరావు, ఎస్ఐ వెంకటాపూర్ సతీష్, ఎస్ఐ పస్రా కమలాకర్, ఎస్ఐ తాడ్వాయి శ్రీకాంత్ రెడ్డి, ఎస్ఐ ఏటూరునాగారం తాజుద్దీన్, ఎస్ఐ మంగపేట టీవీఆర్ సూరి, ఎస్సై కన్నాయిగూడెం వెంకటేష్, ఎస్ఐ వాజేడు రాజ్ కుమార్, ఎస్ఐ పేరూరు కృష? ప్రసాద్, ఎస్సై వెంకటాపురం తిరుపతి, డిసిఆర్బి ఎస్సై జగదీష్ మరియు ఐటీ కోర్ టీం, డిసిఆర్బి సిబ్బంది పాల్గొన్నారు.

# 44వ టీడీపీ మహానాడు మూడు రోజుల సంబరం మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.

**కడప చీఫ్ బ్యూరో మే 27 పల్లె వెలుగు** జిల్లా ఇన్చార్జి మంత్రి హోదాలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత.. మహానాడు ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, మంత్రి సవిత సహా పలువురు మంత్రులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వేదికపై ఆశీనులయ్యారు. ఈ సందరరేగా మంత్రి నారా లోకేష్, మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుతో మంత్రి సవిత మహానాడు నిర్వహణ, ఏర్పాట్లపై చర్చించారు. కడప మహానాడు లో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆళ్లగడ్డ ప్రతినిధి మే 27 నంది పత్రికఅంగరంగ వైభవంగా కడపలో జరిగిన పసుపు పండగ మహానాడులో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి



పాల్గొన్నారు ఈ సందరరేగా మంత్రులు ఎమ్మెల్యేలు పలువురు నాయకులు మాజీ మంత్రి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ను భూమా జగత్ రెడ్డిని ఆత్మీయ పలకరింపుతో పలకరించారు. మహానాడు విశేషాలు గురించి చర్చించుకున్నారు టిడిపి నాయకులు కార్యకర్తలు, భూమా అభిమానులు కడప మహానాడుకు తరలి వెళ్లారు.

# 03 పథకాలపై క్లారిటీ ఇచ్చిన సియం చంద్రబాబు

**బడి పెట్టె ముందు రోజు తల్లికి వందనం**

**ఆగస్టు 15న ఉచిత బస్సు ప్రయాణం**

**ఈ ఏడాది మూడు విడతలుగా అన్నదాత సుఖీభవ**



**కడపచీఫ్ బ్యూరో మే 27 పల్లె వెలుగు** తెలుగుదేశం పార్టీ కడపలో నిర్వహిస్తున్న మహానాడు వేదికన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఆగస్టు 15 అంటే స్వాతంత్ర దినోత్సవం నుండి మరో ఎన్నికల హామీని అమలు చేయనున్నట్లు ప్రకటించారు. మహిళలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఉచిత ప్రయాణ సదుపాయాన్ని ఈరోజు నుండే ప్రారంభించనున్నట్లు టిడిపి అధినేత ప్రకటించారు. ఇక తల్లికి వందనం పథకంపై కూడా క్లారిటీ ఇచ్చారు సీఎం చంద్రబాబు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీమేరకు ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం డబ్బులు అందిస్తామన్నారు... స్కూళ్లు ప్రారంభించే ముందే ఇవి తల్లుల అకౌంట్లో పడతాయన్నారు. ఇలా తల్లికి వందనం పథకంపై వైసిపి నాయకులు చేస్తున్న ఆరోపణలపై మహానాడు వేదికనుండే స్పందించారు చంద్రబాబు. రైతులకు న్యాయం చేస్తామని చంద్రబాబు భరోసా ఇచ్చారు. ఇప్పటికే రాయలసీమను హార్టికల్చర్, ఆంధ్రాలో ఆక్వా కల్చర్ అభివృద్ధి చేసామన్నారు. మిరప రైతుల కోసం కేంద్రంతో మాట్లాడి మద్దతుధర అందేలా చూసామన్నారు. అలాగే కోకో, మామిడి, పొగాకు రైతులను కూడా ఆదుకున్నామన్నారు. అన్నదాత సుఖీభవ కింద ప్రతి ఏటా 20 వేల రూపాయలు పెట్టుబడిసాయం కింద రైతులకు అందిస్తామన్నారు చంద్రబాబు. కేంద్ర ప్రభుత్వం అందించే రూ.6 వేలకు తమ డబ్బులు కూడా జోడించి రూ.20 వేలను మూడు విడతల్లో అందిస్తామన్నారు. కేంద్రం పీఎం కిసాన్ ఎప్పుడు విడుదల చేస్తే అప్పుడే తాముకూడా మొదటవిడత డబ్బులు అందిస్తామన్నారు. అంటే ఈ ఏడాదే అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభిస్తామని చంద్రబాబు స్పష్టం చేసారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరి ఆదాయం రూ.55 లక్షలు పెంచే బాధ్యత తమదని చంద్రబాబు అన్నారు. సుసంపన్నమైన, ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన సొసైటీని తీర్చిదిద్దుతామని... 20247 నాటికిజీరో పావర్టి సాధిస్తామన్నారు. దేశానికే రాష్ట్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. ఆర్థిక అసమానతలు తగ్గించి ప్రజలు ఆరోగ్యంగా, ఆనందంగా ఉండేలా చూస్తామన్నారు. రాబోయే 10 సంవత్సరాల్లో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మార్చి ఆటో పైలట్ లో పెడతామన్నారు.

# 'మహానాడు'లో చేనేత సొబగులు

**చేనేత వస్త్రాలు కొనుగోలు చేసిన మంత్రి సవిత**





**కడప చీఫ్ బ్యూరో మే 27 పల్లె వెలుగు** చేనేతల అభివృద్ధిపై ఉన్న చిత్తశుద్ధిని టీడీపీ మరోసారి చాటుకుంది. వారానికి ఒకరోజు చేనేత వస్త్రాలు ధరించాలంటూ ఇప్పటికే సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం విస్తృతంగా ప్రచారం నిర్వహించడంతో పాటు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఎగ్జిబిషన్లు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పుడు చరిత్రలో నిలిచిపోయేలా కడప గడపలో నిర్వహిస్తున్న మహానాడు ప్రాంగణంలోనూ నేతన్నలకు ఆర్థిక భరోసా కలిగించేలా చేనేత స్టాళ్లను ఏర్పాటు చేయించింది. కడపలో నిర్వహిస్తున్న టీడీపీ మహానాడు మంగళవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన నేతన్నలు 11 స్టాళ్లను మహానాడు ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. ఈ స్టాళ్లను రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత సందర్శించారు. ప్రతి స్టాల్ దగ్గరికి వెళ్లి... ఏయే ప్రాంతం నుంచి వచ్చారో అడిగి తెలుసుకున్నారు. వస్త్రాల నాణ్యత, తయారీ గురించి ఆరా తీశారు. చేనేత రంగ అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు తీసుకుంటున్న నిర?యాలను, అమలు చేస్తున్న పథకాల గురించి నేతన్నలకు వివరించారు. ఈ సందరరేగా పలువురు నేతన్నలు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత చేనేత రంగానికి ఊతం వచ్చిందని ఆనందం వెలిబుచ్చారు. ప్రభుత్వపరంగా పథకాలు అమలు చేస్తూనే, చేనేత వస్త్రాల అమ్మకాలు పెరిగేలా తీసుకుంటున్న చర్యలతో ఆర్థికంగా గిట్టుబాటు అవుతోందని వారు మంత్రి సవితకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందరరేగా ఆమె రూ.10 వేల విలువ చేసే చేనేత వస్త్రాలను కొనుగోలు చేశారు. తనతో పాటు వచ్చిన అనుచరులతోనూ చేనేత వస్త్రాలు కొనుగోలు చేయించారు. అనంతరం అక్కడే డ్వాక్రా సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన ఫుడ్, ఇతర స్టాళ్లను కూడా మంత్రి సవిత పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలు లో కలెక్టర్ లు కీలక పాత్ర పోషించాలి: సీఎం రేవంత్ రెడ్డి






## పేదలకు చుట్టంలా భూ భారతి చట్టం పని చేస్తుంది
## ధాన్యం కొనుగోలు వివరాలు ఎప్పటికప్పుడు మీడియాకు అందించాలి
## అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలి

**ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు మే 27** మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ధరల నియంత్రణ కమిటీ ఏర్పాటు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు టోకెన్ ద్వారా ఉచిత ఇసుక సరఫరా జూన్ 3 నుండి జూన్ 20 వరకు అన్ని రెవిన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలి నకిలి విత్తనాల అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలీ వానాకాలం ముందస్తు సాగు రైతులను సన్నద్ధం చేయాలి వానాకాలం పంట సాగుకు ఎరువులు, విత్తనాల కొరత రాకుండా చర్యలు అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతుల పంట వివరాలు సమర్పించాలి ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ శాఖ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కానారేన్స్ ద్వారా సమీక్షించిన సీఎం ప్రాధాన్యత కార్యక్రమాల అమలు లో కలెక్టర్ లు కీలక పాత్ర పోషించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ శాఖ వంటి పలు అంశాల పై సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ క ృషా? రావు హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కానారేన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కానారేన్స్ కి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఐడిఓసి నుండి పాల్గొన్నారు. ఈ సందరరేగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, గతం కంటే దాదాపు 22 లక్షల మెట్రిక్ టన్నులు అధికంగా ధాన్యాన్ని పౌరసరఫరాల శాఖ తక్కువ సమయంలో కొనుగోలు పూర్తి చేయడాన్ని ముఖ్యమంత్రి అభినందించారు. 90 శాతం పైగా రైతులు ధాన్యాన్ని విక్రయించి సంతోషంగా ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి రుతు పవనాలు ముందుగా వచ్చిన కారణంగా కల్లాల వద్ద ధాన్యం తడిసిపోవడంతో కొంత మంది రైతులు ఇబ్బందుల్లో ఉన్నట్లు ప్రభుత్వం ద ృష్టికి వచ్చిందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు 48 గంటల్లో చెల్లింపులు పూర్తి చేశామని అన్నారు. 10 లక్షల 50 వేల మంది రైతుల దగ్గర్నుంచి 64 లక్షల మెట్రిక్ టన్నుల పైగా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేశామని, ప్రభుత్వం చేసిన మంచి పనిని చెప్పుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం మెరుగ్గా పనిచేస్తున్నప్పటికీ అసత్య ప్రచారాలు బలంగా జరుగుతున్నాయని, వీటిని తిప్పికోట్టాల్సిన అవసరం మనందరిపై ఉందని అన్నారు. జిల్లాలో వచ్చే వ్యతిరేక వార్తలలో సత్యాలను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ల పై ఉందని అన్నారు. గత 3 సంవత్సరాల ధాన్యం కొనుగోలు వివరాలతో కలెక్టర్ రెగ్యులర్ గా సర్క్యులేట్ చేయాలని సీఎం ఆదేశించారు.జిల్లాలో ఉన్న రైస్ మిల్లులను కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా రైతులకు అన్యాయం చేయాలని మిల్లర్లు చూస్తే వెంటనే యాక్షన్ తీసుకోవాలని సీఎం సూచించారు. అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల పరిహారం అందించేందుకు నివేదిక తయారు చేసి ప్రతిపాదనలు పంపాలని ముఖ్యమంత్రి తెలిపారు.వర్షాలు ముందుగా రావడం వల్ల వ్యవసాయ శాఖ ప్రణాళికలలో మార్పులు చేసుకోవాలని, రైతులకు అవసరమైన విత్తనాలు, యూరియా అందుబాటులో ఉండాలని అన్నారు. విత్తనాల, ఎరువులు అక్రమ స్టాక్ ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నకిలి విత్తనాల అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని అన్నారు.భూ భారతి చట్టం ముందస్తుగా 4 పైలెట్ మండలాలను ఎంపిక చేసుకున్నామని, అనంతరం ప్రతి జిల్లాలో ఒక మండలానికి పైలట్ గా ఎంపిక చేసుకొని రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ప్రజల నుండి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించాలని సీఎం తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ ప్రజలను భూతంలా పీడించిందని, భూ భారతి చట్టం పేదలకు చుట్టంలా పని చేస్తుందని సీఎం తెలిపారు. పైలెట్ మండలాలో వచ్చిన అనుభవాలను ద ృష్టిలో ఉంచుకొని మిగిలిన ప్రాంతాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. జూన్ 3 నుంచి జూన్ 20 వరకు భూ భారతి రెవెన్యూ సదస్సులు అన్ని మండలాలలో నిర్వహించాలని, దీనికి కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులలో ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించడంతో పాటు భూ భారతి చట్టంపై అవగాహన కల్పించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో ప్రభుత్వ పనితీరు కనిపిస్తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ లు పూర్తి స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు పర్యవేక్షించాలని అన్నారు. మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీలను కలెక్టర్లు నియమించాలని, మేస్త్రీ చార్జిలు, నిర్మాణ పరికరాల ధరల నియంత్రణ ఉండాలని, అడ్డుగోడలు ధరలతో పేదలను మోసం చేయకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం లబ్దిదారులకు టోకెన్ జారీ చేసి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని అన్నారు. అక్రమ ఇసుక రవాణాను ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రోత్సహించే ఆస్కారం లేదని, ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఇసుక దోపిడీ జర్గకుండా జాగ్రత్త వహించాలని సీఎం సూచించారు. మహిళా సంఘాలు, యువత ద్వారా రాజీవ్ యువ వికాసం ద్వారా ఇటుక, సెంట్రింగ్ యూనిట్ల తయారీ కేంద్రాల ఏర్పాటు చేయాలని సీఎం తెలిపారు.తక్కువ ధరతో నాణ్యమైన ఇండ్లు నిర్మాణం చేసేందుకు అనేక సాంకేతిక కొత్త పద్ధతులు వచ్చాయని , వీటిని లబ్ధిదారులకు తెలియజేయాలని సీఎం తెలిపారు. మండల కేంద్రాలల్లో నిర్మించిన మోడల్ ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారుల పరిశీలించేలా కార్యక్రమాలు రూపొందించాలని సీఎం తెలిపారు. జిల్లా కలెక్టర్లు, ఇంచార్జి మంత్రులు మే 29, 30 తేదీలలో క్షేత్రస్థాయిలో పర్యటించి వానాకాలం సాగు ఏర్పాట్లు, నకిలీ విత్తనాలు, ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇండ్ల, భూ భారతి పై రిపోర్టు తయారు చేసి జూన్ 1 నాటికి సమర్పించాలని అన్నారు. జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని సీఎం ఆదేశించారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని అన్నారు. జిల్లాలో ముందస్తు సాగు జరిగేలా రైతులను ప్రోత్సహించాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మే 26, 2025 నాటికి యాసంగి సీజన్ లో ప్రభుత్వం 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని, గత సంవత్సరం యాసంగి లో కొనుగోలు చేసిన ధాన్యం కంటే 22 లక్షల మెట్రిక్ టన్నుల అధికంగా కొనుగోలు చేయడం పట్ల మంత్రి అధికారులకు అభినందనలు తెలిపారు. యాసంగి ధాన్యం కొనుగోలు చివరి దశకు చేరుకుందని, అకాల వర్షాల కారణంగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు పెద్ద ఎత్తున ధాన్యం వచ్చే అవకాశం ఉందని, వీటిని పూర్తి స్థాయిలో మద్దతు ధరకు కొనుగోలు చేయాలని మంత్రి తెలిపారు.ధాన్యం రవాణా నిమిత్తం సమస్యలు రాకుండా రవాణా, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి అవసరమైన వాహనాలు అందుబాటులో పెట్టాలని, రైస్ మిల్లర్లు సహకరించని పక్షంలో ఇంటర్మీడియట్ గోదాములకు తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల వద్ద ఎక్కడా హామాలీల కొరత రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులకు ధాన్యం చెల్లింపులు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసిన 48 గంటల లోగా పూర్తి చేస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశం పై ఎటువంటి వ్యతిరేక వార్తలు వచ్చినప్పటికీ ఆ వార్తను విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, తప్పుడు వార్తలు ప్రచారంలో ఉంటే వెంటనే ఖండించాలని మంత్రి ఆదేశించారు.రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పైలెట్ ప్రాజెక్టు కింద మండలంలో ఎంపిక చేసిన గ్రామాల్లో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో 15 శాతం మాత్రమే నిర్మాణాలు ప్రారంభమయ్యాయని, మిగిలిన ఇండ్ల పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇందిరమ్మ ఇండ్లలో పైలెట్ గ్రామాల్లో మంజూరు చేసిన ఇండ్లు మినహాయించి మిగిలిన ఇండ్లకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతుందని, ఇప్పటి వరకు లక్షా 30 వేల మంది లబ్ధిదారులను అర్హులుగా ఎంపిక చేసినట్లు రిపోర్ట్ ఉందని మంత్రి తెలిపారు.భూ భారతి చట్టం కింద పైలెట్ మండలాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ప్రజల నుంచి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించి జూన్ 2 నాడు పట్టాలు పంపిణీ చేయాలని అన్నారు. అసైన్మెంట్ భూముల సంబంధించి విక్రయం జరిగిన భూముల సమస్యల పరిష్కారానికి మార్గదర్శకాల ప్రభుత్వం చర్చించి నిర?యం తీసుకుంటుందని అన్నారు. ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్లకు జిల్లాల్లో శిక్షణ అందించే కార్యక్రమం ప్రారంభించామని, ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, మే నెలలోనే వర్షాలు రావడం చాలా సంతోషకరమని అన్నారు. వానాకాలం పంట సాగు వ్యవసాయ శాఖ సన్నద్ధం కావాలని, విత్తనాలు, ఎరువుల కొరత రాకుండా కలెక్టర్ లు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ప్రతి జిల్లాలో టాస్క్ ఫోర్స్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి విత్తనాల విక్రయం పర్యవేక్షించాలని, ఎక్కడా నకిలీ విత్తనాలు అమ్మకం జరగొద్దని కఠినంగా వ్యవహరించాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి కె రామక ృషా?రావు మాట్లాడుతూ, రుతుపవనాలు వస్తున్న నేపథ్యంలో పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ లకు సూచించారు. వానాకాలం పంట సాగు కోసం రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని, అకాల వర్షాల నుంచి రైతులను కాపాడేందుకు ముందస్తు సాగు ప్రోత్సహించాలని అన్నారు.




## భారతీయుల పురాతన సంపదైన యోగాను జీవితంలో ఒక భాగం చేసుకోవాలి.

**- కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్**

**యోగాంధ్ర లో అందరూ భాగస్వాములు కావాలి.**

**- ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**





**తిరుపతి చీప్ బ్యూరో మే 27 పల్లె వెలుగు** భారతీయుల పురాతన సంపద అయిన యోగాను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఒక భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా తిరుపతి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ర్యాలీని కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ ఎన్.మౌర్య, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్లు నరసింహ ఆచారి లు జెండా ఊపి ప్రారంభించారు. స్థానిక క ృషా?పురం ఠాణా నుండి నలుగుకాళ్ల మండపం వరకు ర్యాలీ నిర్వహించి, మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నెల రోజుల ఆటు నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విశాఖపట్నం లో నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరవుతారని అన్నారు. నెలరోజులు పాటు యోగాపై ప్రజలకు అవగాహన, ప్రయోజనాలు వివరించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొంచామని అన్నారు. ఈ నెల 21 న మహిళా వర్సిటీలో యోగా దినోత్సవాన్ని ప్రారంభించామని, అప్పటి నుండి ప్రతి రోజు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ నెల 29 నుండి జూన్ 19 వరకు జిల్లాలోని తిరుమల, శ్రీహరికోట, చంద్రగిరి, శ్రీకాళహస్తి, ఎస్వీ జూ పార్కు లో సుమారు వెయ్యి మందితో యోగా ప్రాముఖ్యతను తెలుపుతూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నామని అన్నారు. రాష్ట్ర కార్యక్రమంలో భాగంగా జూన్ 10 న తిరుమలలో 5వేల మందితో యోగా కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. ప్రతి మండలానికి నలుగురు మాస్టర్ ట్రైనర్లు 200 మందికి శిక్షణ ఇచ్చి సుమారు 10 లక్షల మందికి యోగా యొక్క ప్రయోజనాలు, ప్రాముఖ్యత తెలిసేలా చేస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో యోగా ఒక భాగం అయ్యేలా చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్రను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నెల రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. జూన్ 21న విశాఖపట్నం లో సుమారు ఐదు లక్షల మంది తో యోగా దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని అన్నారు. యోగా అనేది ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని అన్నారు. మునిసిపల్, మండల, గ్రామ స్థాయిలో జరిగే యోగాంధ్ర కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ యోగాంధ్ర యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు తెలిపి అందరికీ యోగా పట్ల అవగాహన కల్పించేందుకు అనేక చర్యలు చేపడుతున్నామని అన్నారు. నెల రోజుల పాటు పలు రకాల పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇందిరా మైదానం, వినాయక సాగర్ లో ప్రతి రోజు ఉదయం శిక్షకులచే యోగా చేస్తున్నారని ప్రజలు అందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, మేనేజర్ హాసీమ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## మేడారంలో చెట్లు కూలిన ప్రాంతాన్ని సందర్శించిన ట్రైనింగ్ బీట్ ఆఫీసర్లు..



**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు మే 27 :** ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో గత సంవత్సరం 2024 ఆగస్టు 31 రాత్రి డోర్నాడోల్ తరహాలో భారీ సుడిగాలి వచ్చి 500 ఎకరాల్లో 50 వేల రకరకాల వ ృక్షాలు నేలమట్టమైన, అటవీ ప్రాంతాన్ని ఫారెస్ట్ అకాడమీ దూలపల్లి లో శిక్షణ పొందుతున్న 37వ బ్యాచ్ సంబంధించిన శిక్షణ పొందుతున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు (ట్రైనింగ్ బీట్ ఆఫీసర్లు) మంగళవారం ములుగు జిల్లా అటవీశాఖ అధికారులతో కలిసి వచ్చి సందర్శించి పరిశీలించారు. ములుగు జిల్లా అటవీశాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, ఏటూరు నాగారం ఎఫ్ డి ఓ రమేష్ ల ఆధ్వర్యంలో చెట్టు కూలిన ప్రాంతాన్ని పరిశీలించి అధ్యయనం చేశారు. చెట్లు ఎందుకు కూలిపోయాయి, అక్కడి పరిస్థితులేమిటి తదితర అంశాలపై అధ్యయనం చేశారు. వీరికి రాహుల్ కిషన్ జాదవ్ జిల్లా అటవీశాఖ అధికారి, ఎఫ్డిఓ రమేష్ లు వివరించారు. చెట్లు సుడిగాలికి నేలమట్టమైన విషయాన్ని శిక్షణ పొందుతున్న బీట్ ఆఫీసర్లు అధ్యయనం చేశారు. అనంతరం మేడారంలోని చిలకలగుట్ట అడవి ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు. అడవులను ఎలా రక్షించాలి, పర్యావరణాన్ని ఎలా కాపాడాలి, అడవులు కలప స్మగ్లింగ్ కాకుండా ఎలా కాపాడాలి అనే అంశాలపై అటవీ శిక్షణ పొందుతున్న బీట్ ఆఫీసర్లు కు ములుగు అటవీశాఖ అధికారులు వివరించారు. అనంతరం మేడారంలోని వనదేవతలను దర్శించుకున్నారు.

మేడారంలోని వనదేవతలను దర్శించుకున్న శిక్షణ పొందుతున్న అటవీ శాఖ బీట్ ఆఫీసర్లు రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ పొందుతున్న అటవీ శాఖ బీట్ ఆఫీసర్లు మంగళవారం అడవి ప్రాంతాలను పరిశీలించిన అనంతరం సమ్మక్క- సారలమ్మ వనదేవతలను దర్శించుకున్నారు. వనదేవతలకు ఇష్టమైన పసుపు కుంకుమ చీరే సారే సమర్పించి ప్రత్యేక మొక్కలు చెల్లించారు. ఎండోమెంట్ సిబ్బంది, పూజార్లు శిక్షణ పొందుతున్న అటవీశాఖ అధికారులకు ఆలయ సాంప్రదాయాల ప్రకారం డోలు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. వనదేవతలకు ప్రత్యేక మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో ములుగు అటవీశాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, ఏటూరు నాగారం ఎఫ్ డి ఓ రమేష్, ఎఫ్ ఆర్ ఓ పి నరేందర్, డీఆర్వో క ృష?వేణి, వివిధ మండలాల ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు, సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మహానాడులోరక్తదానం చేసిన టిడిపి అధికార ప్రతినిధిపసల రాము యాదవ్





**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 27 పల్లె వెలుగు** తొలి గడప కడపలో సింహ గర్జన పులి కేక తో మొదలైన 43వా మహానాడు వేదిక గా పసుపు సైనికుల పసుపు పండగ భవిష్యత్ బ్రహ్మ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పాదయాత్ర యువ గళ సామ్రాట్ లోకేష్వరుని రాష్ట్ర టీడీపీ ప్రెసిడెంట్ పల్లా శ్రీనివాస్ యాదవ్ సారథ్యంలో కడప ఎమ్మెల్యే రెడ్డెప్ప మాదవి గార్ల జోన్ 5 చైర్మన్ సింహపురి సింఘం మౌన ముని బిఆర్సి యాదవ్ సార్యథ్యంలో అంగ రంగ వైభవం గా జరుగుచున్న మహానాడు వేదికగా నంద్యాల పార్లమెంట్ టీడీపి అధికార ప్రతినిధి పసల బంగారు రాము యాదవ్ 9వ సారి రక్త దానం చేశారు ఈ సందరరేగా పలువురు రాము యాదవును అభినందించారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1 Phone No 9849499960,9059696959 Email id: pallevelugunews9@gmail.com